RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 262, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శనివారం - 27 - డిసెంబర్ - 2025 , వెల రూ.5/-

# పార్టీని మళ్లీ పోరాటానికి సిద్ధం చేసే దిశగా కేసీఆర్ అడుగులు

## కీలక నేతలతో భేటీ అయిన కేసీఆర్..

- ★ ఫామ్ హౌస్ లో కేటీఆర్, హరీశ్ తదితరులతో కేసీఆర్ భేటీ
- ★ అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ
- ★ ఫోన్ ట్యాంపింగ్ అంశంపై కూడా చర్చ జరిగినట్టు సమాచారం



హైదరాబాద్: తెలంగాణలో రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ యాక్టివ్ మోడ్‌లోకి వెళ్లారు. వరుస సమావేశాలు, నేతలతో మంతనాలు, వ్యూహాత్మక నిర్ణయాలతో ఆయన రాజకీయాల్లో దూకుడు పెంచుతున్నారు. ముఖ్యంగా శాసనసభ సమావేశాలు సమీపిస్తున్న వేళ, పార్టీని మళ్లీ పోరాటానికి సిద్ధం చేసే దిశగా కేసీఆర్ అడుగులు వేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావుతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు చెందిన ముఖ్య నేతలు పాల్గొన్నారు. మిగతా.. 2లో



# భారతీయ విజ్ఞాన సమ్మేళన్‌కు శ్రీకారం

## తిరుపతిలో ఆర్ఎస్ఎస్ చీఫ్, సీఎం చంద్రబాబు...

తిరుపతిలో భారతీయ విజ్ఞాన సమ్మేళన్‌ను ప్రారంభించిన మోహన్ భగవత్, చంద్రబాబు

పిల్లలకు స్పైడర్‌మ్యాన్ కాదు, హనుమంతుడి గురించి చెప్పాలన్న సీఎం

తిరుపతి: ఆర్ఎస్ఎస్ చీఫ్ డాక్టర్ మోహన్ భగవత్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం తిరుపతిలో ఒకే వేదికను పంచుకున్నారు. స్థానిక జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన 7వ భారతీయ విజ్ఞాన సమ్మేళన్ 2025ను ఇరువురూ సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. "భారతీయ దృక్పథంతో సమగ్ర అభివృద్ధి" అనే థీమ్‌తో విజ్ఞాన భారతి మిగతా.. 2లో

# గ్రేటర్ విజయవాడతోనే భవిష్యత్తు

- ●ముఖ్యమంత్రికి ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యే గద్దె విజ్ఞప్తి
- ●సానుకూలంగా స్పందించిన చంద్రబాబు



- ●గ్రేటర్ విజయవాడను ఏర్పాటుచేసి ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కలను సాకారం చేయాలి




# భారత్ త్వరలోనే సూపర్ పవర్ అవుతుంది

## స్పైడర్ మ్యాన్ కన్నా హనుమంతుడే బలవంతుడని పిల్లలకు చెప్పాలని సూచన

- ★ ఆ సినిమా కంటే మన మహాభారతం, రామాయణం గొప్పవని పిల్లలకు చెప్పాలి: సీఎం చంద్రబాబు

అమరావతి: స్పైడర్ మ్యాన్, ఐరన్ మ్యాన్ వంటి కాల్పనిక పాత్రల కన్నా హనుమంతుడు, అర్జునుడు వంటి మన పురాణ పురుషులే గొప్పవారని పిల్లలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అవతార్ సినిమా కంటే మన మహాభారతం, రామాయణం చాలా గొప్పవని పిల్లలకు చెప్పాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే నంబర్ వన్ స్థానంలో నిలుస్తుందని, సూపర్ పవర్‌గా అవతరించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తిరుపతిలో శుక్రవారం జరిగిన 'భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్' ప్రారంభ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, మిగతా.. 2లో

# వికసిత్ భారత్ లక్ష్యం.. జెన్-జీ తోనే సాధ్యం

- ● జెన్ జీ యువత ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో అద్భుతాలు సృష్టిస్తున్నారు
- ●వారి సామర్థ్యాలు, క్రమశిక్షణ, కష్టపడే తత్వంతో వికసిత్ భారత్ లక్ష్యాన్ని నెరవేరుస్తారని విశ్వాసం వ్యక్తం
- ●ఎవరు చిన్న, ఎవరు పెద్ద అనే విషయాన్ని వయసు నిర్ణయించదని.. మనం చేసే పనులు, సాధించే విజయాలే నిర్ణయిస్తాయి



ఢిల్లీ: జెన్ జీ యువత ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో అద్భుతాలు సృష్టిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వారి సామర్థ్యాలు, క్రమశిక్షణ, కష్టపడే తత్వంతో వికసిత్ భారత్ లక్ష్యాన్ని నెరవేరుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. మిగతా.. 2లో




# దాటి పరుగులు

- ●కేజీ ధర ఏకంగా రూ.2.37 లక్షలు పలికింది
- ●24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధర ఒక దశలో రూ. 1,42,800 లక్షలకు చేరింది

# ప్రాచీన విజ్ఞానానికి భారత్ పుట్టినిల్లు

- ★ భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్‌లో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- ★ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌పై ప్రశంసల వర్షం
- ★ ప్రాచీన కాలంలోనే విజ్ఞానంలో భారత్ అగ్రగామి అన్న ముఖ్యమంత్రి
- ★ యోగా, ఆయుర్వేదం, సున్నాను ప్రపంచానికి అందించింది మనమేనని వెల్లడి
- ★ ఆర్యభట్ట, కౌటిల్యుడు వంటి మహానుభావులు మనకు స్ఫూర్తిదాయకమన్న చంద్రబాబు




అమరావతి: భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు, దేశ ప్రాచీన వైభవాన్ని, విజ్ఞాన ఘనతను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు. దేశం, భారతీయత గురించి చర్చించుకోవడానికి ఇది సరైన వేదిక అని ఆయన అన్నారు. ప్రాచీన కాలంలోనే భారతదేశం విజ్ఞానాన్ని సముపార్జించిన దేశంగా నిలిచిందని మిగతా.. 2లో



# కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని ఓడించి తీరుతాం

- ▶▶ ఒక్క ప్రెస్ మీట్‌కే రేవంత్‌కు చెమటలు... మా అయ్య మొనగాడు
- ▶▶ కేసీఆర్ ఒక్క ప్రెస్ మీట్‌కే రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయి
- ▶▶ కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ గుండె ఆగిపోతుందని ఎద్దేవా
- ▶▶ సంచులు మోసి పేమెంట్ కోటాలో రేవంత్ సీఎం అయ్యారంటూ విమర్శ
- ▶▶ మహిళలకు రూ.2500, తులం బంగారం హామీలు ఏమయ్యాయి? అంటూ నిలదీత

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ నిర్వహించిన ఒక్క ప్రెస్ మీట్‌తోనే రేవంత్ రెడ్డికి ముచ్చెమటలు పట్టాయని, అలాంటిది ఆయన అసెంబ్లీకి వస్తే రేవంత్ గుండె ఆగి చనిపోతాడని సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మిగతా.. 2లో

# కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం చేసింది కేసీఆరే



కొందరు ప్రస్తుత మంత్రులపై భారీగా అవినీతి ఆరోపణలు

ముఖ్యమంత్రి భాష సరికాదు

కేంద్ర మంత్రి బండి సంజయ్ ధ్వజం

హైదరాబాద్: కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం చేసింది ముమ్మాటికీ కేసీఆరేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం సర్వనాశనం చేసిందని ధ్వజమెత్తారు. గురువారం హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో విలేకరులతో బండి సంజయ్ ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. కృష్ణా జలాల్లో 811 టీఎంసీలకు గాను తెలంగాణకు 575 టీఎంసీల వాటా రావాల్సి ఉండగా, కేవలం 299 టీఎంసీలు చాలని మిగతా.. 2లో



# 28న గ్రామగ్రామాన కాంగ్రెస్ నిరసనలు

- ●28న ప్రతి గ్రామంలో గాంధీ చిత్రపటాలతో ఆందోళనలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు ఆదేశాలు జారీ
- ●గాంధీ పేరును తొలగించడం అంటే ఆయనను అవమానపరచడమేనని ఆందోళన



# ఇకపై సాగు చేసేవారికే పెట్టుబడి సాయం

రైతు భరోసాకు కొత్త రూల్స్..

సంక్రాంతి కానుకగా యాసంగి రైతు భరోసా నిధులు

హైదరాబాద్: తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించేందుకు సిద్ధమవుతోంది. యాసంగి సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని సంక్రాంతి పండుగ కానుకగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది. అయితే, ఈసారి పథకం అమలులో ప్రభుత్వం కీలక మార్పులు చేపట్టింది. కేవలం పంటలు సాగు చేసే నిజమైన రైతులకే ప్రయోజనం మిగతా.. 2లో

# ప్రజాక్షేమమే ముందు... రాజకీయాలు తర్వాత..

- ▶ వాజ్‌పేయీ మాటలతోనే ఈ ఆలోచనకు వచ్చా
- ▶ ప్రతి నాయకుడూ ఆయన నుంచి స్ఫూర్తి పొందాలి
- ▶ వాజ్‌పేయీ 1996లో పార్లమెంటు ప్రసంగంలో చెప్పిన మాటలు ఎప్పుడూ గుర్తుంటాయి



అమరావతి: 'మాజీ ప్రధాని వాజ్‌పేయీ రాజకీయ నాయకుడు మాత్రమే కాదు.. అసలైన రాజనీతిజ్ఞుడు. ప్రతి నాయకుడూ ఆయన నుంచి స్ఫూర్తి పొందాలి. ఆయన మార్గనిర్దేశకత్వంలోనే ప్రజాక్షేమం ముందు.. రాజకీయాలు మిగతా.. 2లో

# భారత్ త్వరలోనే సూపర్ పవర్ అవుతుంది

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "వేల ఏళ్ల క్రితమే హరప్పా నాగరికత ద్వారా అర్బన్ ప్లానింగ్‌ను ప్రపంచానికి పరిచయం చేశామని, యోగా, ఆయుర్వేదం వంటి శాస్త్రాలను అందించామని గుర్తుచేశారు. తక్షశిల, నలంద వంటి విశ్వవిద్యాలయాలతో పాటు, సున్నాను, చదరంగాన్ని కనిపెట్టిన ఘనత మనదే. ఆర్యభట్ట, భాస్కరాచార్య, కౌటిల్యుడు వంటి మహానుభావులు మనకు స్ఫూర్తి" అని అన్నారు. రెండు వేల ఏళ్ల క్రితమే ప్రపంచ జీడీపీలో 40 శాతం వాటాతో భారత్ నాలెడ్జ్ ఎకానమీలో సూపర్ పవర్‌గా ఉండేదని, విదేశీ పాలన, కొన్ని విధానాల వల్ల వెనుకబడ్డామని తెలిపారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ, దేశాభివృద్ధికి ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ చేస్తున్న కృషి శ్లాఘనీయమని కొనియాడారు. "తిరుగులేని యువశక్తి మన దేశం సొంతం. ఇదే మనల్ని అగ్రస్థానంలో నిలుపుతుంది. దేశాభివృద్ధికి వాజ్‌పేయి పునాదులు వేస్తే, ప్రధాని నరేంద్ర మోదీ అద్భుతంగా ముందుకు తీసుకెళుతున్నారు" అని చంద్రబాబు పేర్కొన్నారు. మన కుటుంబ వ్యవస్థ గొప్పదని, పిల్లలకు మన పురాణాల గురించి వివరించాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధికి చేపడుతున్న ప్రణాళికలను కూడా చంద్రబాబు వివరించారు. ఏపీలో టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, త్వరలోనే రాష్ట్రం నుంచి క్వాంటం కంప్యూటర్ ఆపరేట్ చేయబోతున్నామని తెలిపారు. విశాఖలో గూగుల్ వంటి సంస్థలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టబోతున్నాయని వెల్లడించారు. సదస్సు ప్రారంభానికి ముందు చంద్రబాబు, ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్‌తో కలిసి ప్రాంగణంలోని స్టాళ్లను సందర్శించారు. స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన పలు పరికరాలను ఆసక్తిగా తిలకించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, మంత్రి అనగాని సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'ఇండియాస్ నాలెడ్జ్ సిస్టమ్స్' అనే పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

## భారతీయ విజ్ఞాన సమ్మేళన్‌కు శ్రీకారం

మొదటి పేజి తరువాయి

"భారతీయ దృక్పథంతో సమగ్ర అభివృద్ధి" అనే థీమ్‌తో విజ్ఞాన భారతి ఈ నాలుగు రోజుల జాతీయ సైన్స్ సదస్సును నిర్వహిస్తోంది. ప్రాచీన భారతీయ జ్ఞానాన్ని, ఆధునిక శాస్త్రీయ పరిశోధనలతో అనుసంధానించడమే ఈ సదస్సు ముఖ్య లక్ష్యం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, విజ్ఞాన సంపదను పిల్లలకు అందించాలని పిలుపునిచ్చారు. "పిల్లలకు స్పైడర్‌మ్యాన్, బ్యాట్‌మ్యాన్ గురించి కాదు, మన హనుమంతుడి గురించి చెప్పండి. రాముడు, కృష్ణుడు, శివుడి గురించి బోధించండి. రాక్షసుల స్వభావం కూడా వివరించాలి," అని అన్నారు. ప్రాచీన కాలంలో భారతదేశం ఒక విజ్ఞాన ఖని అని, వేల ఏళ్ల క్రితమే హరప్పా నాగరికత అద్భుతమైన పట్టణ ప్రణాళికను ప్రపంచానికి చూపిందని గుర్తుచేశారు. "సంఖ్యా వ్యవస్థకు కీలకమైన సున్నాను కనుగొన్నది భారతీయులే. ఈ ఆవిష్కరణ ప్రపంచ చరిత్రనే మార్చేసింది. మెదడుకు పదును పెట్టే చదరంగం ఆటను కనిపెట్టింది కూడా మనమే," అని ఆయన వివరించారు. ఈ సదస్సుకు హాజరయ్యే ముందు, మోహన్ భగవత్ గురువారం సాయంత్రమే తిరుపతికి చేరుకున్నారు. ఆయన మొదట శ్రీ భూ వరాహ స్వామిని, ఆ తర్వాత మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ సాధారణ భక్తులతో కలిసి శ్రీవారి అన్నప్రసాదాన్ని స్వీకరించడం విశేషం. శుక్రవారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించగా, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఇతర అధికారులు తీర్థప్రసాదాలు, శేషవస్త్రం అందజేసి సత్కరించారు. దక్షిణ భారతదేశంలో తొలిసారిగా జరుగుతున్న ఈ సదస్సు డిసెంబర్ 26 నుంచి 29 వరకు కొనసాగుతుంది. దేశవ్యాప్తంగా ఉన్న ఐఐటీ డైరెక్టర్లు, ఇస్రో, డీఆర్‌డీఓ, సీఎస్ఐఆర్ శాస్త్రవేత్తలు, వైస్-ఛాన్సలర్లు సహా సుమారు 1,500 మంది ప్రతినిధులు ఇందులో పాల్గొంటున్నారు. ఇస్రో, డీఆర్‌డీఓ వంటి ఆధునిక సంస్థలతో పాటు, సంప్రదాయ కళాకారుల ఆవిష్కరణలతో కూడిన 'సైన్స్ అండ్ టెక్నాలజీ ఎక్స్‌పో' ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికలను పునరుద్ఘాటించారు. విశాఖపట్నంను డేటా సెంటర్ హబ్‌గా, అమరావతిని క్వాంటం కంప్యూటింగ్ హబ్‌గా, తిరుపతిని 'స్పేస్ సిటీ'గా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం తిరుపతిలో నూతనంగా నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ప్రారంభించి, ఉండవల్లికి తిరిగి వెళ్లనున్నారు. ఈ నెల 29న జరిగే ముగింపు కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హాజరుకానున్నారు.

# ఇకపై సాగు చేసేవారికే పెట్టుబడి సాయం

మొదటి పేజి తరువాయి

రైతులకే ప్రయోజనం చేకూరేలా పక్కా ప్రణాళికతో ముందుకెళుతోంది. గతంలో సాగు చేయని భూములకు కూడా నిధులు అందుతున్నాయన్న విమర్శల నేపథ్యంలో, ఈసారి ప్రభుత్వం టెక్నాలజీ సాయం తీసుకుంటోంది. ఉపగ్రహ చిత్రాల ద్వారా వ్యవసాయ భూములను క్షుణ్ణంగా పరిశీలించి, డిజిటల్ మ్యాపింగ్ ద్వారా ఏ పొలంలో పంట ఉందో, ఏది ఖాళీగా ఉందో గుర్తిస్తున్నారు. దీనివల్ల సాగులో లేని బంజరు భూములు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా నిలిచిపోనుంది. ఈ చర్యతో ప్రభుత్వ ఖజానాపై భారం తగ్గడమే కాకుండా, అర్హులైన రైతులకే లబ్ధి చేకూరుతుంది. ప్రస్తుత బడ్జెట్‌లో ప్రభుత్వం ఈ పథకానికి రూ. 18,000 కోట్లు కేటాయించింది. గత వానాకాలం సీజన్‌లో సుమారు 69 లక్షల మంది రైతులకు రూ. 9,000 కోట్లను కేవలం 9 రోజుల్లోనే జమ చేసింది. ఇప్పుడు యాసంగికి కూడా జనవరి రెండో వారం నాటికి లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసి, పండుగలోపు నిధులు పంపిణీ చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

# పార్టీని మళ్లీ పోరాటానికి సిద్ధం చేసే దిశగా కేసీఆర్ అడుగులు

మొదటి పేజి తరువాయి

అసెంబ్లీ సమావేశాల్లో పార్టీ తరఫున అనుసరించాల్సిన వ్యూహం, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై ఎలా ఎదురుదాడి చేయాలన్న అంశాలపై కేసీఆర్ స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. అలాగే రానున్న రోజుల్లో నిర్వహించాల్సిన బహిరంగ సభలు, నియోజకవర్గ స్థాయి కార్యక్రమాల తేదీలపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. పార్టీ శ్రేణులు ప్రజల్లోకి మరింత బలంగా వెళ్లాలని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని కేసీఆర్ నేతలకు సూచించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, ఇదే సమయంలో మరో కీలక పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేయాలన్న దిశగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కేసును తుది దశకు తీసుకెళ్లాలంటే కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్ రావును కూడా విచారించాల్సిన అవసరం ఉందని సిట్ భావిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే కేసీఆర్, హరీశ్ రావులకు త్వరలో సమన్లు జారీ చేసి విచారణ చేపట్టాలని సిట్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే శాసనసభ సమావేశాల సమయంలో రాజకీయ ఉద్రిక్తతలు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, సమావేశాలు ముగిసిన తర్వాత నోటీసులు ఇవ్వాలని నిర్ణయించినట్లు టాక్ నడుస్తోంది. ఈ మొత్తం పరిణామాల మధ్య కేసీఆర్ రాజకీయంగా వేగం పెంచడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఒకవైపు ప్రభుత్వంపై దాడికి సిద్ధమవుతూ, మరోవైపు న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొనే వ్యూహంతో ఆయన ముందుకు సాగుతున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారనున్నాయన్న సంకేతాలు ఇప్పటికే కనిపిస్తున్నాయి.

# వెండి ధగధగలు.. రూ.2.37 లక్షలు దాటి పరుగులు

## దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు రోజురోజుకు ఆకాశాన్నంటుతున్నాయి

హైదరాబాద్: దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు రోజురోజుకు ఆకాశాన్నంటుతున్నాయి. వెండి రికార్డులు కొల్లగొడుతూ పరుగులు పెడుతోంది. హైదరాబాద్‌లో శుక్రవారం కేజీ ధర ఏకంగా రూ.2.37 లక్షలు పలికింది. ఇక 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధర ఒక దశలో రూ. 1,42,800 లక్షలకు చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,28,350గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఈ లోహాల ధరలు చుక్కలను తాకుతున్నాయి. ఔన్సు బంగారం ధర 4,507 డాలర్లు, వెండి ధర 75 డాలర్లకు చేరింది. ఈ నెల 18 నుంచి వెండి ధర దాదాపు రూ.29 వేలు(14.33 శాతం) పెరగడం గమనార్హం. ఈ ఏడాదిలో ఇప్పటికే పుత్తడి ధర దాదాపు 70శాతం వరకు ఎగబాకింది. 1979 తర్వాత ఇదే అతిపెద్ద వార్షిక లాభమని నిపుణులు చెబుతున్నారు. వచ్చే ఏడాది మరోసారి అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత పెడుతుందన్న అంచనాలతో బంగారం , వెండి ని సురక్షిత పెట్టుబడి సాధనాలుగా మదుపర్లు భావిస్తున్నారు. దీంతో ఈ లోహాల ధరలు పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. 2026 ప్రారంభంలోనూ ఈ లోహాల ధరల పరుగు కొనసాగొచ్చని అంచనా వేశారు. ద్రవ్యోల్బణం, డాలర్ బలహీనత, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు ఈ పెరుగుదలకు కారణమవుతున్నాయి.

# కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని ఓడించి తీరుతాం

మొదటి పేజి తరువాయి

తెలంగాణ భవన్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేత దోసల అనిల్, కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. "మా అయ్య మొగోడు, తెలంగాణ తెచ్చిన మొనగాడు. ఆయన పేరు నేను బరాబర్ చెప్పుకుంటా" అని కేటీఆర్ అన్నారు. తాను గుంటూరులో ఇంటర్ చదివితే రేవంత్ రెడ్డికి వచ్చిన నొప్పేంటని ప్రశ్నించారు. "రేవంత్ అల్లుడు కూడా ఆంధ్ర వ్యక్తే కదా? ఆయన చిట్టినాయుడు కాదు, భీమవరం బుల్లోడు" అంటూ వ్యక్తిగత విమర్శలు చేశారు. సంచులు మోసి, జైలుకు వెళ్లి, పేమెంట్ కోటాలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల హామీలను విస్మరించారని విమర్శిస్తూ, రేవంత్ రెడ్డిని "ఎనుముల రేవంత్ కాదు, ఎగవేతల రేవంత్ రెడ్డి" అని అభివర్ణించారు. కల్యాణలక్ష్మికి తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని సోనియా, ప్రియాంక గాంధీలపై ఒట్టువేసి ఇప్పుడు మాట తప్పారని మండిపడ్డారు. హామీల గురించి ప్రశ్నిస్తే "గుడ్లు పీకి గోటీలు ఆడుతా", "లాగుల తొండలు ఇడుస్తా" అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న భాష దారుణంగా ఉందని అన్నారు. తాను తిట్టాలనుకుంటే మూడు భాషల్లో పొల్లు పొల్లు తిట్టగలనని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని ఓడించే బాధ్యత తమదేనని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని కేసీఆర్ అడగడంలో తప్పేముందని ప్రశ్నించారు.

# ప్రజాక్షేమమే ముందు... రాజకీయాలు తర్వాత..

మొదటి పేజి తరువాయి

రాజకీయాలు ఆ తర్వాతే అని గట్టిగా నమ్ముతున్నా. ఇదే మన ధర్మం' అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వాజ్‌పేయి జన్మదినం సందర్భంగా గురువారం ఎక్స్‌లో పేర్కొన్నారు. 'అధికారం ఆట కొనసాగుతూ ఉంటుందని, పార్టీలు వస్తాయని, పోతాయని, ప్రభుత్వాలు ఏర్పడతాయి, కూలతాయని.. కానీ దేశం ఉండాలని, ఆ దేశంలో ప్రజాస్వామ్యం అమరంగా ఉండి తీరాలని వాజ్‌పేయి 1996లో పార్లమెంటు ప్రసంగంలో చెప్పిన మాటలు ఎప్పుడూ గుర్తుంటాయి. అవి ప్రజాస్వామ్య విలువల పట్ల మన బాధ్యతను ఎప్పుడూ గుర్తు చేస్తుంటాయి. ఆయన పోఖ్రాన్ అణుపరీక్షలతో భారత్ వ్యూహాత్మక బలాన్ని నొక్కి చెప్పారు. స్వర్ణ చతుర్భుజి, జాతీయ రహదారులతో దేశవ్యాప్తంగా అనుసంధానం పెంచారు. ఆయన ఆదర్శాలు ఇప్పటికీ మార్గనిర్దేశనం చేస్తున్నాయి' అని పవన్ కల్యాణ్ కొనియాడారు.

## ప్రాచీన విజ్ఞానానికి భారత్ పుట్టినిల్లు: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

దేశం, భారతీయత గురించి చర్చించుకోవడానికి ఇది సరైన వేదిక అని ఆయన అన్నారు. ప్రాచీన కాలంలోనే భారతదేశం విజ్ఞానాన్ని సముపార్జించిన దేశంగా నిలిచిందని చంద్రబాబు గుర్తుచేశారు. "వేల ఏళ్ల క్రితమే హరప్పా నాగరికత ద్వారా అర్బన్ ప్లానింగ్ అంటే ఏమిటో ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత మనది. 2900 ఏళ్ల క్రితమే యోగాను అభ్యసించాం. నేడు ప్రధాని మోదీ కృషితో 150 దేశాలు యోగాను పాటిస్తున్నాయి. 2600 ఏళ్ల క్రితమే ఆయుర్వేదం ద్వారా వైద్య సేవలు అందించిన చరిత్ర మనకుంది" అని ఆయన వివరించారు. పూర్వ కాలంలోనే తక్షశిల, నలంద వంటి విశ్వవిద్యాలయాల ద్వారా ఆధునిక విద్యను అందించిన ఘనత భారతదేశానిదని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపంచానికి సున్నాను పరిచయం చేసింది, మెదడుకు పదునుపెట్టే చదరంగాన్ని కనిపెట్టింది కూడా భారతీయులేనని ఆయన అన్నారు. ఖగోళశాస్త్రంలో ఆర్యభట్ట, గణితంలో భాస్కరాచార్య, వైద్యంలో చరక, ధన్వంతరి, అర్థశాస్త్రంలో కౌటిల్యుడు వంటి మహానుభావులు మనందరికీ స్ఫూర్తి అని చంద్రబాబు పేర్కొన్నారు. వివిధ కీలక రంగాల్లో నైపుణ్యం సాధించిన ఎందరో నిపుణులు మన దేశం సొంతమని ఆయన అన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యం.. జెన్-జీ తోనే సాధ్యం: ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

వికసిత్ భారత్ లక్ష్యాన్ని నెరవేరుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎవరు చిన్న, ఎవరు పెద్ద అనే విషయాన్ని వయసు నిర్ణయించదని.. మనం చేసే పనులు, సాధించే విజయాలే నిర్ణయిస్తాయని అన్నారు. చిన్న వయసులో కూడా ఇతరులు మన నుంచి ప్రేరణ పొందేలా అనేక పనులు చేయవచ్చని 'ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల్ పురస్కార్' కార్యక్రమానికి హాజరైన బాలలకు ప్రధాని సూచించారు. తాత్కాలికంగా వచ్చే ఆకర్షణలు, పాపులారిటీకి లొంగిపోకుండా..దేశాభివృద్ధికి పాటుపడిన గొప్ప వ్యక్తుల జీవితం నుంచి మంచి విషయాలు నేర్చుకోవాలని ప్రధాని మోదీ  సూచించారు. ఏ విషయంలో అయినా అనుమానాలు, సందేహాలు వచ్చినప్పుడు పెద్దవారిని సంప్రదించాలని సూచించారు. యువతే దేశానికి చోదక శక్తి అని.. దేశాభివృద్ధిలో రానున్న 25 సంవత్సరాలు చాలా కీలకమని పునరుద్ఘాటించారు. వారి కలలు, ఆకాంక్షలే భారతదేశ దశ, దిశలను నిర్ణయిస్తాయని అన్నారు. వాళ్ల అభిరుచులే దేశాభివృద్ధికి మార్గం చూపిస్తాయని చెప్పారు. యువత తాము సాధించే విజయాన్ని తమ విజయంగా కాకుండా దేశం సాధించిన విజయంగా భావించాలన్నారు. అదే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. యువత అన్ని రంగాల్లో ముందుకు వెళ్లే విధంగా తమ ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు.

## కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం చేసింది కేసీఆరే

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో విలేకరులతో బండి సంజయ్ ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. కృష్ణా జలాల్లో 811 టీఎంసీలకు గాను తెలంగాణకు 575 టీఎంసీల వాటా రావాల్సి ఉండగా, కేవలం 299 టీఎంసీలు చాలని కేసీఆర్ అంగీకరించారన్నారు. ఇలా అంగీకరించిన విషయాన్ని ఎపెక్స్ కమిటీ సమావేశంలో నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కూడా చెప్పారని తెలిపారు. దీంతోనే రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఈ విషయమై అవసరమైతే ఒప్పందాలను బయటపెట్టేందుకు సిద్ధమని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల కుంభకోణం జరిగితే రూ.9 వేల కోట్ల అక్రమాలపైనే రాష్ట్ర ప్రభుత్వం విచారణను ఎందుకు పరిమితం చేసిందని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడైన ప్రభాకర్‌రావు ఎంతోమంది జీవితాలను నాశనం చేశారని, ఈ కేసులో కేసీఆర్ కుటుంబానికి ప్రమేయం ఉందని, ఆరు వేల మందిపైగా ఫోన్లను ఆయన ట్యాప్ చేయించారని ఆరోపించారు. కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదని, ఇకనైనా అలాంటి భాష వాడొద్దని కోరుతున్నానని చెప్పారు. తెలంగాణను సర్వనాశనం చేసింది కేసీఆర్ కుటుంబమని ప్రజలు గ్రహించారని, అందుకే ఆయనను ఫాంహౌస్‌కు పరిమితం చేశారని బండి సంజయ్ పేర్కొన్నారు.

కేంద్రం నిధులు ఇస్తుందని సీఎం అంగీకరించారు...

రాష్ట్రానికి కేంద్రం నిధులు ఇస్తుందని ముఖ్యమంత్రే అంగీకరించారని బండి సంజయ్ అన్నారు. ఒక్కో పంచాయతీకి రూ.5 లక్షలు ఇస్తానని సీఎం చెప్పారని, కానీ రూ.కోటి చొప్పున ఇవ్వాల్సిందేనన్నారు. కేంద్రం నుంచి రూ.3 వేల కోట్లు పంచాయతీలకు రాబోతున్నాయని ముఖ్యమంత్రి అంగీకరించారని, అయినా కేంద్రం ఏమిచ్చిందని పదేపదే ప్రశ్నించడం సరికాదన్నారు. ప్రజలు కట్టే పన్నుల ఆదాయంతో ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. రాష్ట్ర క్యాబినెట్‌లోని ఇద్దరు, ముగ్గురు మంత్రులు చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకొని భారీగా అక్రమార్జన చేస్తున్నారని సంజయ్ ఆరోపించారు. ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా వారి అక్రమాలపై నివేదికలను తెప్పించుకుంటున్నామని, మంత్రుల అవినీతి బాగోతాన్ని త్వరలో బయటపెడతామని పేర్కొన్నారు. తాను కాంగ్రెస్‌లోనే ఉన్నానని దానం నాగేందర్ చెప్పినా... స్పీకర్ సుమోటోగా స్వీకరించి ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలవగానే కాంగ్రెస్ ఎగిరెగిరిపడుతోందన్నారు. పంచాయతీ ఎన్నికలు పార్టీల గుర్తులతో జరగవు కాబట్టి ఫలితాలను ఏ పార్టీకీ ఆపాదించలేమన్నారు. ప్రజలు కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని పేర్కొన్నారు. ఈసారి జీహెచ్ఎంసీ ఎన్నికల్లో భాజపా ఒంటరిగా బరిలో దిగుతుందని, మేయర్ పీఠం కైవసం చేసుకోవడం ఖాయమని సంజయ్ ధీమా వ్యక్తం చేశారు.

## చెరువుల వద్ద కైట్ ఫెస్టివల్.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం

హైదరాబాద్: సంక్రాంతి సందర్భంగా చెరువుల వద్ద జనవరి 11, 12, 13 తేదీల్లో పతంగుల పండగ నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పర్యాటకశాఖతో కలిసి ఈ పండగ ఘనంగా చేయాలన్నారు. గురువారమిక్కడ జూబ్లీహిల్స్ నివాసంలో సీఎంను హైడ్రా కమిషనర్ రంగనాథ్ కలిశారు. హైడ్రా ఆధ్వర్యంలో చేపట్టిన చెరువుల పునరుద్ధరణ గురించి వివరించారు. హైటెక్‌సిటీ తుమ్మిడికుంటలో నిర్వహించే పతంగుల పండగకు ఐటీ ప్రముఖులు, ఉద్యోగులను ఆహ్వానించాలని సీఎం సూచించారు. కూకట్‌పల్లి నల్లచెరువు వద్ద సినిమా ప్రముఖులతో, రాజేంద్రనగర్ బురుకుద్దీన్ చెరువు దగ్గర క్రీడాకారులతో కైట్ ఫెస్టివల్ నిర్వహించాలని ఆదేశించారు.

భూములు కోల్పోయిన రైతులకు ఇందిరమ్మ ఇళ్లు: సీఎం

గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు ఫేజ్-2 నిర్మాణంలో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్, ఆమనగల్లు మండలాల్లో భూములు కోల్పోయిన రైతులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతులను ఆదుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎంపీ మల్లురవి గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. రైతులకు మార్కెట్ రేటు ప్రకారం తగిన పరిహారం ఇవ్వాలని కోరారు. దీనిపై సీఎం సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారని ఎంపీ తెలిపారు.

# పాకిస్థాన్ వద్ద అణ్వాయుధాలు

## జార్జ్ బుష్ హయాంలోనే ఆందోళన వ్యక్తం చేసిన పుతిన్

రష్యా: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్‌ల మధ్య 2001 నుంచి 2008 మధ్య జరిగిన ప్రైవేటు సంభాషణలు వెలుగులోకి వచ్చాయి. ఈ మేరకు అమెరికాకు చెందిన నేషనల్ సెక్యూరిటీ ఆర్కైవ్స్ ఆ వివరాలను బహిర్గతం చేసింది. పర్వేజ్ ముషారఫ్ నేతృత్వంలోని అణు కార్యక్రమాన్ని ఆనాడు పుతిన్, జార్జ్ డబ్ల్యూ బుష్ తీవ్ర సమస్యగా పరిగణించినట్లు ఆ వివరాల ద్వారా తెలుస్తోంది. పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఒక సైనిక కూటమి అని పుతిన్ ఒకసారి నాటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్ వద్ద ఆందోళన వ్యక్తం చేశారని ఇది వెల్లడిస్తోంది. 2001లో స్లొవేనియాలో జరిగిన ఓ సమావేశానికి పుతిన్, బుష్ హాజరయ్యారు. ఈ క్రమంలోనే పాక్ అణ్వాయుధాల అంశంపై వీరిరువురూ చర్చించారు. అణు కార్యక్రమాల నిబంధనలను ఉల్లంఘించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న దేశాల విషయంలో వ్యవహరించినట్లుగా పాకిస్థాన్‌పై ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదని పుతిన్ ప్రశ్నించారు. పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన సైనిక కూటమి అని, అక్కడ ప్రజాస్వామ్యం లేదని, మిలిటరీ పాలన ఉందని పుతిన్ పేర్కొన్నారు. కానీ పశ్చిమ దేశాలు పాకిస్థాన్‌పై ఎలాంటి ఒత్తిడి తీసుకురావడం లేదని ఆయన అన్నారు. ఈ అంశంపై మాట్లాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పాకిస్థాన్ అణ్వాయుధాల పట్ల ఉదాసీనంగా ఉండటంపై ఆయన పలు అనుమానాలు వ్యక్తం చేశారు. పుతిన్ వ్యాఖ్యలతో బుష్ ఏకీభవించారు. అక్రమ అణు వ్యాపారంపై అమెరికా అధ్యక్షుడు బుష్ కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఇరాన్ అణు కార్యక్రమంలో పాకిస్థాన్ యూరేనియాన్ని గుర్తించినట్లు 2005లో జరిగిన మరో సమావేశంలో బుష్ వద్ద పుతిన్ ప్రస్తావించారు. పాకిస్థాన్ అక్రమ వ్యాపారం కలవరపరిచే అంశమేనని బుష్ కూడా అంగీకరించారు. అన్ని రకాలుగా ఉల్లంఘనలకు పాల్పడుతూ ప్రమాదకర పదార్థం చేతులు మారడంపై బుష్, పుతిన్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య జవాబుదారీతనం లేని ప్రభుత్వాల చేతుల్లో అణ్వాయుధాలు అధికంగా ఉన్నాయని పుతిన్ పలుమార్లు ఆందోళన వ్యక్తం చేశారు. దానిని బుష్ కూడా సమర్థించినట్లు ఆ పత్రాలు వెల్లడిస్తున్నాయి.

## నరకం చూపిస్తానని చెప్పా, చూపించా

# నైజీరియా దాడులపై డొనాల్డ్ ట్రంప్

అమెరికా: నైజీరియాలో ఐసిస్ అనుబంధ ఉగ్రవాద సంస్థపై అమెరికా వైమానిక దాడులతో విరుచుకుపడింది. క్రైస్తవులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న హత్యలకు ప్రతీకారంగా, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యక్ష ఆదేశాలతో క్రిస్మస్ పండుగ రోజే ఈ ఆపరేషన్ నిర్వహించడం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. నైజీరియా ప్రభుత్వ సహకారంతో, ఆ దేశ వాయవ్య ప్రాంతంలో ఈ దాడులు జరిపినట్లు అమెరికా సైన్యం ధ్రువీకరించింది. వివరాల్లోకి వెళితే, నైజీరియా వాయవ్య ప్రాంతంలోని సోకోటో రాష్ట్రంలో కొత్తగా కార్యకలాపాలు సాగిస్తున్న 'లకూరవాస్' అనే ఐసిస్ అనుబంధ ఉగ్రవాద సంస్థను లక్ష్యంగా చేసుకుని డిసెంబర్ 25న, స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 6 గంటల ప్రాంతంలో ఈ దాడులు జరిగాయి. ఈ ఆపరేషన్‌లో భాగంగా గిదామ్ బిసా, గిడాన్ రౌటోవా ప్రాంతాల్లోని ఉగ్రవాద శిబిరాలను, రహస్య స్థావరాలను అమెరికా దళాలు ధ్వంసం చేశాయి. ఉగ్రవాదులు తప్పించుకోకుండా నైజీరియా సైన్యం భూమార్గంలో దిగ్బంధం చేసింది.

చనిపోయిన ఉగ్రవాదులు సహా అందరికీ మెర్రీ క్రిస్మస్: ట్రంప్

ఈ దాడుల విషయాన్ని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా తన 'ట్రూత్ సోషల్' ప్లాట్‌ఫామ్‌లో ప్రకటించారు. "ఈ రోజు రాత్రి, కమాండర్ ఇన్ చీఫ్‌గా నా ఆదేశాల మేరకు, నైజీరియాలో అమాయక క్రైస్తవులను అత్యంత దారుణంగా చంపుతున్న ఐసిస్ ఉగ్రవాద మూకపై అమెరికా శక్తిమంతమైన, ప్రాణాంతకమైన దాడులు చేసింది. ఎన్నో ఏళ్లుగా, శతాబ్దాలుగా చూడని స్థాయిలో ఈ హత్యలు జరుగుతున్నాయి" అని ఆయన పోస్ట్ చేశారు. "క్రైస్తవుల ఊచకోతను ఆపకపోతే నరకమే చూపిస్తామని నేను ముందే హెచ్చరించాను. ఈ రోజు రాత్రి అదే జరిగింది" అని ట్రంప్ తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. తన ప్రభుత్వం 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్'ను 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్' (యుద్ధ శాఖ)గా పిలుస్తున్న విషయాన్ని పునరుద్ఘాటిస్తూ, "మా 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్' ఈ దాడులను విజయవంతంగా పూర్తి చేసింది. చనిపోయిన ఉగ్రవాదులు సహా అందరికీ మెర్రీ క్రిస్మస్. క్రైస్తవుల హత్యలు కొనసాగితే, ఇలాంటివి మరిన్ని ఉంటాయి" అని ఆయన హెచ్చరించారు.

ధ్రువీకరించిన ఇరు దేశాలు

ఈ ఆపరేషన్‌ను అమెరికా ఆఫ్రికా కమాండ్ అధికారికంగా ధ్రువీకరించింది. అమెరికా రక్షణ శాఖ ఒక నౌక నుంచి క్షిపణి ప్రయోగిస్తున్న వీడియో ఫుటేజ్‌ను కూడా విడుదల చేసింది. మరోవైపు, నైజీరియా విదేశాంగ శాఖ కూడా ఈ దాడులను ధ్రువీకరించింది. తమ దేశంలో ఉగ్రవాద నిర్మూలనకు అమెరికాతో కలిసి పనిచేస్తున్నామని, ఈ దాడులు కచ్చితమైన లక్ష్యాలను ఛేదించాయని ఆ శాఖ ప్రతినిధి కిమీబీ ఎబియెన్‌ఫా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దాడుల్లో పదుల సంఖ్యలో ఉగ్రవాదులు హతమైనట్లు ప్రాథమిక సమాచారం. కాగా, ఈ 'లకూరవాస్' అనేది ఐసిస్‌తో సంబంధాలు కలిగివున్న కొత్త ఉగ్రవాద సంస్థ అని, ఇది స్థానిక ప్రజలపై దాడులు చేస్తూ, మతపరమైన పన్నులు వసూలు చేస్తోందని నైజీరియా రక్షణ శాఖ గతంలోనే ప్రకటించింది. అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ సైతం "ఇవి ఆరంభం మాత్రమే, ఇంకా రాబోతున్నాయి" అని వ్యాఖ్యానించడంతో, ఈ ప్రాంతంలో అమెరికా సైనిక జోక్యం మరింత పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## బాల పురస్కారం అందుకున్న క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ

ఢిల్లీ: బీహార్‌కు చెందిన 14 ఏళ్ల యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ అరుదైన గౌరవాన్ని అందుకున్నాడు. క్రీడల విభాగంలో అతడు కనబరిచిన అసాధారణ ప్రతిభకు గుర్తింపుగా 'ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్' వరించింది. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వైభవ్ ఈ పురస్కారాన్ని స్వీకరించాడు. ఈ పురస్కార ప్రదానోత్సవం కారణంగా, వైభవ్ ప్రస్తుతం జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో మణిపూర్‌తో జరిగిన మ్యాచ్‌కు దూరంగా ఉండాల్సి వచ్చింది. అంతకుముందు అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ 190 పరుగులతో అద్భుత ప్రదర్శన చేసిన సంగతి తెలిసిందే. అవార్డుల కార్యక్రమంలో పాల్గొనేందుకు ఉదయం 7 గంటలకే రాష్ట్రపతి భవన్‌కు హాజరు కావడంతో అతను మ్యాచ్ ఆడలేకపోయాడు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ.. పురస్కారాలు అందుకున్న చిన్నారులను అభినందించారు. "మీ విజయాలు దేశం మొత్తానికి స్ఫూర్తినిస్తాయి. మీ లాంటి ప్రతిభావంతుల వల్లే భారతదేశం ప్రపంచ వేదికపై వెలుగొందుతోంది" అని ఆమె అన్నారు. వైభవ్‌తో పాటు వివిధ రంగాలకు చెందిన మరో 19 మంది చిన్నారులు కూడా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. కాగా, వైభవ్ ఈ సీజన్‌లో విజయ్ హజారే ట్రోఫీలో ఆడే అవకాశం  లేదు. జనవరి 15 నుంచి ప్రారంభం కానున్న అండర్-19 ప్రపంచకప్ కోసం సన్నద్ధమయ్యేందుకు అతడు త్వరలోనే భారత జట్టుతో చేరనున్నట్లు సమాచారం.

# గ్రేటర్ విజయవాడతోనే భవిష్యత్తు

అమరావతి: గ్రేటర్ విజయవాడను ఏర్పాటుచేసి ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కలను సాకారం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు.. ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ విజ్ఞప్తి చేశారు. సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి గ్రేటర్ విజయవాడపై నివేదిక సమర్పించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న గ్రేటర్ విజయవాడ ప్రతిపాదనపై చర్యలు తీసుకోవాలని కోరారు. పెనమలూరు, మైలవరం, గన్నవరం నియోజకవర్గాల పరిధిలోని 75 గ్రామాల్లో చాలావరకూ ఇప్పటికే అనధికారికంగా నగరంతో కలిసే ఉన్నాయంటూ.. ఆ వివరాలను ముఖ్యమంత్రికి ఎంపీ శివనాథ్ చూపించారు.

మహానగరంతో ప్రయోజనాలెన్నో

గ్రేటర్ విజయవాడ సాకారంతో అనేక సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ముఖ్యమంత్రికి సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు. విజయవాడను ఆనుకుని ఉన్న గ్రామీణ ప్రాంతాలు, మున్సిపాలిటీల్లో.. చెత్త నిర్వహణ దారుణంగా ఉంది. డ్రైనేజీ కాలువలు, మురుగునీటి వ్యవస్థ, వర్షపు నీటి డ్రెయిన్లు లేవు. శివార్లలో జనాభా పెరుగుతున్నా సరైన తాగునీటిని అందించే పరిస్థితి లేదు. సరైన రహదారులు, వీధిదీపాలు, ఆధునిక మౌలికవసతులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.  ప్రస్తుతం శివార్లలో అనధికార లేఔట్లు, రియల్ కార్యకలాపాలపై నియంత్రణ లేదు. అక్రమ నిర్మాణాలు పెరుగుతున్నాయి. గ్రేటర్‌తో.. సరైన నిబంధనలు, మాస్టర్‌ప్లాన్‌తో నగరాభివృద్ధి చేసుకునే వీలు కలుగుతుంది. గ్రేటర్‌గా మారిస్తే.. పారిశ్రామిక కారిడార్లు, ఐటీ పార్కులు, లాజిస్టిక్ హబ్‌లు, పర్యాటక పెట్టుబడులకు భారీగా అవకాశాలు పెరుగుతాయి. ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. ప్రస్తుతం ఎన్టీఆర్, కృష్ణాజిల్లాల మధ్య ఉన్న పరిపాలనా విభజన వల్ల పోలీసు, రవాణా, శాంతిభద్రతలు, విమానాశ్రయ నిర్వహణ వంటి అంశాల్లో ప్రొటోకాల్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వీటన్నింటికీ పరిష్కారం దొరుకుతుంది.

ముఖ్యమంత్రి స్పందన

గ్రేటర్ విజయవాడ ఏర్పాటుపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ 'ఈనాడు'కు తెలిపారు. వెంటనే గ్రేటర్ ప్రతిపాదనలపై దృష్టి సారించాలంటూ సీఎంఓ సిబ్బందిని ఆదేశించారన్నారు.

# 28న గ్రామగ్రామాన కాంగ్రెస్ నిరసనలు

హైదరాబాద్ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై కాంగ్రెస్ రాష్ట్రంలో నిరసనలు తీవ్రతరం చేస్తోంది. ఇది వరకే ఈ పేరు తొలగింపుపై పలు జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఈ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన నిర్వహించాలని యోచిస్తుంది. ఈ నెల 28న ప్రతి గ్రామంలో గాంధీ చిత్రపటాలతో ఆందోళనలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో "వీబీ-జీ-రామ్ జీ" 2025 అనే నూతన బిల్లును కేంద్రప్రభుత్వం తీసుకవచ్చింది. అయితే  మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2006 ఫిబ్రవరి 2న అమలులోకి వచ్చింది. ఈ పథకం కింద గ్రామంలో దారిద్ర రేఖ దిగువ గల ప్రతి కుటుంబానికి తప్పనిసరిగా 100 రోజుల పని ఇచ్చేలా చట్టం చేయబడింది. 2009లో ఈ పథకానికి మహాత్మా గాంధీ పేరు జోడించబడింది.  ప్రస్తుతం ఈ పథకం స్థానంలో కేంద్రం 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్' వీబీ-జీ-రామ్ జీ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఈ పథకం గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన వారికి 125 రోజుల పాటు పనిని కల్పిస్తుంది. అయితే ఈ పథకంలో మహాత్మాగాంధీ పేరును తొలగించడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా తప్పుబడుతున్నాయి. గాంధీ పేరును తొలగించడం అంటే ఆయనను అవమానపరచడమేనని ఆందోళన చేస్తున్నాయి.

## గాయత్రి బ్యాంక్ ను ప్రారంభించిన ప్రముఖులు



వైరానేటి శుభోదయ: గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సేవలు పారదర్శకంగా విస్తరిస్తున్నట్లు గాయత్రి బ్యాంక్ సీఈవో వనమాల శ్రీనివాస వైరా మురళీకృష్ణ హాస్పిటల్ అధినేత డాక్టర్ కాపా మురళీకృష్ణ అయ్యప్ప దేవస్థానం చైర్మన్ కొప్పురావూరు వెంకటకృష్ణ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ప్రారంభించి తెలిపారు వైరాలో దిగాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 70వ శాఖను వారు శుక్రవారంవ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ప్రారంభించబడిన బ్యాంకు ప్రస్తుతం మల్టీ స్టేట్ బ్యాంకుగా 3,870 కోట్ల వ్యాపారాన్ని సాధించి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా 69 బ్రాంచీలతో రోజురోజుకీ అభివృద్ధి చెందుతుందన్నారు వైరా ప్రజలందరూ బ్యాంకు సేవలను వినియోగించుకొని బ్యాంకు అభివృద్ధికి కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో బ్యాంకు రీజినల్ హెడ్ కోటా శ్రీనివాసులు బ్రాంచ్ హెడ్ షేక్ రహమతుల్లా బ్యాంక్ సిబ్బంది స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



## శిరసాని ప్రకాష్ ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా 37 వ వర్ధంతి ఘన నివాళి



విస్సన్నపేట : నేటి శుభోదయం(ప్రతినిధి కమలాకర్): విస్సన్నపేటలో వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి కార్యక్రమం ఏ.కొండూరు రోడ్ లోని సిరసాని ప్రకాష్(వైసిపి జిల్లా లీగల్ సెల్)ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించటం జరిగింది ఈ సందర్భంగా శిరసాని ప్రకాష్ మాట్లాడుతూ ఆనాడు రంగా పేద ప్రజల ఇళ్లపట్టాల కోసం నిరాహార దీక్ష చేస్తున్న సమయంలో అంతకులు అయ్యప్ప మాల వేషధారణలో దొంగ చాటుగా మాటు వేసి చంపటం అనేది చాలా దారుణం అన్నారు,ఈ వ్యవహారంలో తెలుగుదేశం పార్టీ వాళ్ళే వంగవీటి మోహన్ రంగాను దారుణంగా చంపి తిరిగి అర్భాటంగా వాళ్లే వర్ధంతి చేయటం పూలమాలలు వేయటం విడ్డూరంగా ఉందని ఎద్దేవ చేశారు అనంతరం ముంగా జయరాజు (మాస్టారు)మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా చేసిన మంచి పనుల గురించి ఆయన పోరాటం గురించి తెలియచేశారు ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాఖ్యతలైన మండల పార్టీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు,ఎంపీపీ గద్దల మల్లయ్య,సీనియర్ నాయకులు గొర్రె లాజర్,అనసాని లాలయ్య,దస్తగిరి, జాఫర్ బాబా,షేక్ బాజీ,కోపల్లి జయకర్,రెడ్డి శ్రీను,నటరాజ్, శేషగిరి,అబ్బీనేని కృష్ణ,హరి,మహిళా నాయకురాలు భవాని,దుర్గా,రామవరపు శ్రీను,గంజినబోయిన సాంబాశివరావు,కలగర తిరుపతిరావు, ఆంజనీయులు,నాంచారయ్య,వార్డు నెంబర్ రొయ్యల నరేంద్ర మొదలగు వారు తమ సందేశాన్ని అందించి పూలతో రంగా చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో రంగా అభిమానులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భారత ప్రధాని నరేంద్ర మోడీ సతీమణి వికారాబాద్ నాగులమ్మ ఆలయం లో ప్రత్యేక పూజలు



నేటి శుభోదయ వికారాబాద్ 26 డిసెంబర్ : భారత ప్రధాని నరేంద్ర మోడీ సతీమణి జశోదాబెన్, వికారాబాద్‌లో ప్రసిద్ధిచెందిన నాగులమ్మ గుడి (నాగదేవత ఆలయం) ను సందర్శించి శ్రద్ధతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్శన ఆలయ పరిసరాల్లో భక్తి వాతావరణాన్ని నెలకొల్పింది. ఆమె పూజల సందర్భంగా వికారాబాద్ పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు, హిందూ బంధువులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఆలయ ప్రవేశ ద్వారంనుంచి స్వాగతం పలికారు. ఆలయ పూజారులు సంప్రదాయ ప్రకారం పూజా కార్యక్రమాలను నిర్వహించారు. జశోదాబెన్ ఎంతో ఓర్పుతో, భక్తి భావంతో నాగదేవతకు పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు ఆమెకు తీర్థ ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా ఆమె సాధారణ భక్తుల మాదిరిగానే మౌనంగా పూజలో పాల్గొనడం స్థానిక ప్రజల్లో ఆకర్షణ కలిగించింది. ఈ కార్యక్రమం రాజకీయ పరంగా కాకుండా సంప్రదాయ బద్ధమైన ఆధ్యాత్మిక కార్యక్రమంగా కొనసాగింది. ఆలయ పాలకులు మరియు పాల్గొన్న నాయకులు, భక్తులు జశోదాబెన్ పుణ్యసందర్శనతో గుడికి మరింత గొప్పతనమని భావం వ్యక్తం చేశారు.





## పల్నాటి వారసత్వాన్ని ప్రపంచానికి చాటాలి..!

### టీడీపీ యువ నాయకులు గౌతమ్ జూలకంటి..!



మాచర్ల: ఆర్ సి ఇంచార్జ్ డిసెంబర్ 26బీ నేటి శుభోదయ: పల్నాటి వారసత్వాన్ని ప్రపంచానికి చాటేలా చిత్రాలు రావాలని టీడీపీ యువ నాయకులు, ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి తనయుడు గౌతమ్ జూలకంటి ఆకాంక్షించారు . శుక్రవారం స్థానిక చెన్నకేశవ స్వామి వారి దేవస్థాన ప్రాంగణంలో పద్మిని సినిమాస్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన చిత్ర షూటింగ్ కార్యక్రమాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆలయంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారికి చిత్ర యూనిట్ తో కలిసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిత్రంలోని ఒక సాంగ్ కు కెమెరా స్విచ్ ఆన్ చేసి, చిత్రీకరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత శివప్రసాద్, దర్శకులు పఠాన్ నాగూర్ ఖాన్ లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇంకెంత కాలం.. మీ నిర్లక్ష్యం..?

### జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించలేని అసమర్థ ప్రభుత్వం
### మంత్రుల ఇలాఖాలోనే జర్నలిస్టులకు అన్యాయం
### బిజెపి తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన కోసం ఇకపై రాజీలేని ఉద్యమ మార్గమే శరణ్యమని, ఈ పోరాటంలో భవిష్యత్తులో కూడా బీజేపీ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ రావు స్పష్టం చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణలతో పాటు జిల్లా నాయకులు వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి, ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్ - 2843) జిల్లా నాయకత్వానికి ఆయన అభినందనలు తెలియజేస్తూ, జర్నలిస్టుల సమస్యలను రాజకీయాలకు అతీతంగా చూడాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా ఇళ్ల స్థలాల అంశంలో కొనసాగుతున్న నిర్లక్ష్యం తీవ్రమైన ఆవేదన కలిగిస్తోందని వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు గత ప్రభుత్వ హయాంలో క్యాబినెట్ ఆమోదంతో జీవో 147 ద్వారా కేటాయించిన 23.02 ఎకరాల (23 ఎకరాల 2 కుంటలు) ప్రభుత్వ భూమిని ఈరోజు వరకు పంపిణీ చేయలేకపోవడం పాలకుల ఘోర వైఫల్యమే కాకుండా, జర్నలిస్టుల పట్ల చూపుతున్న స్పష్టమైన నిర్లక్ష్యానికి నిదర్శనమని దేవకి వాసుదేవ రావు తీవ్రంగా విమర్శించారు. ఖమ్మం నుంచి ముగ్గురు మంత్రులు రాష్ట్ర కేబినెట్‌లో ఉన్నప్పటికీ, వారి ఇలాఖాలోనే నాలుగో స్తంభానికి న్యాయం జరగకపోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. జీవోతో విధానపరమైన అనుమతి ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్నా, ఒక్క జర్నలిస్టు పేరు మీద కూడా పట్టా జారీ కాకపోవడం అధికార యంత్రాంగం పూర్తిగా నిర్వీర్యమైందని స్పష్టమవుతోందని పేర్కొన్నారు. 'జీవో ఉంది, భూమి ఉంది, అర్హత ఉంది. అయినా జర్నలిస్టులు రోడ్డుపైకి వచ్చి పోరాడాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది?' అని ఆయన నిలదీశారు.ఇదిలా ఉండగా ఖమ్మం జర్నలిస్టుల భూముల పంపిణీ విషయంలో అధికారులు హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ హౌసింగ్ సొసైటీ కేసులో వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు ఖమ్మానికి కూడా వర్తిస్తుందని చెబుతూ జర్నలిస్టులను మభ్యపెడుతున్నారని దేవకి వాసుదేవ రావు తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ తీర్పు పూర్తిగా అక్రమ హౌసింగ్ సొసైటీలు, నకిలీ సభ్యత్వాలు, భూ దందాలకు సంబంధించిన ప్రత్యేక కేసు మాత్రమేనని, ప్రభుత్వ జీవో ఆధారంగా సంక్షేమంగా జర్నలిస్టులకు కేటాయించాల్సిన భూములకు అది వర్తించదన్న విషయం చట్టపరంగా స్పష్టమని ఆయన వివరించారు. సంబంధం లేని తీర్పును అడ్డం పెట్టుకుని ఖమ్మం జర్నలిస్టుల సంక్షేమ అంశాన్ని నిలిపివేయడం చట్టబద్ధం కాదని, ఇది ఫైళ్లను ముందుకు నడపకుండా ఆపేందుకు చేస్తున్న పరిపాలనా మభ్యపెట్టడమేనని ఘాటుగా వ్యాఖ్యానించారు. కేటాయించిన భూములు ఏ అక్రమ సొసైటీకి చెందినవో, ఏ కోర్టు స్టే ఉందో అధికారులు స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి శత్రువులు కాదని, ప్రజల గొంతుకగా పనిచేసే బాధ్యతాయుత వర్గమని దేవకి వాసుదేవ రావు స్పష్టం చేశారు. అలాంటి వర్గాన్ని గత ప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వం కూడా ఒకేలా నిర్లక్ష్యం చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. జీవో ద్వారా కేటాయించిన 23.02 ఎకరాల భూమిని అర్హులైన ఖమ్మం జర్నలిస్టులకు వెంటనే అప్పగించే వరకు బీజేపీ మౌనంగా ఉండబోదని, అవసరమైతే జర్నలిస్టుల ఉద్యమాల్లో ప్రత్యక్షంగా పాల్గొని పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన తేల్చిచెప్పారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పోరాటం వ్యక్తిగత సమస్య కాదని, ఇది వృత్తి గౌరవం, భద్రతకు సంబంధించిన మౌలిక హక్కుల ఉద్యమమని పేర్కొంటూ, మంత్రులు తక్షణమే స్పందించి తమ ఇలాఖాలోనే న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కోశాధికారి అర్వపల్లి నాగేష్, టిబిజేపి జిల్లా అధ్యక్షుడు వందనపు సామ్రాట్ గుప్తా, జిల్లా నాయకులు ఎలుగోటి వెంకట్, కప్పల మధు, కందరబోయిన నాగకృష్ణ, షేక్ సోందుమియా, మామిడాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ఉద్యమానికి కొత్త ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం సమిష్టిగా ఉద్యమాత్మకంగా ముందుకు సాగుతామని టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి స్పష్టం చేశారు.

# నంద్యాల పార్లమెంట్ ప్రజలకు ఎంపీ నిధులతో ఉచిత మినరల్ వాటర్ అందించాలనే లక్ష్యం

### ఆర్ టీ సి ప్రయాణికులకు, కార్మికులకు ఉచిత మినరల్ వాటర్
### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల, నేటి శుభోదయ ::: నంద్యాల పార్లమెంట్ పరిధిలో అవసరం ఉన్న చోట అన్ని గ్రామాల్లో ఎంపీ నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి శుద్ధిచేసిన మంచినీరు ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో పనిచేస్తు న్నానని, ఆర్ టీ సి బస్టాండ్ లో ప్రయాణికులు ఎక్కువ డబ్బులు పెట్టి వాటర్ బాటిల్లు కొని మంచి నీరు తాగుతున్నది చూసి, ప్రయాణికుల విన్నపం, ఆర్ టీ సి



కార్మికులు అభ్యర్థన మేరకు నంద్యాల ఆర్ టీ సి బస్టాండ్ ఆవరణలో తన ఎంపీ నిధులు రూ. 9 లక్షలతో నూతనంగా మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మించి శుద్ధిచేసిన మంచి నీరు ఉచితంగా అందించడం ఎంతో ఆనందంగా ఉందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం నంద్యాల ఆర్ టీ సి బస్టాండ్ ఆవరణలో రూ. 9 లక్షల ఎంపీ నిధులతో నూతనంగా నిర్మించిన మినరల్ వాటర్ ఫాంట్ ను నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, ఆర్ టీ సి, డి పి టీ సి రజియా సుల్తానా, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, మార్క్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి లతో కలిసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ 60 శాతం రోగాలు మంచినీటితో దూరం చేయవచ్చు అన్నారు. కలుషిత నీరు రోగాలకు కారణమని, అందువల్ల నంద్యాల జిల్లా ప్రజలకు తన ఎంపీ నిధులు ఎక్కువ కేటాయించి మినరల్ వాటర్ ఫ్లాంట్లు ఏర్పాటు చేసి శుద్ధి చేసిన నీరు అందిస్తామన్నారు. ఎక్కడైనా మినరల్ వాటర్ ఫ్లాంట్ అవసరం అనుకున్నవారు తనను కలిసి మంచి నీటి సమస్యకు పరిష్కారం చేద్దామని జిల్లా ప్రజలను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. ఆర్ టీ సి ఉద్యోగులు, కార్మిక సంఘం నాయకులు, ఆర్టీసీ పారిశుధ్య కార్మికులు వారి సమస్యలపై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ టీ సి డిపో మేనేజర్ జె. వి. మాధవిలత, ఆర్ డబ్యూ ఎస్ డి ఆర్ ఈ ఓ, ఈ. శ్రీనివాసులు, డి ఈ ఈ శివ మోహన్, ట్రాఫిక్ సి ఐ చాన్ బాషా, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్. కాకరవాడ చిన్న వెంకటస్వామి, మినరల్ వాటర్ ప్లాంట్ల కాంట్రాక్టర్ జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఐద్వా జాతీయ మహాసభకు వేలాదిగా కదిలి రండీ

### జనవరి 25-28 వరకు 14వ జాతీయ మహాసభలు
### జనవరి 25న హైదరాబాద్ ఎన్టీఆర్ గ్రౌండ్లో భారీ బహిరంగ సభ
### ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ



వైరా, నేటి శుభోదయ ::: 2026 జనవరి 25 నుండి 28 వరకు హైదరాబాద్ లో నిర్వహించే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని, జాతీయ మహాసభ సందర్భంగా జనవరి 25న హైదరాబాద్ లోని ఎన్టీఆర్ గ్రౌండ్లో నిర్వహించే బహిరంగ సభకు వేలాదిగా మహిళలు కదిలి రావాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బుగ్గవీటి సరళ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో ఐద్వా వైరా డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బుగ్గవీటి సరళ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో



మొదటిసారి ఐద్వా జాతీయ మహాసభ జరుగుతుందని తెలిపారు. జనవరి 25న ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే బహిరంగ సభకు ప్రతి గ్రామం నుంచి మహిళలు పెద్దఎత్తున తరలి రావాలని కోరారు. నాలుగు రోజులపాటు హైదరాబాద్లో జరిగే మహాసభలో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చించి, భవిష్యత్ కర్తవ్యాలను రూపొందిస్తామన్నారు. మహిళల భద్రత, మహిళల చట్టాలు, హక్కులు, విద్య, బాల్య వివాహాల నిషేధం, ఆస్తి హక్కు చట్టం, వరకట్న వేధింపుల నిరోధానికి ఐపీసీ 498 ఏ సెక్షన్, కేంద్ర, రాష్ట్ర మహిళా కమిషన్, గృహ హింస నిరోధక చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం, స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ అమలు వంటి అనేక సమస్యలపై దేశవ్యాప్తంగా ఐద్వా అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలు, మైనార్టీలు, దళితులు, అట్టడుగు వర్గాలకు భద్రత కరువైందని, మహిళలు, యువతులపై వేధింపులు, హత్యలు, లైంగిక దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐద్వా జాతీయ మహాసభకు జాతీయ నాయకులు బృందాకారత్, అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీమతి టీచర్, మరియం దావలె, జాతీయ నాయకులు ఎస్.పుణ్యవతి, సుధా సుందర రామన్ తోపాటు దేశవ్యాప్తంగా 1000 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఐద్వా జాతీయ మహాసభ విజయవంతం కోసం సెమినార్లు, సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. మహాసభ విజయవంతానికి ప్రజలందరూ ఆర్థిక, హార్దిక సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, ఐద్వా సీనియర్ నాయకురాలు మచ్చా మణి, తాతా పద్మ, పెద్దమళ్ళ పద్మ తిలకం, తాళ్లపల్లి విజయ, బాణాల వెంకట్రావమ్మ, కంసాని మల్లికాంబ, కెసగాని నీలిమ, మెకల స్వరూపా రాణి తదితరులు పాల్గొన్నారు.



## నేడు మాచర్ల మండలంలో పర్యటించనున్న జూలకంటి..!



మాచర్ల మండలం: ఆర్ సి ఇన్చార్జ్ డిసెంబరు 26బీనేటి శుభోదయ: పల్లె పండుగ 2.%వా% కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని నాగులవరం, కొప్పునూరు గ్రామాల్లో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా నూతనంగా నిర్మించిన మూడు మిని గోకులాల షెడ్లను ఆయన ప్రారంభిస్తారు. అలానే మండల పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై స్థానిక నేతలతో సమీక్షిస్తారు. కావున మండల పరిధిలోని కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శాసన సభ్యుల వారి కార్యాలయం శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొంది.

## ఘనంగా మోహన్ రంగా వర్ధంతి వేడుకలు



ఏన్కూర్, నేటి శుభోదయం:: ఘనంగా వంగవీటి మోహన్ రంగ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వంగవీటి మోహన్ రంగ అభిమానులు, మున్నూరు సంఘం నాయకులు స్థానిక ప్రధాన సెంటర్లో గల మోహన్ రంగ విగ్రహం వద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు మున్నూరు కాపు సంఘం నాయకులు మాట్లాడుతూ.... పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. పేద ప్రజల కోసం కష్టపడి వారికి న్యాయం జరిగేలా చూశారని తెలిపారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు కొవ్వూరి నాగేశ్వరరావు, ముదిగొండ నాగేశ్వరరావు, పోలంపల్లి శ్రీనివాసరావు,ఆవుల నరసయ్య, పిన్ని వెంకటనారాయణ, పాశం వెంకటేశ్వర్లు,శెట్టిపల్లి నరేష్, ఆది నరసింహారావు, నారాయణదాసు నరసింహారావు, శివలంకి వెంకటేశ్వర్లు, ఆది వెంకటేశ్వర్లు, వారణాసి సీతారామయ్య, వర శంకర ప్రసాద్, కోసూరి నరసింహారావు, ఈఊరి సైదులు, వారణాసి తరుణ్, బండారు ఉదయ్, రావుల కోటి తదితరులు పాల్గొన్నారు.

## కే ఆర్ సినీ ప్రొడక్షన్లో నూతన చలనచిత్రం ప్రారంభం

### కన్నడ ఫిలిం సూపర్ స్టార్ ఉపేంద్ర చేతుల మీదుగా ముహూర్తం షాట్



యాడికి డిసెంబర్ 26 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: బెంగళూరులోని మారెమ్మ దేవాలయం వద్ద నూతనంగా నిర్మిస్తున్న చలనచిత్రాన్ని ముహూర్తం షాట్ తో ప్రారంభించడం జరిగిందని నిర్మాత కుమార్ తెలియజేశారు.కె ఆర్ సినీ ప్రొడక్షన్ లో "రుద్రవన" అనే చిత్రాన్ని రూపొందిస్తున్నామని డైరెక్టర్ వి.బాలమురళి నాయక్ తెలిపారు. ఈ సినిమా ముహూర్త కార్యక్రమం 22వ తేదీ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ చిత్రం ముహూర్తం షాట్ కు కన్నడ ఫిలిం సూపర్ స్టార్ ఉపేంద్ర చేతులు మీదుగా లాంచ్ చేశారు.మూవీ డైరెక్టర్ వి బాల మురళి నాయక్ మరియు ప్రొడ్యూసర్ కుమార్ కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. త్వరలో స్టార్ట్ కాబోయే సినిమా లో కన్నడ ఫిలిం సూపర్ స్టార్ ఉపేంద్ర కూడా మెయిన్ లీడ్ చేస్తునారు అని డైరెక్టర్ తెలియజేశారు.ఈ మూవీ లో హీరో హర్షిత్ శెట్టి, హీరోయిన్ మాణికరాజ్ నటిస్తున్నారని, ఈ సినిమా మార్చి నెలలో నుండి స్టార్ట్ అవుతుందని మూవీ డైరెక్టర్ వి బాలమురళి నాయక్ వెల్లడించారు. ఈ సినిమాకి సంతోష్ శివగంగ మూవీ కో డైరెక్టర్ గా చేస్తున్నారు. తదితర అంశాలు తర్వాత వెల్లడిస్తారు అని చెప్పారు..



## పేద ప్రజల గుండె చప్పుడు కమ్యునిస్ట్ పార్టీ



ఏన్కూర్, నేటి శుభోదయం:: సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఏన్కూర్ లో ప్రధాన సెంటర్ లో సీపీఐ దిమ్మె వద్ద జెండా ఆవిష్కరించిన సీనియర్ నాయకులు అమరనేని వీరభద్రం. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ మాట్లాడుతూ..... 1925 డిసెంబర్ 26 న భారత కమ్యూనిస్ట్ పార్టీ దేశంలో ఏర్పడి 100 సం రాలు పూర్తి చేసుకుందని అన్నారు. దేశం లో ఒక ఘనమైన చరిత్ర కల్గి పేద ప్రజల హక్కుల కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహించిందన్నారు. చట్ట సభల్లో అనేక సంక్షేమ చట్టాలను అమలు చేయించడం లో కీలక పాత్ర పోషించిన పార్టీ 100 సం రాలు పూర్తి అవుతున్న సందర్భంగా జనవరి 18 న లక్షలాది మంది తో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని దేశ,విదేశాల నుండి కమ్యునిస్ట్ పార్టీ నాయకులు పాల్గొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బోగిన బోయిన నాగేశ్వరరావు,కొండా, పుల్లయ్య, చార్జి రావు, తదితరలు పాల్గొన్నారు.

## ఆర్కేపురం పల్లవి విల్లా నివాసితులకు న్యాయం జరిగేలా చూస్తాం

### బి జె పి సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి



నేరెడ్‌మెట్, డిసెంబర్ 26:(నేటి శుభోదయ): ఆర్కేపురం పల్లవి విల్లా అపార్ట్‌మెంట్ నివాసితులకు ఎలాంటి అన్యాయం జరగకుండా న్యాయం జరిగేలా చూస్తామని నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఆర్కేపురం ఆర్‌ఓబీ నిర్మాణానికి అనుమతి రావడంతో, ఫ్లైఓవర్ బ్యూటిఫికేషన్‌లో భాగంగా అపార్ట్‌మెంట్‌లో కొంత భాగం కటింగ్‌కు వస్తుందని మునిసిపల్ అధికారులు నోటీసులు ఇవ్వడంతో నివాసితులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అపార్ట్‌మెంట్ నివాసితుల అభ్యర్థన మేరకు వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు నాయకులు అపార్ట్‌మెంట్ సభ్యులను కలిశారు. పల్లవి విల్లా అపార్ట్‌మెంట్‌లో అధిక సంఖ్యలో సీనియర్ సిటిజన్లు, మాజీ సైనికులు నివసిస్తుండటంతో, వారు ఈ అంశంపై అధికారులకు ప్రతినిధిత్వం సమర్పించారు. ఈ విషయాన్ని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లగా, అపార్ట్‌మెంట్ నివాసితులకు పూర్తిస్థాయిలో అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, రమేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు ఆదిత్య, మల్లిక, రాజి రెడ్డి, పరాస్ జైన్, మహాపాత్రతో పాటు పలువురు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీకి భారత గడ్డపై 100 సంవత్సరాలు పూర్తి

### గ్రామ గ్రామాన శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించండి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి పిలుపు



చేవేళ్ల నేటి శుభోదయ డిసెంబర్ 26: చేవెళ్ల నియోజవర్గంలో సిపిఐ 100 సంవత్సరాలు శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి మొయినాబాద్ మండల కేంద్రంలో కేతిరెడ్డిపల్లి గేటు దగ్గర తోల్కట్ట గేటు దగ్గర భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది మొయినాబాద్ మండల కేంద్రంలో మరియు తోల్కట్ట కేతిరెడ్డిపల్లి గ్రామాలలో సిపిఐ జండాలతో ఆవిష్కరించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో



మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలు సందర్భంగా ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి హాజరై సిపిఐ జండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం సిపిఐ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి మాట్లాడుతూ 100 సంవత్సరాల సుదీర్ఘమైన పోరాటమైన ఘనత సిపిఐదని ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి పార్టీ ఎర్రజెండా అని భూమి కోసం భక్తి కోసం నిరంతరం బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాటం చేసి పార్టీ ఎర్రజెండా అని వారు కొనియాడారు చేవెళ్ల నియోజవర్గం లోని మైనా బాద్ చేవెళ్ల షాబాద్ మండలాలలో ఘనంగా జెండాలు సిపిఐ నాయకులు ఆవిష్కరించారు జనవరి 18 జరిగే శతాబ్ది ఉత్సవాలు ముగింపు సదస్సు ఖమ్మం పట్టణంలో భారీ బహిరంగ సభ జరుగుతుందని ఈ బహిరంగ సభకు దేశవ్యాప్తంగా ఉన్న సిపిఐ వామపక్ష నాయకులు కార్యకర్తలు దాదాపు 5 లక్షల మందితో పెద్ద బహిరంగ సభ ఉంటుందని ఈ బహిరంగ సభకు 40 దేశాల ప్రతినిధులు వస్తున్నారని ఈ కార్యక్రమానికి జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు పాల్గొంటారని వారు తెలియజేశారు ఈ సందర్భంలో మరో ముఖ్య అతిథులు ఎం ప్రభు లింగం సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలు ఇచ్చిన వాగ్దానాలు అమలుపరచాలని ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కేంద్రప్రభుత్వం కార్మికులకు ఇస్తున్న లేబర్ కోడ్ లను పరిశీలించాలని కనీస వేతనాలు ఇవ్వాలని గ్రామ గ్రామాల్లో సిపిఐ పార్టీ బలోపేతం చేయాలని వారి సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో బి కే ఎం జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గీతా కార్మికుల నాయకుడు ఎం సుధాకర్ గౌడ్ ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ వెంకటయ్య షాబాద్ మండల కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం మాజీ కార్యదర్శి నక్క జంగయ్య సిపిఐ నాయకుడు షాబాద్ నరసయ్య యాదగిరి పెంటయ్య అంజిరెడ్డి వెంకటయ్య యాదమ్మ లలిత సుగుణమ్మ శంకర్పల్లి మండలం మహిళా సంఘం నాయకులను రాములమ్మ,ఎం వెంకటయ్య ఎండి జలీల్ యాదమ్మ ఎండి జాంగిర్ ఎండి కాసిం భాయ్ ఎస్ లక్ష్మయ్య ఎం రాములు ఎం గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# అహోబిలేసుడి ఆశీస్సులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉండాలని ప్రార్థన

### అహోబిలం పారువేట ఉత్సవాలకు అంతర్జాతీయ గుర్తింపుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా కృషి

### వెయ్యేళ్ల సాంప్రదాయం కొనసాగింపు గొప్పవిషయం

### అహోబిలం పారువేట ఉత్సవ శోభా యాత్రలో పాల్గొనడం నా అదృష్టం

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



నంద్యాల, నేటి శుభోదయ ::: అహోబిలం పారువేట ఉత్సవాలకు యూనెస్కో గుర్తింపుకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ద్వారా కేంద్ర ప్రభుత్వంచే కృషి చేస్తున్నామని, అహోబిలేసుడి ఆశీర్వాధం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉండాలని స్వామి వారిని



ప్రార్థించానని, అహోబిలం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి పారువేట ఉత్సవ శోభా యాత్రలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలో మన ఊరు - మన గుడి, మన భాద్యత కార్యక్రమంలో భాగంగా అహోబిల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి పారువేట ఉత్సవ శోభా యాత్ర భక్తి శ్రద్దలతో జరిగింది. నంద్యాల మున్సిపల్ టౌన్ హల్ లో జరిగిన కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్య అతిథిగా పాల్గొని అహోబిల పారువేట ఉత్సవ పల్లకిలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వార్లను దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అపురూప ఉత్సవం అహోబిలం అన్నారు. అహోబిలేసుడు తన కళ్యాణంకు రారాండని 33 గ్రామాల్లో, 45 రోజులు తిరిగి భక్తులను ఆహ్వానించిడం ప్రపంచ చరిత్రలో అరుదైన ఘటనగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అభివర్ణించారు. కాకతీయుల కాలం నుంచి 1000 ఏళ్లుగా ఈ సాంప్రదాయం కొనసాగించడం అభినందనీయం అన్నారు. స్వామి అమ్మవార్లే గ్రామాలకు వచ్చి తమ కళ్యాణంకు భక్తులను ఆహ్వానించిడం నంద్యాల జిల్లా భక్తులు చేసుకున్న పుణ్యం అన్నారు. 33 గ్రామాల్లో 45 రోజులు అహోబిల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వార్ల పారువేట ఉత్సవంలో సేవ చేసే గుడి కట్టు, ఆయాకట్ల సేవలు గొప్పవన్నారు. స్వామి వార్లకు సేవ చేస్తున్న చెంచులు, పల్లకి మోసే బోయలు, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, సాకాలి, మేదరి తదితర ఆయ కట్లను ఈ సందర్భంగా సన్మానం చేయడం మంచి సాంప్రదాయం అన్నారు. ఆ అహోబిలం స్వామి వార్ల ఆశీస్సులతో యూనిస్కో



గుర్తింపుకు కృషి చేస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఈ కార్యక్రమంలో అహోబిల దేవస్థానం ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యలు, ఆలయ ముఖ్య సలహాదారులు శేతు రామస్వామి, అర్చకులు మధుసూదనా చార్యులు, మన ఊరు, మన గుడి జిల్లా పర్యవేక్షకులు శివ కుమార్ రెడ్డి, సీనియర్ న్యాయవాది, మార్క్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీ పేరు తొలగించడం సరికాదు

### వి బి జి రాం జి బిల్లు - 2025 ను రద్దు చేయాలి.

### వికారాబాద్ పట్టణ కేంద్రం లో వి బి జి రామ్ బిల్లు రద్దు చెయ్యాలని నిరసన

### మహాత్మా గాంధీ పేరు తొలగించడం సరికాదు

### ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్దరణ చేయాలి.

### సీఐటీయూ,వ్య.కా.సంఘం, రైతు సంఘలా డిమాండ్.



నేటి శుభోదయ వికారాబాద్ 26 డిసెంబర్ : వికారాబాద్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో



కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్ - గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ బిల్లు, 2025 (వి బి , జి రామ్ జి) ను రద్దు చేయాలని, నాలుగు లేబర్ కోడ్ రద్దుచెయ్యాలని సీఐటీయూ, వ్య.కార్మిక సంఘం, రైతు సంఘంల ఆధ్వర్యంలో నేడు వికారాబాద్ పట్టణంలో ఎన్టిఆర్ చౌరస్తా నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.వెంకటయ్య, రైతుసంఘం జిల్లా నాయకులు ఆర్. మహిపాల్ మాట్లాడుతూ... పని చేసే హక్కును కల్పించాలన్న సార్వత్రిక డిమాండ్ ఆధారిత చట్టమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను రద్దు చేసి దాని స్థానంలో తీసుకువచ్చిన జి రామ్ జి బిల్లు ప్రభుత్వ పథకంగా మాత్రమే ఉంటుందని అన్నారు. చట్టబద్ధమైన హక్కులు కార్మికులు కోల్పోతారని అన్నారు.ఈ బిల్లులో పని డిమాండ్‌కు తగినట్లుగా నిధులను కేటాయించాల్సిన బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకుంటుంది అన్నారు. వ్యవసాయ పనులు ఉధృతంగా వున్న సమయంలో 60 రోజుల వరకు ఉపాధిని సస్పెండ్ చేసేందుకు ప్రభుత్వాలను అనుమతిస్తున్న నిబంధన వల్ల అత్యంత అవసరమైన కాలంలో గ్రామీణ కుటుంబాలకు పనులను నిరాకరిస్తూ, వారు భూస్వాములపై ఆధారపడాల్సిన పరిస్థితి తలెత్తుతుంది అన్నారు. పని ప్రదేశాల్లో డిజిటల్ హాజరును తప్పనిసరి చేయడం సరికాదని అన్నారు. వేతనాల చెల్లింపుల కోసం బడ్జెట్లో కేంద్ర రాష్ట్రాలు 60:40 నిష్పత్తిలో పంచుకోవాలన్న ఏర్పాటును తీసుకురావడం ద్వారా ఈ బిల్లు కేంద్రం బాధ్యతను తగ్గిస్తోంది. పైగా ఈ పథకానికి ఎంఎన్ఆర్ఇజిఎస్ గా వున్న పేరును జి ఆర్ఎం జి (జి రామ్ జి)గా మార్చాలన్న నీచపు ఆలోచన వెనుక బిజెపి-ఆర్ఎస్ఎస్ సైద్ధాంతిక ధోరణి ప్రతిబింబిస్తోంది. ఈ నేపథ్యంలో విబి-జిఆర్ఎఎంజి బిల్లును తక్షణమే రద్దు చేయాలని సంఘాలు డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో వ్య.కా.సంఘం జిల్లా అధ్యక్షులు యూ.బుగ్గప్ప, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ,కోశాధికారి బుస్స చంద్రయ్య, రైతు సంఘం సుదర్శన్, నాయకులు సత్యయ్య, ఎండి. హబీబ్, సత్యయ్య, ఉపసర్పంచ్ రఘురామ్,లాలయ్య తదితరులు

# ఎర్రజెండా,కమ్యూనిస్టులు లేని పోరాటాలు లేవు

## మల్కాజిగిరి జోన్ కమిషనర్ కార్యాలయం ప్రారంభం....

### జోనల్ కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సంచిత్ గంగ్వార్ ఐ ఎ ఎస్





నేరెడ్ మెట్, డిసెంబర్ 26:(నేటి శుభోదయ): గ్రేటర్ హైదరాబాద్ డిలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా మల్కాజిగిరి జోన్ కమిషనర్ కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్‌గా సంచిత్ గంగ్వార్, ఐఏఎస్, అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. డిలిమిటేషన్ అనంతరం పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ జోన్ కార్యాలయం కీలకంగా ఉపయోగపడనుందని అధికారులు తెలిపారు. జోన్ పరిధిలోని అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం పెరుగుతుందని పేర్కొన్నారు.

## వికారాబాద్ శాసనసభ సభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ సతీమణి స్వర్గీయ గడ్డం శైలజ గారి 5 వర్థంతి సందర్భంగా నివాళులు అర్పించిన వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మరియు కాంగ్రెస్ నాయకులు

### స్వర్గీయ శ్రీమతి. గడ్డం. మున్సిపల్ లో శైలజ





నేటి శుభోదయ వికారాబాద్ 26 డిసెంబర్ : వికారాబాద్ మున్సిపల్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద రైల్వే స్టేషన్ ముందు తెలంగాణ శాసనసభ సభాపతి వికారాబాద్ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారి సతీమణి స్వర్గీయ శ్రీమతి. గడ్డం శైలజ గారి 5 వ వర్థంతి సందర్భంగా వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీ. అర్ద. సుధాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గడ్డం శైలజ గారి లేని లోటు వికారాబాద్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ప్రసాద్ కుమార్ గారికి అన్ని విషయాల్లో చేదోడు వాదోడుగా ఉంటూ ముందుకు నడిపించారని స్మరించుకున్నారు..అదేవిధంగా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు అండగా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ వి .సత్యనారాయణ గారు, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ కిషన్ నాయక్ గారు, వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్ గారు, అనంత రెడ్డి గారు, నర్సింలు గారు, ముత్తార్ షరీఫ్ గారు, కౌన్సిలర్ లు రెడ్యానాయక్, మురళి వేణుగోపాల్ రెడ్డి,అసిఫ్, మరియు నాయకులు ప్రభాకర్ రెడ్డి, జంగయ్య, యాదగిరి, బందయ్య, మార్కెట్ డైరెక్టర్లు పాపి రెడ్డి, రమేష్ నాయక్,మిర్యానం. సురేష్, రాజు నాయక్, మరియ గజేందర్,అంజయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు



## పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించరాదు

### - డాక్టర్ మెతుకు ఆనంద్





నేటి శుభోదయ వికారాబాద్ 26 డిసెంబర్ : ఈరోజు వికారాబాద్ మండలం నారాయణపూర్ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో సమావేశామైన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారు. సమావేశంలో భాగంగా.. గత సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కావలి జ్యోతి గారి భర్త కావలి నరేష్ గారిని అలాగే బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలనే లక్ష్యంగా చేసుకొని పోలీసులు అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఇలాంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా పోలీసులు పారదర్శకంగా పనిచేయాలని కోరారు. అక్రమంగా కేసులు పెట్టడంతో ఇబ్బంది పడుతున్న కావలి నరేష్ గారు మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో మాట్లాడి అధైర్యపడుద్దని, ఎల్లవేళలా అండగా ఉంటానని ధైర్యాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రమేష్ గౌడ్, అనంత్ రెడ్డి, సీనియర్ నాయకులు బూరుగుపల్లి శ్రీనివాస్ రెడ్డి వికారాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, మండల కార్యనిర్వాహక అధ్యక్షులు పడిగళ్ళ అశోక్, మండల మైనారిటీ విభాగం అధ్యక్షులు గయాజ్ మరియు గ్రామబి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## సర్పంచ్ బుజూరు పుష్పమ్మ, అంజన్ రెడ్డి ఆధ్వర్యంలో నట్టల నివారణ పంపిణీ

### వెంకటాపూర్,చెన్నంపల్లి గ్రామాలలో గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ పంపిణీ



తలకొండపల్లి డిసెంబర్ 26:నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం వెంకటాపూర్,చెన్నంపల్లి ఇరు గ్రామాలలో సర్పంచ్ బూజూరు పుష్పమ్మ అంజన్ రెడ్డి ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలు ఉన్నటువంటి రైతులకు ఉచితంగా నట్టాల నివారణ కార్యక్రమంలో డాక్టర్ ఉమా కాంత్,హరీష్ రెడ్డి జూనియర్ పశు వైద్యాధికారి , పర్వీన్ సుల్తానా, ఆఫీస్ సిబ్బంది సమక్షంలో రైతులకు నట్టలపై అవగాహన కల్పించి గొర్రెలకు, మేకలకు మందులు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సోదరులు,గ్రామ ప్రజలు, వార్డు వార్డు సభ్యులు మస్క శేఖర్, గ్రామ పెద్దలు ఆంజనేయులు గౌడ్, ఢిల్లీ నిరంజన్, ఆయిల్ లక్ష్మీనారాయణ గౌడ్,సత్యం రెడ్డి,కృష్ణయ్య,బురమోని అంజయ్య యాదవ్,చొప్పరి ఆంజనేయులు, భైరపాక ఆంజనేయులు,పబ్బతి రాజు, పబ్బతి శ్రీను,పబ్బతి యాదయ్య , వడ్డే ఆంజనేయులు, వడ్డే నరసింహ,జంగయ్య,తదితరులు పాల్గొనడం జరిగింది.

### అంతరాలు లేని సమసమాజ స్థాపనే లక్ష్యం మంద పవన్, సీపీఐ జిల్లా కార్యదర్శి,సిద్దిపేట

### ఘనంగా గజ్వేల్ లో సీపీఐ శత జయంతి ఉత్సవాలు..



నేటి శుభోదయం సిద్దిపేట రిపోర్టర్: ఈ దేశంలో ఎర్రజెండా లేని,కమ్యూనిస్టులు లేని పోరాటాలు లేవని,పేదల పక్షాన నిరంతరం సీపీఐ పార్టీగా పోరాడుతామని,అంతరాలు లేని సమ సమాజ స్థాపనే లక్ష్యంగా పని చేస్తామని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు..శుక్రవారం రోజున గజ్వేల్ కేంద్రంలో సీపీఐ 101వ



ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని పార్టీ కార్యకర్తలు భారీ నిర్వహించారు..అనంతరం ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద సీపీఐ అరుణ పతాకాన్ని మంద పవన్ ఆవిష్కరించి మాట్లాడారు..ఈ సందర్భంగా మంద పవన్ మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న సిపిఐ పార్టీ కాన్పూర్లో ఆవిర్భావం నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిన ఘనత ఉందని చట్టసభల్లో కార్మికుల, కర్షకుల విద్యార్థులకు అనేక చట్టాలు చేసినటువంటి ఘనత సిపిఐ పార్టీకి ఉన్నది అన్నారు.. అదేవిధంగా దేశ స్వతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాట నిర్వహించి అనేకమంది కమ్యూనిస్టులు వీరమరణం పొంది దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించిందని అన్నారు..తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటలు నిర్వహించి మూడు వేల గ్రామాలను విముక్తి చేసి పది లక్షల ఎకరాల భూమిని నిరుపేదలకు పంచడం జరిగిందని గుర్తు చేశారు.. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో సిపిఐ పార్టీ కీలకపాత్ర పోషించి తెలంగాణ సాధించడంలో ముందు వరుసలో ఉందన్నారు.. బడుగు బలహీన వర్గాల కోసం,విద్యార్థులకోసం,యువత కోసం, మహిళలకోసం, నిరంతరం వారి హక్కుల కోసం,ప్రజల పక్షాన కార్మికుల కర్షకుల పక్షాన పోరాటలు చేస్తున్నటువంటి పార్టీ సిపిఐ అన్నారు..తాడిత,పీడిత వర్గాల అభ్యున్నతికి సీపీఐ పాటు పడుతుందని,కొంత మంది కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకులు కమ్యూనిస్ట్ పార్టీలు అంతం అయిపోతుందని మాట్లాడుతున్నారని,కానీ ప్రకృతి ఉన్నన్ని రోజులు ఎర్రజెండా ఒరగదని ఆయన అన్నారు. సిపిఐ పార్టీకి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వచ్చే నెల జనవరి 18 నాడు ఖమ్మంలో నిర్వహించే శతయంతి ముగింపు ఉత్సవాల భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కమ్యూనిస్టు నాయకులు కార్యకర్తలు కార్మికులు కర్షకులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు సానుభూతి పరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయనందరెడ్డి,జేరిపోతుల జనార్ధన్,గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి శివలింగు కృష్ణ,జిల్లా కౌన్సిల్ సభ్యులు స్వర్గం రాజేశం, మండల సహాయ కార్యదర్శి కొండంగి పోచయ్య బొడ్ల సాయిలు మొట్ట శ్రీనుచింత శ్రీను ముట్రాజ్ పల్లి హమాలి కార్మిక సంఘం నాయకులు ప్రజ్ఞాపూర్ హమాలి కార్మిక సంఘం నాయకులు కంకుల కార్మిక సంఘం నాయకులు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మిట్టపల్లి సుధాకర్,రామగళ్ల నరేశ్,నాయకులు నర్సింహ రెడ్డి,కానుగుల రామనకర్ మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ తెలంగాణ తీసుకురాకుంటే రేవంత్ సీఎం అయ్యేవాడా

- సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ దెబ్బకు కాంగ్రెసోళ్లకు భయం పట్టుకున్నది.
- ఎంపీటీసీ, జెడ్పిటీసీ, సహకార సంఘాల ఎన్నికలు పెట్టాలంటేనే వణికిపోతున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ ఎదుర్కొనేందుకు ప్రజా మద్దతుతో సిద్ధంగా ఉంది
- రెండేండ్లలోనే తెలంగాణను నాశనం చేస్తుంటే చూస్తూ ఊరుకోవాలా?
- డిసెంబర్ చివరి వారంలో ఇచ్చే యాసంగి రైతు బంధును
- శాటిలైట్ మ్యాపింగ్ సాకుతో ఎగ్గొట్టే కుట్ర చేస్తున్న కాంగ్రెస్ సర్కార్
- మాజీ సీఎం కేసీఆర్ పై మాట్లాడిన బాష..నీచపు, దిగజారుడుగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి
- రంగులు వేసుకునే రేవంత్ రెడ్డికి, సీఎం హెూదా వస్తే తనవృత్తి బాష మారుతుందా
- నియోజకవర్గాల పునర్విభజన ఇప్పుడే జరగదు. నేను హుస్నాబాద్ గడ్డమీది నుంచి ప్రజలకు అందుబాటులో ఉండి విస్తృతంగా సేవలు అందిస్తా
- సీఎం, మంత్రులకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్...



నేటి శుభోదయం సిద్దిపేట రిపోర్టర్: నాడు చావు నోట్లో తలపెట్టి, స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో, గల్లీ నుంచి ఢిల్లీని ఒక్కటి చేసి ఉవ్వెత్తున ఉద్యమించిన, మాజీ సీఎం కేసీఆర్, కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణను తీసుకురాకుంటే ఈరోజు, సీఎం స్థానంలో రేవంత్ రెడ్డి కూర్చునేవాడా ఒకసారి ఆలోచన చేసుకోవాలని, హుస్నాబాద్ మాజీ శాసనసభ్యుడు వొడితల సతీష్ కుమార్ విమర్శించారు. శుక్రవారం కోహెడ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో సతీష్ కుమార్ హాజరై మాట్లాడారు. సీఎం హెూదాలో రేవంత్ రెడ్డి, సహచర మంత్రివర్గం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ను, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను హరీష్ రావు లను లక్ష్యంగా చేసుకొని ఇష్టానుసారంగా మాట్లాడాన్ని తీవ్రంగా ఖండించారు. కేవలం ఒక ప్రెస్ మీట్ పెడితేనే ఉలిక్కి పడ్డ కాంగ్రెసోల్లకు, కేసీఆర్ ప్రజా క్షేత్రం లోకి వస్తే, కాంగ్రెస్ అడ్రస్ గల్లంతు అవుతుందని, సీఎం రేవంత్ రెడ్డి భావించి, నీచపు భాషను ఉపయోగించాడని పేర్కొన్నారు. నక్కకు పులి రంగు వేస్తే, వర్షం కురిసి రంగు వెలిశాక నక్క తన స్వభావాన్ని చాటుతుందని కానీ రంగు వేసినంత మాత్రాన పులి కాలేదన్నారు. రాజకీయాల్లో హుందాతనంగా ఉండాలి కానీ, నీచానికి, దిగజారి పోయి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. రేవంత్ రెడ్డిని సీఎం అనుకోవాలా లేదా లేబర్ అనుకోవాలా అర్థం కావడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి చూపించాలని సవాల్ విసిరారు. సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ దెబ్బకు కాంగ్రెసోళ్ల కు భయం పట్టుకుందన్నారు. పంచాయితీ ఎన్నికల్లో గులాబీ సైనికులు చేసిన పోరాట ఫలితమే కాంగ్రెస్ను భయపడేలా చేసిందన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సహకార ఎన్నికలు ఈ ప్రభుత్వం నిర్వహించలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతోందన్నారు. ఎంపీటీసీ, జెడ్పిటిసి, మున్సిపల్, సహకార ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ ఎదుర్కునేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉందని పార్టీ క్యాడర్కు దిశా నిర్దేశం చేశారు. అభివృద్ధి చేసుకున్న తెలంగాణను, రెండేళ్లలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఘోరంగా నాశనం చేసిందని, కాంగ్రెస్ అవినీతి పాలనతో ప్రజలు విసిగి వేసారి పోతున్నారని ఆరోపించారు. తెలంగాణను కాంగ్రెస్ నాశనం చేస్తుంటే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోబోదని, కాంగ్రెస్ ను అడుగడుగునా అడ్డుకొని, అవినీతి అక్రమాలను ప్రజల్లో తీసుకొని ఎండగడతామని హెచ్చరించారు. డిసెంబర్ చివరి వారంలో ఇచ్చే యాసంగి రైతుబంధును శాటిలైట్ మ్యాపింగ్ సాకుతో ఎగ్గొట్టే కుట్రను కాంగ్రెస్ సర్కారు చేస్తుందని దీన్ని రైతులు గమనించాలన్నారు. ఎన్నికల అప్పుడే కాంగ్రెస్ సర్కారు రైతుబంధు వేస్తుందని అర్థం అయిపోయిందన్నారు. సీఎం హెూదాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయిని దిగజారి మాట్లాడడం సరికాదన్నారు. సీఎం కేసీఆర్ చావును కోరుకోవడం శాపనార్థాలు పెట్టడం అది చేతకానోడు మాట్లాడే భాషగా పరిగణించారు. రేవంత్ రెడ్డి మాట్లాడిన భాషలోనే తాము జవాబు ఇవ్వగలమని కానీ, తమకు విజ్ఞత, సంస్కారం ఉందని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ లేవనెత్తిన అంశాలపై జవాబు చెప్పలేక ప్రజలను తప్పుదారి పట్టించే మైండ్ గేమ్ లో కాంగ్రెస్ ప్రభుత్వం పడ్డదని ప్రజలు యువకులు రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిదాలను గమనించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ పార్టీని శ్రీరామరక్ష అని, మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వమే కొండంత అండ అని అభిప్రాయపడ్డారు. గత పది ఏళ్లలో ఎలాంటి ఇబ్బందులు ఆటంకాలు ప్రజలు ఎదుర్కోలేదని కాంగ్రెస్ వచ్చాక సగటు జీవి బ్రతకాలంటే కష్టతరంగా మారిన అంశాలను గుర్తు చేశారు. అందుకే రాబోయే ఎంపీటీసీ జెడ్పీటీసీ మున్సిపల్ సహకార ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి దిమ్మతిరిగే జవాబు ఇవ్వాలని హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గాల పునర్విభజన ఇప్పట్లో జరగదని తాను హుస్నాబాద్ ను వదిలిపెట్టి వెళ్ళిపోతానని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల్లో అపోహలు పుట్టిస్తున్నారని తాను ఇదే గడ్డమీద నుంచి హుస్నాబాద్ ప్రజలకు అందుబాటులో ఉండి విస్తృతంగా సేవలను అందిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోహెడ మండల ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షుడు, మండల నాయకులు, గ్రామాల అధ్యక్షులు, అభిమానులు పాల్గొన్నారు.



## పట్టణ ప్రజలు బిజెపినే ఆదరిస్తారు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజల విశ్వాసం కోల్పోయాయి

### - బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్.

గజ్వేల్ నియోజకవర్గం, 26 డిసెంబరు 2025 (నేటి శుభోదయ): సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో స్థానిక ప్రజ్ఞా గార్డెన్లో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ తో బిజెపి గజ్వేల్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, బిజెపి సీనియర్ నాయకులు యెల్లు రాంరెడ్డి లు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో ఉన్న పెండింగ్ సమస్యల పరిష్కారానికై, గజ్వేల్ పట్టణ అభివృద్ధి లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని, త్వరలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, బిజెపి రాష్ట్ర నేతల పర్యటన ఉంటుందని తెలిపారు. ప్రతి వార్డులో బిజెపి జెండా ఎగరవేస్తూ వార్డు ప్రజలను కలుస్తూ ప్రతి వార్డులో బిజెపి జండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. అలాగే ఆర్అండ్ఆర్ కాలనీలో ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారానికై కృషి చేస్తూ బిజెపి బలోపేతానికి ఆర్అండ్ ఆర్ కాలనీ కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. గజ్వేల్ పట్టణంలో పెండింగ్ పనులను పూర్తిచేయడంలో బిఆర్ఎస్ పార్టీ విఫలమైందని, కాంగ్రెస్ పార్టీ కేవలం గ్రూప్ కుమ్మలాటలతోనే కాలం గడుపుతుంది ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పేర్ల శ్రీనివాస్, కుడిక్యాల రాములు, ఉప్పల మధు, కమ్మరి శ్రీను, నత్తి శివకుమార్, చెప్యాల వెంకటరెడ్డి, నాగు ముదిరాజ్, మాజీ కౌన్సిలర్లు సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు నాయిని సందీప్ కుమార్, మాడుగురి నరసింహా ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కైవసమే బిజెపి ఎజెండా



## అయ్యప్ప స్వామిని దర్శించుకున్న వంగపల్లి అంజయ్య స్వామి

### అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంజయ్య స్వామికి సన్మానం



(నేటి శుభోదయ): సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించి పుష్ప రథోత్సవం నిర్వహించి మహా పడిపూజ వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు, అయ్యప్ప స్వామిని దర్శించుకున్న ఆధ్యాత్మిక వేత్త,వాసవి ఉపాసకులు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఈ సందరరేగా ఆలయ కమిటీ చైర్మన్ ఎర్రం శ్రీనివాస్ గురుస్వామి చిరు సన్మానం చేసి వారు మాట్లాడుతూ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి సేవలు అభినందనీయం అని ప్రజలను భక్తి మార్గం వైపు మల్లే విధంగా క ృషి చేస్తూ కాచారం లో ప్రతి మంగళవారం వాసవి కన్యకాపరమేశ్వరి,రేణుకా మాత ఆలయం వద్ద అన్నదానం నిర్వహిస్తూ,ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు,అనంతరం డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ గజ్వేల్ అయ్యప్ప స్వామి ఆలయం శబరిమలై లోని అయ్యప్ప స్వామి ఆలయం వలె ఉందని,ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు,ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్,మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య,దుర్గాప్రసాద్, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ,ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు దుర్గం స్వామి, ప్రధాన కార్యదర్శి రవీందర్,కోశాధికారి నారాయణ రెడ్డి, గంగిశెట్టి వెంకటేశం,ఉమేష్, అత్తెల్లి రవి, అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు

## బేతోలు చర్చి ప్రార్ధన మందిరంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న

### ఎన్ఆర్ఐపిసిసి అధ్యక్షులు యల్మారెడ్డి నరేందర్ రెడ్డి

### ప్రముఖ న్యాయవాది ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి



తిరుమలాయపాలెం డిసెంబర్ 26 ( నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఏలు



వారి గూడెం గ్రామంలో బేతోలు చర్చి పాస్టర్ నందిగామ అమ ృత రెడ్డి చర్చి ప్రార్ధన మందిరంలో గురువారం రాత్రి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎన్ఆర్ఐ పీసీసీ అధ్యక్షులు యల్మా రెడ్డి నరేందర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రిస్మస్ కేక్ ను కట్ చేసి ప్రజలందరకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ యేసుక్రీస్తు మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల దయ, శత్రువుల పట్ల క్షమాగుణం కలిగి ప్రజలను మంచి మార్గం వైపు నడిపించారని తెలిపారు. మనుషుల మధ్య ఐక్యత, త్యాగ భావనతో పాటు తోటి వారికి నిస్వార్ధ సేవ చేయాలన్న క్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శమని అన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని క్రైస్తవ భక్తులు తెల్లవారుజాము నుంచే ప్రార్ధనా మందిరాల్లో



ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం యేసు జన్మదిన కీర్తనలతో పురవీధుల్లో ఆనందోత్సాహాల మధ్య



సంబరాలు జరుపుకున్నారు. ధ్యానం, ప్రార్ధన సందేశాలను ప్రజలకు అందిస్తూ క్రీస్తు ప్రేమ సందేశాన్ని చాటి చెప్పారు. దేశ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, దేవుని సన్నిధిలో ప్రతి ఒక్కరూ భక్తితో ప్రార్ధించాలని పాస్టర్లు ఆకాంక్షించారు. ఈ పవిత్ర క్రిస్మస్ శుభదినం సందరరేగా మండలంలోని పాస్టర్లు క్రైస్తవ భక్తులకు, ప్రజలందరికీ హ ృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. యేసుక్రీస్తు ప్రేమ, కరుణ, ఆశీర్వాదాలు ప్రతి కుటుంబానికి ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని వారు ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో బేతోలు చర్చి పాస్టర్ నందిగామ అమ ృత రెడ్డి, ఎన్నారై పిసిసి అధ్యక్షులు ఎల్మారెడ్డి నరేందర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, నందిగామ అశోక్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బానోతులక్ష్మి, ఉప సర్పంచ్ దేవారం దేవేందర్ రెడ్డి, యల్మా రెడ్డి రెడ్డి అశోక్ రెడ్డి, కంచాల పాల్ రెడ్డి, చింతారెడ్డి నాగిరెడ్డి, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అలా గెలిచారు...ఇలా సమస్యలపై దృష్టి సారించారు

### గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి నడుంబిగించిన సర్పంచులు, వార్డు సభ్యులు.



కేశంపేట ప్రతినిధి నేటి శుభోదయ: గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ లు, వార్డు సభ్యులు అప్పుడే గ్రామాలలో నెలకొన్న సమస్యలపై ద ృష్టి సారించి పరిష్కారానికి అడుగులు ముందుకు వేస్తున్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి దాదాపు రెండు సంవత్సరాల తర్వాత ఎన్నికలు జరగడంతో గ్రామాల్లో సమస్యలు పేరుకుపోయాయి. కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామ సర్పంచ్ గ్రామంలోని ఒకటో వార్డులో నీటి సరఫరాకు గేటు వాల్వ సమస్య ఏర్పడడంతో నూతన గేట్ వాల్వను బిగించారు. అదేవిధంగా వాటర్ ట్యాంక్ నుండి నీరు ఓవర్ ఫ్లో కాకుండా చర్యలు తీసుకున్నారు. కోనాయపల్లి గ్రామ సర్పంచ్ ధనలక్ష్మిరామక ృష? గ్రామంలో ఇంటి ఇంటికి వెళ్ళి నీటి సమస్యను అడిగి తెలుసుకున్నారు. సమస్యలుంటే తన ద ృష్టికి తీసుకువస్తే సత్వర పరిష్కారానికి క ృషి చేస్తానన్నారు. అదేవిధంగా కాకునూరు గ్రామంలోని ఏడవ వార్డులో నీటి పైప్ లైన్ లీకేజి ఏర్పడడంతో నూతన పైప్ తెప్పించి గ్రామ సర్పంచ్ బుడ్డోల్ల రాజు,వార్డు సభ్యుడు సీమల శ్రీనివాస్ లు సమస్య పరిష్కారానికి నడుం బిగించారు. అంతేకాకుండా పలు గ్రామాల సర్పంచులు కూడా గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతుండడంతో ఆయా గ్రామాల ప్రజలు అలా గెలిచారు.ఇలా సమస్యలపై ద ృష్టి సారించారని అనుకుంటున్నారు.

## నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలి





**కేశంపేట ప్రతినిధి నేటి శుభోదయ: కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం మేకలు, గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని పశువుల పెంపకం దారులు సద్వినియోగం చేసుకొవాలని పశువైద్య ఆధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, బండ మల్లేష్ యాదవ్, కీర్తన మహేష్, యాదమ్మ ,జంగయ్య, గ్రామస్తులు బుర్రి మల్లేష్ గౌడ్, రమేష్ యాదవ్, వరుణ్ గౌడ్, డాక్టర్స్ రాజు ,రామస్వామి, గోపాలమిత్ర సాబీర్ పాల్గొన్నారు**

# క్రీడాకారులకు కూటమి ప్రభుత్వ ప్రోత్సాహం

**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**ఎన్టీఆర్ స్టేడియంలో విజయవంతంగా ముగిసిన...**

**రాష్ట్రస్థాయి సీనియర్ ఖో ఖో పోటీలు**

**హెూరా హెూరీగా జరిగిన ఫైనల్స్ ను.... ఆసక్తిగా తిలకించిన ఎమ్మెల్యే రాము, కూటమి నాయకులు**

**మహిళలు, పురుషుల విభాగాల్లో విజేతలగా నిలిచిన ప్రకాశం జిల్లా జట్లు**

**ఇదే సూర్తితో గుడివాడలో జరిగే జాతీయస్థాయి కబాడీ పోటీలను విజయవంతం చేస్తాం: ఎమ్మెల్యే రాము**



గుడివాడ, డిసెంబర్ 26 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ) : క్రీడాకారులకు ఏ ప్రభుత్వంలో లేని విధంగా కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





అన్నారు. ముఖ్యంగా గ్రామీణ క్రీడల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఆయన చెప్పారు. ఏపీ ఖో ఖో ఫెడరేషన్ ఆధ్వర్యంలో గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో మహిళలు పురుషుల విభాగంలో గత మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి సీనియర్ ఖో ఖో పోటీలు శుక్రవారం విజయవంతంగా ముగిశాయి. హెూరా హెూరీగా జరిగిన ఫైనల్స్ పోటీల్లో మహిళలు, పురుషులు ఇరు విభాగాల్లో ప్రకాశం జిల్లా జట్లు విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచాయి. ఫైనల్ పోటీలను ఎమ్మెల్యే రాము మరియు కూటమి నాయకులు ఆసక్తిగా తిలకించారు. పురుషుల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన ప్రకాశం, ద్వితీయ త ృతీయ స్థానాల్లో నిలిచిన విజయనగరం, విశాఖపట్నం జట్లకు... మరియు మహిళల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన ప్రకాశం, ద్వితీయ త ృతీయ స్థానాల్లో నిలిచిన క ృష?, చిత్తూరు జిల్లాలో జట్లకు ఎమ్మెల్యే రాము కూటమి నాయకులు బహుమతులను అందించారు.ఈ సందరరేగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ మూడు రోజులపాటు ఉత్సాహభరిత వాతావరణంలో రాష్ట్రస్థాయి పోటీలు విజయవంతంగా ముగియడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు.జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాష్ట్ర క్రీడాకారులు ప్రతిభ చూపాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ఇదే స్పూర్తితో జనవరి 19 నుండి 23 వరకు గుడివాడలో నిర్వహించే అండర్ - 14 జాతీయ స్థాయి బాలికల కబడ్డీ పోటీలను విజయవంతం చేస్తామన్నారు. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించేలా, కూటమి ప్రభుత్వం క్రీడాకారులకు 3శాతం రిజర్వేషన్ కల్పించిందన్నారు. డీఎస్సీ లేకుండా నేరుగా టీచర్ పోస్టులు ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వం బకాయిపెట్టిన దాదాపు రూ. 4.9 కోట్ల క్రీడా ప్రోత్సాహకాలను విడుదల చేసి 43 మంది అంతర్జాతీయ క్రీడాకారులకు లబ్ధి చేకూర్చిందన్నారు. దీంతోపాటు క్రీడల అభివ ృద్ధికి మౌలిక సదుపాయాలు, గ్రామీణ క్రీడాకారులను గుర్తించే వ్యవస్థలపై ద ృష్టి పెడుతోందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులను అనేక విధాలుగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం ఆధ్వర్యంలో క్రీడల అభ్యున్నతికి, క్రీడాకారులను ప్రోత్సహించేల అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇన్ఛార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, కోకో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మడకా ప్రసాద్,ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగ ప్రసాద్,సభ్యులు లక్ష్మి క ృష? వరప్రసాద్, లంక దాసరిప్రసాదరావు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు , మజ్జాడ నాగరాజు, గోకవరపు సునీల్, లింగం ప్రసాద్, కలనేరుసు చింతయ్య, వసంతవాడ దుర్గారావు, గుడివాడ జోన్స్, కంచర్ల సుధాకర్,నిమ్మగడ్డ సత్యసాయి, గోవాద శివ, అట్లూరి స్వరూప్, వివిధ జిల్లాలకు చెందిన క్రీడాకారులు, కోచ్ లు, ఫెడరేషన్ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



## వికారాబాద్ పట్టణంలో సీపీఐ పార్టీ 100 సంవత్సరాల ఆవిర్బావ దినోత్సవం సందర్బంగా పార్టీ జెండా ఎగుర వేసిన జిల్లా కార్యదర్శి విజయ లక్ష్మీ పండిట్

నేటి శుభోదయ వికారాబాద్ 26 డిసెంబర్ : వికారాబాద్ జిల్లా కేంద్రంలో సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ఆవిరావ దినోత్సవాన్ని పార్టీ జెండాను, ఎన్టీఆర్ చౌరస్తా వద్ద జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ ఎగురవేశారు. ఈ సందరరేగా ఆమె పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. 100 సంవత్సరాల పార్టీ పూర్తి చేసుకున్న సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ పార్టీ ఎం ఎన్ రాయ్ (బ ృందం),ఎస్ వి డాంగే, ముజఫర్ ఆహమద్ సింగార వేలు చట్టియార్, షౌకత్ ఉస్మాని ల నాయకత్వంలో కాన్పూర్లో డిసెంబర్ 26వ తేదీ 1925లో ఆవిరవించింది. స్వాతంత్ర పోరాటంలో పార్టీ ప్రజా సంఘమైన ఏఐటియుసి, ఏ ఐ కే ఎస్, ముఖ్య పాత్ర పోషించాయి. ఎన్నో త్యాగాలు , బలిదానాలు. ఈ పార్టీ చరిత్ర. పేదల కోసం, విద్యార్థుల కోసం, రైతు, రైతు కూలీ, మహిళా, కార్మిక , సంఘటిత, ఆ సంఘటిత రంగాల్లో పనిచేసే వారికోసం ఈ పార్టీ దాని ప్రజాసంఘాల ఉద్యమ చరిత్ర, పాత్ర కీలకమైనది. ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు త్యాగాల అనుభవాలు భావితరాలకు స్పూర్తిదాయకం అని అన్నారు. ఆనాడు ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కొరకు 1956లో ఈ పార్టీ పోషించిన పాత్ర కీలకం. తెలంగాణ రాష్ట్రం రైతాంగ సాయుధ పోరాట చరిత్ర, నిజాం, రాచరిక పాలనను ఈ గడ్డ నుండి తరిమికొట్టి 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి 4000 మంది ప్రాణాల రక్త తర్పణం చేశారు. వేల సంఖ్యలో ఊర్లను దొరల దాస్టికాల నుండి విముక్తి చేసిన ఘన చరిత్ర ఈ పార్టీ ఆనాటి నాయకులు రావి నారాయణరెడ్డి, మక్దూమ్ మొయుదీన్, బద్దం ఎల్లారెడ్డి ఆరుట్ల కమలాదేవి, రామచంద్రారెడ్డి, ధర్మబిక్షం చంద్ర రాజేశ్వరరావు లాంటి నాయకత్వానిది. వారి వారసులం మనమని గర్వపడాలని అన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఆనాడు నాటి ప్రభుత్వం ప్రజలపై ఆర్థిక భారాన్ని మోస్తే... విద్యుత్ సంస్కరణ వ్యతిరేక ఉద్యమం ఆగస్టు 28 2000 సంవత్సరంలో హైదరాబాదులోని బషీర్బాగ్ వద్ద ఆ ఉద్యమంలో50,000 మంది పాల్గొన్నారు. రక్తాన్ని చిందించారు. చాలామంది చనిపోయారని అన్నారు.ఆ విధంగా ఎన్నో పోరాటాలు. 1977లోనే శాస్త్రీయ విద్యా విధానం ఉండాలని, నిరుద్యోగ సమస్య వ్యతిరేక ఉద్యమం, ర్యాలీ గొప్ప సభ నిర్వహించిన చరిత్ర ఏఐఎస్ఎఫ్ , ఏఐవైఎఫ్ దనీ ఆమె



అన్నారు. మహిళల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు నిర్మించి పోరాడిన చరిత్ర నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ వుమెన్ ది. నేటికీ మహిళకు చట్టసభల్లో రిజర్వేషన్ కావాలని పోరాటాలు కొనసాగుతూనే ఉన్నాయి. వికారాబాద్ ప్రాంతంలో ఏఆర్ దేవరాజ్, దశరథ్ రెడ్డి, లాంటి నాయకులు ...సమస్యలపై వారి పోరాట పటిమ మనందరికీ సూర్తిదాయకం అని అన్నారు. ఈ ప్రాంతంలో జనార్దన్ రెడ్డి గారి నాయకత్వంలో ఎన్నో పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించామని. ఈ సందరరేగా గుర్తు చేశారు. అవసరమున్న ప్రతి ఒక్కరికి..పిద ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలందించారని అన్నారు. కమ్యూనిస్టులుగా నేటి పరిస్థితుల్లో ఈ దేశ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, కాపాడుకునే బాధ్యత మనందరి పై పెరిగింది. ఒకవైపు ప్రజలను మతం మత్తులో నిండా ముంచి మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పోరేటికరణ చేస్తున్న తరుణంలో దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునే బాధ్యత అందరం తీసుకోవాలని. దేశంలోనే కొద్ది మందిని వారి ఆర్థిక స్థితిగతులను చూపి దేశం అభివ ృద్ధి చెందుతుందని, వెలిగి పోతుందని, చెప్పు, మోసం తో, అబద్ధాలతో అందలం ఎక్కి, నిరుపేద, మధ్యతరగతి ప్రజల స్థితిగతులను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా, విద్యా, వైద్యాన్ని అభివ ృద్ధి ప ర్చకుండా, నిరుద్యోగ సమస్య తీర్చకుండా, ప్రజల జీవన ప్రమాణాలు పెంచకుండా ఏ దేశం కూడా అభివ ృద్ధి చెందదని అన్నారు.ఈ విషయాలపై ప్రజలు అవగాహన చేసుకో నంతకాలం ఇంకా కూడా ఆర్థిక పరిస్థితులు రోజు రోజుకు దిగజారుతాయని అన్నారు. కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు గ మార్చడం ద్వారా ఉద్యోగాలు చేస్తున్న వారికి ఉద్యోగ భద్రత లేకుండా అయిందని అన్నారు. అన్ని రంగాల ప్రజలు ఒక శక్తిగా సంఘటిత మైతే కానీ పరిస్థితులు మారవని, దానికై ఈ జెండా సాక్షిగా పునరంకితమవుతూ నిరంతరం ప్రజల కోసం అంకితం అవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత సీనియర్ నాయకులు యేసు రత్నం గారికి, రావూఫ్ గారిని శాలువా పూలమాల రెడ్ సెల్యూట్ తోసత్కరించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాల్ రెడ్డి, అనంతయ్య, పీర్ మహమ్మద్, అబ్దుల్లా, వెంకటేష్, సురేష్, ( నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ వుమెన్) నాయకులు జగదాంబ, విమలమ్మ, యువజన నాయకులు ఖాదర్, హనుమంతు, బీరయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల ముఖ్యమంత్రికి అవగాహన లేదు : వంటేరు ప్రతాప్ రెడ్డి

**ముఖ్యమంత్రి స్థాయిని మరిచిపోయి గల్లీ లీడర్ లాగా వ్యవహరిస్తున్న తెలంగాణ సీఎం**

**యూరియా సరఫరాకు ఆప్ అవసరం లేదు.**

గజ్వేల్ నియోజకవర్గం, 26 డిసెంబరు 2025 (నేటి శుభోదయ): సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంలోని గౌరారం గ్రామ సర్పంచ్ కనకరాజు వర్గల్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా ఎన్నికైన సందరరేగా కొంపల్లిలోని వంటేరు ప్రతాప్ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసారు, వర్గల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఎన్నికైన కనకరాజును, పాలకవర్గాన్ని అభినందిస్తూ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఈ సందరరేగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్కు గురై తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కెసిఆర్ పై రేవంత్ రెడ్డి మాట్లాడిన భాషను యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలు చేకూరుతున్నారని అన్నారు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి స్థాయిని మరిచిపోయి గల్లీ లీడర్ లాగా





వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. కెసిఆర్ రైతులను రాజు చేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి రైతులను బిచ్చగాళ్లు చేసే విధంగా పరిపాలన నిర?యాలు ఉన్నాయని, ఇప్పటివరకు రైతులకు రైతుబంధు ఈ దఫా ఇవ్వలేదని మండిపడ్డారు. యూరియా, సబ్సిడీ విత్తనాల సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయ్యారని పేర్కొన్నారు. యూరియా సరఫరాకు ఆప్ తీసుకోవడం చాలా దారుణమని చాలా మంది రైతులకు స్మార్ట్ ఫోన్లు ఉండవని యాప్ ఎలా ఉపయోగించాలో వారికి తెలియదని రైతుల పట్ల అవగాహన లేకుండా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరు చాలా దారుణమని మండిపడ్డారు. గెలుపొందిన సర్పంచులు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివ ృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్గల్ మండలం వైస్ ఎంపీపీల మాజీ ప్రెసిడెంట్ కడపల బాల్రెడ్డి,మాజీ సర్పంచ్ మధుసూదహన్ రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి లక్ష్మారెడ్డి కొండల్ రెడ్డి, విష? వర్ధన్ రెడ్డి,వార్డు మెంబర్లు %వీ%అశోక్, %ణ%అశోక్, రజిత, బాలమని, కరుణాకర్ గౌడ్, యాదగిరి, శేఖర్, నరేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్, చంద్రంగౌడ్, అశోక్, పర్వతాలు, మైపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రాజు గౌడ్, భాస్కర్ గౌడ్, వీరేశం, రామచంద్రం, లక్ష్మారెడ్డి, రామక ృష?, కనకయ్య, కనకరాజు, భాస్కర్, వెంకట్ గౌడ్, మనోహర్ గౌడ్, నవీన్ రెడ్డి, నవీన్ గౌడ్, రామ్ రెడ్డి, యశ్వంత్, సాయి, గణేష్, రవీందర్ రెడ్డి, చందురెడ్డి, నందురెడ్డి, వంశీ, బన్ని, అజయ్, హుస్సేన్, ప్రశాంత్ గౌడ్, బాలు, బాలక ృషా?రెడ్డి, చైతుగౌడ్, పల్లకిష్టయ్య, లక్ష్మణ్, శ్రీను, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మకూరులో నారా భువనేశ్వరికి స్వాగతం పలికిన నాయకులు





మచిలీపట్నం, డిసెంబర్ 26 (అజయ్ నారగాని - నేటి శుభోదయ ): పామర్రు మండలం నిమ్మకూరు గ్రామానికి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి కి పలువురు నాయకులు స్వాగతం పలికారు. రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాలు నిమ్మకూరులో స్వాగతం పలికారు.

## సొంతనిదులతో అభివృద్ధి పనులు ప్రారంభం.!

**బచ్చోడులో ఇచ్చిన మాటకు కట్టుబడి 7,9 వార్డులలో అభివృద్ధి.!**

**పదవులు ముఖ్యం కాదు గ్రామ అభివృద్ధి ప్రధానం.!**

**బిఆర్ఎస్ నాయకులు బచ్చోడు ఏడవ వార్డు మెంబర్లు గుజ్జ రామకృష్ణ,సందు రాజు**






తిరుమలాయపాలెం డిసెంబర్ 26 (నేటి శుభోదయ): తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామాల్లో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తమ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం గుజ్జ రామకృష్ణ,సందు రాజు 7,9 వార్డులలో అభివృద్ధి పనులకు శ్రీకరం చుట్టారు. బచ్చోడు గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరఫున 7వ వార్డులో గుజ్జ రామకృష్ణ, 9వ వార్డులో సందు రాజు పోటీ చేసి బారి మెజార్టీతో విజయం సాధించగా, తమ వార్డులో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం తమ వార్డులను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని హామీ ఇవ్వటంతో గెలుపొందిన వెంటనే 7,9 వార్డులలో గ్రావెల్ తో గుంటలను పూడ్చి వార్డుల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. దీంతో వార్డులో ఉన్న ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ నాయకులు రామకృష్ణ,రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు 7,9 వార్డుల ప్రజలకు రుణపడి ఉంటానన్నారు.వార్డుల అభివృద్ధికి ప్రజల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో గ్రామ పంచాయతీని కైవసం చేసుకొని గ్రామ అభివృద్ధి కూడా పాటుపడతామని ఆశాభవం వ్యక్తం చేశారు. కొందరు స్వార్థపరుల వల్ల గ్రామపంచాయతీ స్వల్ప ఓట్ల తో పరాజయం చెందామని ఆయన బచ్చోడు ప్రజలు ఎంతో చైతన్యంతో ఆలోచించి గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ ఓట్లను వినియోగించుకున్నారని స్వల్ప మెజార్టీతో సర్పంచ్ అభ్యర్థిని కోల్పోయామని ఆయన అన్నారు. ఏదైతేనే బచ్చోడులో దొరల తొత్తులకు తగిన బుద్ధి చెప్పామని ఆయన వివరించారు.

## కమ్యూనిస్టు ఉద్యమాలకు వందేళ్లు

## అమరులకు నివాళి, ప్రజా హక్కుల కోసం పోరాట పిలుపు



శామీర్ పేట, డిసెంబర్ 26:(**నేటి శుభోదయ**): భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ప్రజా ఉద్యమాలకు వందేళ్లు పూర్తైన సందర్భంగా శుక్రవారం శామీర్పేట మండల కేంద్రంలోని పెద్దమ్మ కాలనీ ధర్మబిక్షం భవన్ వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా ఉద్యమాల్లో ప్రాణాలు అర్పించిన అమరులను స్మరించుకొని ఉద్యమాభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, గత వందేళ్లుగా కార్మికులు, కర్షకులు, అసంఘటిత రంగ కార్మికుల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం కమ్యూనిస్టు పార్టీ నిరంతర పోరాటాలు చేస్తోందని పేర్కొన్నారు. సహజ వనరుల దోపిడి, ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారాలు, పెట్టుబడిదారీ విధానాల వల్ల సామాన్యుల హక్కులు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలు, మధ్యతరగతి ప్రజలు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 26ఎస్ ఎమ్ పి టి 2 సి పి ఐ జెండా ఎగురావేస్తున్న నాయకులు

## 300వ డివిజన్ పేరు 'తుంకుంట'గానే కొనసాగాలి

**- పార్టీలకతీతంగా ఏకగ్రీవ తీర్మానం**



శామీర్‌పేట, డిసెంబర్ 26:(**నేటి శుభోదయ**): జీహెచ్ఎంసీలో విలీనమైన మల్కాజిగిరి జోన్ కీసర సర్కిల్ పరిధిలోని 300వ డివిజన్ పేరు 'తుంకుంట'గానే యథాతథంగా కొనసాగించాలని తుంకుంట నాయకులు, ప్రజలు, యువకులు పార్టీలకతీతంగా ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయాలని శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా తుంకుంట మున్సిపాలిటీగా కొనసాగిందని, డిలిమిటేషన్ ప్రక్రియలో అదే పేరుతో 300వ డివిజన్‌గా ప్రకటించారని గుర్తు చేశారు. చారిత్రక నేపథ్యం, పరిపాలనా సౌకర్యాలు, జిల్లా కలెక్టరేట్ వంటి కీలక సంస్థలు తుంకుంటలోనే ఉన్నాయని, డివిజన్‌కు తుంకుంటే కేంద్ర బిందువని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో డివిజన్ పేరు మార్చడం సమంజసం కాదని స్పష్టం చేశారు. 300వ డివిజన్ పేరు తుంకుంటగానే కొనసాగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపాల్ సెక్రటరీ, ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డిలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, టి.ఆర్. రవీందర్ గౌడ్, రాజు యాదవ్, నోముల శ్రీనివాస్ రెడ్డి, మాధవ రెడ్డి, భవాని శ్రీను, మహేష్ గౌడ్ తదితరులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. 26ఎస్ ఎమ్ పి టి 1 డివిజన్ పేరును తూముకుంట గానే పరిగణించాలని తుంకుంట స్థానిక ప్రజలు ఏకగ్రీవ తీర్మానం చేసుకుంటున్న దృశ్యం

## చైనా మాంజా విక్రయాలపై కఠిన చర్యలు

**- ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్**



నేరెడ్‌మెట్, డిసెంబర్ 26:(**నేటి శుభోదయ**): నేరెడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టినట్లు ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్ తెలిపారు. చైనా మాంజా ప్రజల ప్రాణాలకు, పర్యావరణానికి తీవ్ర ప్రమాదం కలిగిస్తోందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో వినోబా నగర్‌కు చెందిన గౌలికల్ హరిలాల మౌనిక సైడ్ షాప్ నిర్వహిస్తూ అక్రమంగా చైనా మాంజా విక్రయిస్తున్నట్టు గుర్తించి, అతని వద్ద నుంచి 11 చరకాల చైనా మాంజాను స్వాధీనం చేసుకుని, వ్యాపార నియంత్రణ, పర్యావరణ చట్టాల కింద కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. అదేవిధంగా మారుతి నగర్‌కు చెందిన ఓ మైనర్ బాలుడి వద్ద నుంచి నాలుగు చరకాల చైనా మాంజాను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. చైనా మాంజా అమ్మకం, వినియోగం చట్టవిరుద్ధమని, ఇటువంటి కార్యకలాపాలపై సమాచారం అందిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ సందీప్ కుమార్ స్పష్టం చేశారు. ప్రజలు సహకరించి ప్రమాదాలను నివారించాలని కోరారు.

# పేద వర్గాల మంచి కోసం పోరాడే..
# ఆదర్శ నాయకుడు స్వర్గీయ వంగవీటి మోహన రంగా

**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**జనసేన, టిడిపి ఆధ్వర్యంలో....**

**స్వర్గీయ రంగా37వ వర్ధంతి కార్యక్రమాలు**

**రంగా విగ్రహానికి ఘన నివాళులర్పించిన**

**ఎమ్మెల్యే రాము...కూటమి నేతలు**




గుడివాడ డిసెంబర్ 26 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలబడి వారి హక్కుల కోసం నిరంతరం పోరాడిన పేదవర్గాల ఆదర్శనాయకుడు రంగా అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు.స్వర్గీయ వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి కార్యక్రమాలు జనసేన, టిడిపి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ముందుగా జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో బేతవోలు లో జరిగిన వర్ధంతి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే రాము కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగా విగ్రహానికి కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే



రాము ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జోహార్ రంగా అంటూ నాయకులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు.అనంతరం టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య ఆధ్వర్యంలో ఏజీకే స్కూల్ సెంటర్లో జరిగిన వేడుకల్లో రంగా విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాము అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహానుభావుడైన రంగ భౌతికంగా మన మధ్య లేకపోయినా.. పేదల కోసం ఆయన చేసిన మంచి, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం చేసిన పోరాటాల ద్వారా చిరస్థాయిగా నిలిచే ఉంటారని ఎమ్మెల్యే రాము అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన రంగా, కుల మత రాజకీయాలకు అతీతమైన గొప్ప నాయకుడని కొనియాడారు.ఈ సందర్భంగా పేదల కోసం రంగా చేసిన పోరాటాలను కూటమి నాయకులు స్మరించుకున్నారు. వర్ధంతి కార్యక్రమాల్లో ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూర్రగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి ,చేకూరు జగన్మోహన్రావు, బేతవోలులో జరిగిన వర్ధంతి కార్యక్రమంలోలి పోలాసి ఉమా, తిరుపతిరావు, సొంటి రామకృష?, పెన్నేరు విశ్వనాథ్, చీకటి సూర్యనారాయణ, ఉక్కుపాటి కుమార్, పల్లె



పాట రాజా, యేసు పాదం,లోయ శివాజీ, కొడాలి రామరాజు, అట్లూరి స్వరూప్,సీతయ్య, నిరసి కాశి, గోవాడ శివ,లోయ విజయ్, గుడివాడ జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు సాయన రాజేష్, వేమూరు శ్రీనాథ్, బుడమ వీర్రాజు, బోయిన శ్రీనివాస్ మూర్తి, శేషం మురళి, తిరపతి, బోయిన చంటి, షేక్ నాగుల్ భాష, సుధా బత్తుల వెంకటేష్, సాయి,శనక్కాయల జనార్దన్ రావు, వెంకటేష్,బాను, సుంకర వెంకట్, ఎర్రపోతూ సుబ్బారావు, కనకదుర్గ, సౌమ్య, శిరీష, కల్పన.%శ్రీ%ఏ జి కే స్కూల్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో, పంద్రాజు సాంబయ్య,సందు పవన్,



వాసే మురళి, లింగం ప్రసాద్, గుడివాడ జోన్స్, గోకవరపు సునీల్, పోలాసి ఉమా, పట్టపు చిన్న, యార్లగడ్డ సుధారాణి, తులసి రాణి, మజ్జడ నాగరాజు, దేవాది నాగేశ్వరరావు,రమేష్ చౌదరి, కంచర్ల సుధాకర్, గొర్ల పాండురంగారావు, ఆలీ, భాష, కుమార్, కోనా కేశవ, శేఖర్, మురుగేష్, రాజేష్, రెడ్డి షణ్ముఖ, ప్రభాకర్, గోకర కొండ బలరాం, మోహన్, వేమూరు శ్రీనాథ్, కోడూరి ప్రభు, ఏసుపోగు, రంగా రాధా మిత్రమండలి సభ్యుల గిరి, సాయన నాని, బాబి, ప్రసాద్,పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. సందు పవన్ ఆధ్వర్యంలో ఆయన పార్టీ కార్యాలయంలో రంగా వర్ధంతి ఘనంగా నిర్వహించారు. వై. సి. పి. ఆధ్వర్యంలో వి. ఎం. రంగా వర్ధంతి కొడాలి నాని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో గొర్ల శ్రీను, పాలేటి చంటి,ఎం. వి. నారాయణరెడ్డి, పురుషోత్తం,పలువురు నాయకులు పాల్గొన్నారు

## ఖమ్మం ఉమ్మడి జిల్లాలో ఫైనాన్స్ వ్యాపారుల "నయా" దందా

**మనీ నుంచి "ద్విచక్ర" వాహనాల పై కూడా ఫైనాన్స్ వ్యాపారులదే హవా**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ఉమ్మడి జిల్లాలో వడ్డీ వ్యాపారం తో పాటు ద్విచక్ర వాహనాల పై కూడా ఫైనాన్స్ వ్యాపారులదే హవా కొనసాగుతోంది. ఈ వ్యాపారం పేరుతో ఖమ్మం ఉమ్మడి జిల్లాలో అనేక మంది కోట్ల రూపాయల మేర ఆస్తులు, అంతస్తులు కూడా బెట్టిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వస్తుంది. వీరు అంతా కూడా బెట్టిన వారిలో అత్యాస చావలేదు. కూడిన కొద్ది కుండలు అమ్మేసిన సామెత గుర్తుకు వస్తుంది. ఆస్తులు రిజిష్టర్ చేసుకుని అప్పులు, అప్పు తీర్చిన తరువాత ఆస్తులు తిరిగి ఇచ్చేటట్లు ఒప్పందాలు చేసుకోవడం షరా మామూలే కదా అనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. మరోవైపు అప్పు తీరిన తరువాత చెక్కులు దెగ్గర ఉంచుకుని ఆ వడ్డీ వ్యాపారులే బ్లాక్ మెయిల్ చేయడం వారికి వెన్నతో పెట్టిన విద్య అని చెప్పక తప్పదు. ఇలా వారంతా అడ్డ దారిలో కోట్ల రూపాయలతో పాటుగా స్థిర ఆస్తులు కూడా బెట్టిన వారిలో అనేక మంది ఉన్నారు. వీరి చిట్టా విప్పేందుకు అంతా సిద్ధం అవుతోంది. కానీ అప్పు తీరిన తరువాత కూడా ఆస్తులు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్న కొంతమంది ఫైనాన్సీయర్లు బండారం బట్టబయలు చేసేందుకు సిద్ధంగా ఉంది. తాజాగా ఓ కుటుంబానికి చెందిన పద్నాలుగు కోట్ల రూపాయల విలువచేసే భూమిని తాకట్టు పెట్టుకున్న ఫైనాన్షియర్ బ్లాక్ మెయిల్ వ్యవహారం చూస్తుంటే ఫైనాన్స్ వ్యాపారులదే హవా నడుస్తోంది అనక తప్పదు. ఇటీవల కాలంలో పూర్తి అప్పు తీర్చినప్పటికీ తిరిగి ఆస్తులు అప్ప జెప్పకుండా బాధితులను బెదిరిస్తున్న ఫైనాన్షియర్ గుట్టు చప్పుడు కాకుండా తాను రౌడీ గ్యాంగ్ తో బెదిరింపులకు పాల్పడటం జరిగింది. బడా రాజకీయ నాయకులు,కాంట్రాక్టర్ల అండతో పెట్రేగి పోతున్న ఫైనాన్షియర్ చిట్టా విప్పేందుకు అంతా సిద్ధం అవుతోంది.

మీ దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ

బాధితులపై దాడికి యత్నించిన సంఘటన చోటు చేసుకుంది.

గతంలో కూడా అప్పు చెల్లించలేని వారిపట్ల అనుచితంగా ప్రవర్తిస్తూ,భార్యల మెడలో తాలిబోట్లు లాక్కున్నట్లు సదరు ఫైనాన్షియర్ పై ఆరోపణలు సైతం ఉన్నాయి. ఈ విషయం మీద పోలీసు కమిషనర్ కు పిర్యాదు చేసేందుకు సిద్ధంగా ఉంది. ఇప్పటివరకు స్పందించని పోలీసుల తీరుపై కూడా పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖమ్మం నగరంలో ఇన్ని ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న ఫైనాన్షియర్ ను అడ్డంగా కాపాడుతున్న రాజకీయ నాయకులు,కాంట్రాక్టర్లు తీరు పట్ల సర్వత్రా చర్చనీయాంశం అయ్యింది. సదరు ఫైనాన్షియర్ ఆగడాల మీద ఉక్కు పాదం మోపి ఎందరో బాధితులకు న్యాయం చేసిన అప్పటి జిల్లా ఎస్పీ ఏ వి రంగనాథ్ ను ఇప్పటికీ గుర్తు చేసుకోవడం జరుగుతుంది. ఈ ఫైనాన్షియర్ పై అక్రమ దందాలపై విచారణ జరిపితే వేలాదిమంది బాధితులు బయటకు వచ్చే అవకాశం ఉంది . త్వరలో మరికొంత మంది బాధితులు పోలీసు కమిషనర్ ను కలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని అవసరం ఎంతైనా ఉంది మరి.

## లోక కల్యాణార్థం ఆయుత చండీయాగం

**పాల్గొన్న టీజేయు రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాదరావు**



**మెదక్ జిల్లా, డిసెంబర్ 26, 2025 (నేటి శుభోదయ):** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలోని శ్రీ లలితా పరమేశ్వరి దేవి ఆలయంలో శ్రీ సోమయాజులు రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ రుద్ర స్వాహకార పూర్వక ఆయుత చండీయాగ మహోత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాదరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజమౌళి గౌడ్, మేడ్చల్ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కప్పర ప్రసాద రావు మాట్లాడుతూ, చండీ యాగం వంటి మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సదావేన, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ప్రజల శ్రేయస్సు, రాష్ట్ర అభివృద్ధి కోసం యాగంలో సంకల్పం తీసుకున్నట్లు పేర్కొన్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన లక్ష్మీ గణపతి హోమం, రుద్ర హోమం, చండీ హవనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. యాగ శాల అంతటా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని యాగ మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

## ఎన్నో అవార్డులను సాధించిన
## సింగరేణి కాలరీస్ కంపెనీ సింగరేణి అవార్డులగని

ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: దక్షిణ భారత దేశంలో ఏకైక బొగ్గు గనుల సంస్థగా ప్రగతి పథంలో పయనిస్తున్న సింగరేణి కాలరీస్ కంపెనీ సమర్థవంతమైన పరిపాలనతోను, విశేషమైన ప్రతిభతోను గతంలో ఎన్నో అవార్డులను సాధించడం విశేషమని సీనియర్ జర్నలిస్ట్ ఎస్. వి. సూర్యనారాయణ తెలిపారు. సింగరేణి సాధించిన అవార్డుల వివరాలను సూర్యనారాయణ " నేటి శుభోదయ " కు తెలియజేశారు. సింగరేణి కాంగ్రెస్ కంపెనీ 2001-02లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నుంచి బెస్ట్ మేనేజ్మెంట్ అవార్డును పొందింది. 2002 -03 సంవత్సరానికి ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ నుంచి బెస్ట్ ఓవరాల్ పెరార్మేన్స్ అవార్డును, 2003 -04 సంవత్సరానికి బెస్ట్ వర్కర్స్ వెలేరే ఆక్టివిటీ అవార్డును సాధించింది.2004లో భారత ప్రభుత్వ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైండ్ సేఫ్టీ ప్రకటించిన 14 నేషనల్ సేఫ్టీ అవార్డులలో మూడు అవార్డులను సాధించడం విశేషం. భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ నుంచి నేషనల్ ఫ్లైయాష్ యుటిలైజేషన్ అవార్డు( 2005) ను న్యూఢిల్లీలోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ నుంచి గోల్డెన్ ఎన్విరాన్మెంట్ మేనేజ్మెంట్ అవార్డును (2005 )సాధించింది. హైదరాబాద్ లోని పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా నుంచి 'శ్రామికబంధు' అను టెలిఫిల్మ్ కు రెండవ ఉత్తమ కార్పొరేట్ ఫిల్మ్ అవార్డును (2005) పొందింది. 2005-06 లో గ్రీన్ టెక్ ఫౌండేషన్ నుంచి ఎన్విరాన్మెంట్ ఎక్సలెన్స్ అవార్డును,న్యూఢిల్లీలోని సొసైటీ ఫర్ రీసెర్చ్ అండ్ ఇనిషియేటివ్స్ ఫర్ సస్టైనబుల్ టెక్నాలజీస్ అండ్ ఇన్స్టిట్యూట్ నుంచి ఎన్విరాన్మెంట్ ఎక్సలెన్స్ అవార్డును పొందటమే కాకుండా 2007 జూన్ 5వ తేదీన,ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భ గా ఇందిరాగాంధీ వృక్షమిత్ర అవార్డును అందుకుంది.సింగరేణి కాలరీస్ కంపెనీ గోల్డెన్ పీకాక్ ఇన్నోవేటివ్ ప్రోడక్ట్స్ సర్వీస్ అవార్డు (2005)ను,ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా నుంచి నేషనల్ అవార్డు ఫర్ ఎక్సలెన్స్ ఇన్ కాస్ట్ మేనేజ్మెంట్ (2016 )ను ఆసియా పసిఫిక్ ఎంటర్ ప్రేన్యూర్షిప్ అవార్డు( 2018 )ను సాధించింది. సింగరేణి కాలరీస్ కంపెనీ భవిష్యత్తులో ఎన్నో అదుతేమైన విజయాలను సాధించాలని సీనియర్ జర్నలిస్ట్ సూర్యనారాయణ ఆకాంక్షించారు.

## సుద్దులం గ్రామ నూతన వార్డ్ మెంబర్లకు సన్మానం

### ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలి

### రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 26 నేటి శుభోదయ: నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సుద్దులం గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన వార్డ్ మెంబర్లను రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డిచ్‌పల్లి మండలం సుద్దులం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు సురేందర్ రెడ్డి ఎమ్మెల్యే భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.అనంతరం గెలుపొందిన వార్డ్ మెంబర్లకు ఎమ్మెల్యే స్వయంగా శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ.. గెలుపొందిన వార్డ్ మెంబర్లు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయాలని,రానున్న ఎంపీటీసీ,జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని,మరో ఐదేళ్లు అధికారంలో ఉండేలా ప్రతి కార్యకర్త కష్టపడాలని అన్నారు.ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులు నిరాశ చెందకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు.ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని,ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల ఆదరణ పొందిందని తెలిపారు.ప్రజలు కాంగ్రెస్ వైపే చూస్తున్నారని పేర్కొంటూ,రానున్న ఎంపీటీసీ,జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమం లో సుద్దులం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నర్సాగౌడ్,బాలకృష్ణ,అనిల్,ఉప సర్పంచ్ నరేష్,వార్డ్ మెంబర్ లు దొడ లక్ష్మి,లక్కం మనోజ్ రెడ్డి,హారిక,సంతోష్ రెడ్డి,భూషణ్ రెడ్డి,వాల్గొట్ లక్ష్మి తదితరులు ఉన్నారు.

## నిరాధార వార్తలు రాయవద్దు

### విచారణ చేపట్టి వాస్తవాలు రాయండి

### సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు వ్యాప్తి చేయకండి...

### జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్...



ఉమ్మడి జిల్లా బ్యూరో (డిసెంబర్ 26) నేటి శుభోదయ: వార్తపై నిరాధార వార్తలను సోషల్ మీడియాలో వ్యాప్తి చేయకండ పూర్తిస్థాయిలో విచారించి వార్తలు రాయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు.జిల్లాలోని తెలకపల్లి మండలంలోని రాకొండ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన విద్యార్థినులు గురువారం ఉదయం బోండాలు తిని, అందులో ముగ్గురు విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని సోషల్ మీడియా దిన పత్రికలో వచ్చిన వార్తపై శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పందించారు.జిల్లా అధికారులను కేజీబీవీని సందర్శించి సమగ్ర నివేదికను తెప్పించి పరిశీలించారు. ఈనెల 25వ తేదీ గురువారం ఉదయం సుమారు 6:25 గంటల సమయంలో తొమ్మిదో తరగతి చదువుతున్న భాను అనే బాలికకు అకస్మాత్తుగా తీవ్ర శ్వాసకోశ సమస్య ఏర్పడింది. పరిస్థితి అత్యవసరంగా ఉండటంతో వెంటనే అదే గ్రామానికి చెందిన బాలిక మామగారికి సమాచారం అందించి, తెల్కపల్లి లోని ఓ ప్రైవేట్ క్లినిక్‌కు తరలించారు. అక్కడ వైద్యులు బాలికను పరిశీలించి తగిన చికిత్స అందించడంతో ఆరోగ్య పరిస్థితి కొంత మేర మెరుగుపడింది. అనంతరం బాలికను ఇంటికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. అయితే అదే రోజు మధ్యాహ్నం తరువాత బాలికకు మళ్లీ అస్వస్థత కనిపించగా, సాయంత్రం నుంచి రాత్రి వరకు పరిస్థితిని



గమనించారు. రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో మళ్లీ శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది ఏర్పడటంతో వెంటనే జిల్లాలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి ఇది గ్యాస్ట్రిక్‌కు సంబంధించిన సమస్యగా నిర్ధారించి తగిన చికిత్స అందించారు.చికిత్స అనంతరం బాలిక ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మెరుగుపడినట్లు నిర్ధారించిన వైద్యులు ఆమెను డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపించారు. ప్రస్తుతం ఆ బాలిక ఇంటివద్ద పూర్తిగా ఆరోగ్యంగా ఉండి, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. బాలికకు అవసరమైన మెరుగైన వైద్య సేవలు అందేలా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి (డీఎంహెచ్‌ఓ)ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సంఘటనకు సంబంధించి ఎలాంటి అపోహలు లేదా సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని జిల్లా కలెక్టర్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. అలాగే విద్యార్థులకు సంబంధించిన వార్తలను మీడియా ప్రతినిధులు పూర్తిగా నిర్ధారించుకున్న తరువాతే ప్రచురించాలని, లేదా ఈ విషయంలో తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు.

## షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఆకృతి డెంటల్ హాస్పిటల్ న్యూ బ్రాంచని ఘన ప్రారంభోత్సవం చేసిన

### షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### పేదలకు అందుబాటు ధరల్లో అత్యాధునిక దంత వైద్య సేవలు అందించడం అభినందనీయం. ఎమ్మెల్యే

### జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్



షాద్నగర్ నియోజకవర్గ నేటి శుభోదయం ప్రతినిధి డిసెంబర్ 26: షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని ఆకృతి డెంటల్ హాస్పిటల్ నూతన బ్రాంచ్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగాల సంస్థల చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శనివారం జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు, వైద్యులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్థానికులు హాజరై ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ గత 11 ఏళ్లుగా డెంటల్ వైద్యురాలు డాక్టర్ భాగ్యశ్రీ ప్రజలకు అందిస్తున్న విశ్వసనీయ సేవలు అభినందనీయమని ప్రశంసించారు. పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రజల ఆదరణను మరింతగా పెంచుకోవాలని సూచించారు. ప్రజలకు ఉత్తమ సేవలే నిజమైన గుర్తింపునిస్తాయని, ఆ నమ్మకాన్ని రెట్టింపు చేసుకునేలా ముందుకెళ్లాలని ఆకృతి డెంటల్ హాస్పిటల్ యాజమాన్యానికి సూచించారు.పేదలకు అందుబాటు ధరల్లో అత్యాధునిక దంత వైద్య సేవలు అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే శంకర్ ప్రశంసించారు. అనంతరం డాక్టర్ భాగ్యశ్రీ మాట్లాడుతూ 2014 నుంచే షాద్‌నగర్ పట్టణ కేంద్రంలో బ్రాంచ్-1 ద్వారా నాణ్యమైన దంత వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సేవలను మరింత విస్తృతంగా అందించాలనే లక్ష్యంతోనే ఆకృతి డెంటల్ హాస్పిటల్ న్యూ బ్రాంచ్‌ను ప్రారంభించినట్లు వివరించారు. అనుభవజ్ఞులైన సీనియర్ డెంటల్ వైద్యుల పర్యవేక్షణలో, అత్యాధునిక సాంకేతిక పరికరాలతో అన్ని రకాల దంత చికిత్సలను అందిస్తున్నామని చెప్పారు. ఇంతవరకు మెరుగైన డెంటల్ చికిత్సల కోసం హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇకపై అలాంటి అవసరం లేకుండా స్థానిక పట్టణ కేంద్రంలోనే అత్యాధునిక చికిత్సలు అందుబాటులోకి వచ్చాయని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యమే తమ ప్రధాన లక్ష్యమని, అందుకే అతి తక్కువ ధరలకే అత్యుత్తమ నాణ్యత గల దంత వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకృతి డెంటల్ హాస్పిటల్ సిబ్బంది, పట్టణ ప్రముఖులు, వ్యాపారులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని నూతన బ్రాంచ్ ప్రారంభాన్ని ఘనంగా జరుపుకున్నారు.

# కమ్యూనిజం అజేయం, అజరామరం

### చరిత్రలో నిలిచిపోయేలా జనవరి 18న బహిరంగసభ

### జనవరి 1 నుంచి సభలు, సమావేశాలు, ర్యాలీలు

### సి.పి.ఐ నేత బాగం హేమంతరావు

### సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పతాకావిష్కరణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: కమ్యూనిజం అజేయం అజరామరమని మరో వందేళ్ళు ప్రజల హృదిలో కమ్యూనిజం నిలిచి వుంటుందని సిపిఐ జాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావు



తెలిపారు. ప్రజా పక్షాన సి.పి.ఐ చేసిన పోరాటాలు, త్యాగాలు చిరస్మరణీ యమన్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ వందో ఆవిరావే దినోత్సవం సందర్భంగా సిపిఐ పతాకాన్ని హేమంతరావు



ఆవిష్కరించగా, పార్టీ కార్యాలయం గిరిప్రసాదవేన్పై పార్టీ పతాకాన్ని సి.పి.ఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆవిష్కరించారు. అనంతరం గిరిప్రసాదవేన్లో మందడపు రాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాగం హేమంతరావు మాట్లాడుతూ 1925 డిశంబర్ 26న కాన్పూర్లో ఆవిర్భవించిన సి.పి.ఐ వందేళ్ళ సుదీర్ఘ ప్రస్తానంలో అనేక పోరాట విజయాలను సాధించిందన్నారు. ఆవిరావేం నుంచి అనేక నిర్బంధాలను ఎదుర్కొని ప్రజల పక్షాన నిలిచిందన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యలతోపాటు, రైతులు, యువజనులు, మహిళ, విద్యార్థి, వ్యవసాయకార్మిక సమస్యలపై చారిత్రిక పోరాటాలు చేసి అపూర్వ విజయాలను సాధించిందన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి వెన్నుదన్నుగా నిలిచిందన్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ చరిత్రలో తెలంగాణ, రైతాంగ సాయుధపోరాటం, సువరా?క్షర లిఖితమని ఈ పోరాటంలో నాలుగున్నర వేలమంది అమరులైయ్యారని సాయుధ పోరాటం తెలంగాణ సమాజంపై తీవ్ర ప్రభావం చూపించిందని ప్రజల్లో



చైతన్యం తీసుకొచ్చి జన జీవితంలో గొప్ప మార్పు తెచ్చిందన్నారు. వందేళ్ళ సుదీర్ఘ పోరాటాన్ని నేటి తరానికి తెలియ జేయడంతో పాటు భవిష్యత్ పోరాటాలకు ప్రజలను కార్యోన్ముకులను చేసిందేకు 2026 జనవరి 18న ఖమ్మంలో చారిత్రక సభ నిర్వహిస్తున్నట్లు హేమంతరావు తెలిపారు. జనవరి 18 సాయంత్రం 4 గంటలకు ఖమ్మం డిగ్రీకళాశాల మైదానంలో లక్షలాది మందితో బహిరంగసభ నిర్వహించనున్నామని, ఈ సభకు తెలంగాణ రాష్ట్రంతోపాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలి రానున్నారని హేమంతరావు తెలిపారు. కేరళ, కర్నాటక, తమిళనాడు, పాండ్చేరి రాష్ట్రాల నుంచి ప్రత్యేక రైలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సభకు 40 దేశాల నుంచి సౌహార్ద సందేశం ఇచ్చేందుకు ప్రతినిధులు తరలిరానున్నారన్నారు. ఈ చారిత్రక సభను జయప్రదం చేసేందుకు జనవరి 1 నుంచి విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.

### జాతాలు జనరల్బాడీ సమావేశాలు

జనవరి 18న జరిగే బహిరంగసభకు సంబంధించి జనవరి 3 తేదీ నుంచి 6వ తేదీ వరకు ప్రధాన గ్రామాలు, పార్టీ ప్రభావితగల ప్రాంతాలలో జనరల్బాడీ సమావేశాలు నిర్వహించనున్నట్లు హేమంతరావు తెలిపారు. జనవరి 3వ తేదీన శతవసంతాల ముగింపు వేడుకల సభ విజయవంతంలో భాగంగా వేంసూరు జాతా ప్రారంభమవుతుందని, 3 నుంచి 7వ తేదీ వరకు ఐదు రోజులపాటు అన్ని మండలాలలో జాతా నిర్వహించడం జరుగుతుందన్నారు. జనవరి 9న జిల్లా వ్యాపితంగా అన్ని గ్రామాలలో ప్రభాతభేరి నిర్వహించనున్నామని 10వ తేదీన అన్ని మండల కేంద్రాలలో బెలూన్లు ఎగర వేయడం జరుగుతుందని, 13 నుంచి 16వ తేదీ వరకు మైక్ ప్రచారం నిర్వహించనున్నామన్నారు. ఖమ్మం నగరంలో వారం రోజుల పాటు ప్రచార కార్యక్రమం నిర్వహించ నున్నామని హేమంతరావు తెలిపారు. ఈసభలో సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మెన్ మహ్మద్ మౌలానా, జిల్లా కార్యదర్శి దండిసురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్రసమితిసభ్యులు యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర?కుమార్, అజ్మీర రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలు మెచ్చేలా పల్లేపాలన : బాగం సి.పి.ఐ సర్పంచ్లకు ఘనసన్మానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజలు మెచ్చేలా వల్లెపాలన ఉండాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని సి.పి.ఐ ప్రజా ప్రతినిధులు పనిచేయాలని సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు భాగం



హేమంతరావు కోరారు. సి.పి.ఐ పక్షాన గెలిచిన గ్రామ పంచాయతీ సర్పంచ్లు, ఉప సర్పంచ్లను శుక్రవారం స్థానిక గిరిప్రసాదవేన్లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ తన, పరభేదం లేకుండా అన్నివర్గాల ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు. గ్రామాల అభివృద్ధితోపాటు, పల్లెలో ప్రశాంతతను కాపాడాలని గ్రామానికి కమ్యూనిస్టుపార్టీ మంచి పేరుతేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మెన్ మహ్మద్ మౌలానా, జిల్లా కార్యదర్శి దండిసురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, సి.పి.ఐ రాష్ట్ర సమితిసభ్యులు, మండల కార్యదర్శులు ఆయా గ్రామాల పార్టీ నాయకులు హాజరయ్యారు.

# నేను గరీబ్ ఎమ్మెల్యేనే... అందుకే మీతో పాటే ఉన్న

### మీరంతా ఓటేస్తేనే ఎమ్మెల్యే గా జీతం నాకొస్తుంది

### మీకు లేని జీతం నాకెందుకు...

### ప్రతి పైసా సేవా కార్యక్రమాలకే వినియోగిసున్నా

### సమాజ సేవలో ఆలియా సుల్తానా సేవలు బేస్

### మహిళల జీవితాల్లో మార్పుకు ఆమె కృషి అభినందనీయం

### స్వయం ఉపాధి కోర్సుల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### ఫెమినా మహిళ సేవ మండలి ఆధ్వర్యంలో 200 మందికి సర్టిఫికెట్ల జారీ



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 26 : నేను పేదరికం నుంచి వచ్చిన వాడినే... కుటుంబంలో ఉన్న కష్టాలు అన్ని తెలిసిన వాడినీ కాబట్టే గరీబ్ ఎమ్మెల్యేగా మీతో పాటే, మీ మధ్యలోనే ఉంటున్నానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన మనసులోని మాటను ప్రజలతో పంచుకున్నాడు. శుక్రవారం ఫరూఖ్ నగర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో సయ్యద్ సుల్తాన్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఫెమినా మహిళా సేవ మండలి నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫెమినా మహిళా సేవా మండలి అధ్యక్షురాలు ఆలియా సుల్తానా ఆధ్వర్యంలో ఫ్యాషన్ డిజైనింగ్ , బోటిక్ వంటి ఓరియంటెడ్ ఇన్కమ్ జెనరేట్ కోర్సులలో శిక్షణ పొందిన 200 మంది మహిళలకు సర్టిఫికెట్లను అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన మైనారిటీ మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ మహిళల కోసం ఆలియా సుల్తానా సేవలు ఎంతో అభినందనీయమన్నారు. తన వంతుగా పది మందికి సేవ చేయాలని ఆలోచన రావడం గొప్ప విషయమని, పేద మహిళల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఏళ్ల తరబడి ఆమె చేస్తున్న కృషి ఎంతో గొప్పది అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి ధైర్యంగా ఉండాలంటే వారికి స్వయం ఉపాధి పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఫెమినా మహిళా మండలి ఏర్పాటు చేసి ఆమె అందిస్తున్న సేవలు మహిళలను మానసికంగా దృఢంగా ఉండేలా చేస్తున్నాయన్నారు. సుమారు 25 ఏళ్ల క్రితం ఆలియా సుల్తానాను తాను మహిళల కోసం తన వంతుగా ఏదైనా సహాయం చేయాలా అని అడిగినప్పుడు 5 కుట్టుమిషన్లు కావాలని చెప్పిందని వెంటనే అప్పట్లోనే 25 వేల రూపాయలను అందించడం జరిగిందనీ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇలాంటి స్వయం ఉపాధి కోర్సులు నేర్చుకోవడం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటారన్నారు. మీరంతా ఓటేస్తేనే నేను ఎమ్మెల్యేగా గెలిచానని, మీకు రాని ఎమ్మెల్యే జీతం నాకు వస్తుందన్నారు. ఎమ్మెల్యేగా తనకు వచ్చిన జీతంతో కనీసం చాయ్ కూడా తాగలేదు అన్నారు. ప్రతి పైసా పేద ప్రజల అవసరాలకు, సమాజ సేవకు వినియోగిస్తున్నానని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇతరులకు సహాయపడే లక్షణాలు అలవర్చుకోవాలని తెలిపారు. మైనార్టీ వెలేర్ ద్వారా మహిళల కోసం కమ్యూనిటీ హాల్ ఏర్పాటు జరగనుందని తెలిపారు. అంజుమన్ కమ్యూనిటీ హాల్ కోసం కోటి రూపాయల నిధులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఎంతో కష్టపడి స్వయం ఉపాధి కోసం నేర్చుకున్న మహిళలకు జాబ్ వర్క్ అందించేందుకు కృషి చేస్తానని, ఆ దిశగా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారిస్తామన్నారు.

### ఇప్పటికీ 25 వేల మంది కోర్సులు పూర్తి చేశారు - ఆలియా సుల్తానా

మహిళల జీవితాల్లో మార్పు తేవాలనే ధ్యేయంతో ప్రారంభించిన ఓరియెంటెడ్ ఇన్కమ్ జనరేటెడ్ సిస్టం ద్వారా ఇప్పటివరకు 25 వేల మంది మహిళలు తన వద్ద శిక్షణ పొందారని ఫెమినా మహిళా మండలి అధ్యక్షురాలు ఆలియా సుల్తానా తెలిపారు. పేద మధ్య తరగతి మహిళలకు ఓరియంటెడ్ కోర్సులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. 150 రకాల ఓరియంటెడ్ కోర్సులు అందించడం జరుగుతుందని, షాద్ నగర్ ప్రాంతంలోనే సుమారు 300 మంది బ్యూటీ పార్లర్, 2000 మంది బోటిక్ కోర్సులను పూర్తి చేసి పనులు చేసుకున్నారన్నారు. ఇందులో భాగంగానే నేడు వందమంది మహిళలు బోటిక్, వంద మంది మహిళలు టైలరింగ్ కోర్సులు పూర్తిచేసినందుకు ఎమ్మెల్యే చేతి మీదుగా సర్టిఫికెట్లు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సబియా సుల్తానా, కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘు నాయక్, చెంది తిరుపతి రెడ్డి, కృషా?రెడ్డి, చల్లా శ్రీకాంత్ రెడ్డి, ఎండి ఇబ్రాహీం తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ,ఉపాధి అవకాశాల కోసం యువత ఉద్యమించాలి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 26 నేటిశుభోదయ: ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్)నిజామాబాద్ నగర జనరల్ బాడీ సమావేశం ఎన్.ఆర్ భవన్,కోటగల్లిలో జరిగింది.ఈ సమావేశాన్ని ఉద్దేశించి పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.నవీన్ కుమార్ మాట్లాడుతూ పాలకులు యువతను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా పాలక పార్టీలకు బానిసలుగా మార్చే కుట్రలు చేస్తున్నారన్నారు.సిగరెట్లు, గంజాయి, మద్యం,మాదకద్రవ్యాలకు వనరులుగా మారుస్తున్నారన్నారని ఆరోపించారు.ఈసీ మనీ కోసం యువత బెట్టింగులు వైపు ఆలోచించడం బాధాకరమన్నారు.వీటన్నింటికీ వ్యతిరేకంగా భగత్ సింగ్,అల్లూరి ల సూర్తితో పోరాడాలన్నారు.ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం పాలకవర్గాలను ప్రశ్నించాలన్నారు.ప్రజల దైనందిన సమస్యలపై పోరాడాలన్నారు.అనంతరం నగర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఎన్నికైన కార్యవర్గంతో పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.సాయిబాబా ప్రతిజ్ఞ చేయించారు.ప్రగతిశీల యువజన సంఘం నగర కమిటీ: అధ్యక్షులుగా విజయ్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా శాంతికుమార్ ఉపాధ్యక్షులుగా శ్రీధర్,విటల్ సహాయ కార్యదర్శులుగా రాజు,రాము కోశాధికారిగా లింగం,కార్యవర్గ సభ్యులుగా రమేష్ చారి,సాయికుమార్,గంగాధర్,నవీన్,కిరణ్,రవి ఎన్నికయ్యారు.



# అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల కఠిన చర్యలు

## - ట్రాక్టర్ స్వాధీనం చేసుకున్న కేశంపేట పోలీసులు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి డిసెంబర్ 26 : షాద్నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం రాత్రి కేశంపేట పోలీసులు సాధారణ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో ఇసుకతో వెళ్తున్న మహేంద్ర ట్రాక్టర్‌పై అనుమానం వ్యక్తమైంది. పోలీసులు ట్రాక్టర్‌ను ఆపి తనిఖీ చేయగా, అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు నిర్ధారణ అయ్యింది. దీంతో ట్రాక్టర్‌తో పాటు డ్రైవర్‌ను కేశంపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కేశంపేట పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# సర్పంచ్ ల ఫోరం అధ్యక్ష,ఉపాధ్యక్షుల ఎన్నిక



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 26 నేటి శుభోదయ: శుక్రవారం డొంకేశ్వర్ మండల కేంద్రంలో డొంకేశ్వర్ మండలంలోని 13 గ్రామాల సర్పంచులు అందరూ ఏకగ్రీవంగా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిని,ఉప అధ్యక్షురాలిని,సెక్రెటరీ,క్యాషియర్ ని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం డొంకేశ్వర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.డొంకేశ్వర్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గా నడ్కూడ సర్పంచ్ బట్టు సంజీవ్ రాజుని ఎన్నుకోవడం జరిగింది,ఉపాధ్యక్షురాలుగా భానోత్ అనితసుమన్ నికాల్పూర్ సర్పంచ్,కార్యదర్శిగా సురకంటి రాజారెడ్డి నూత్ పల్లి సర్పంచ్,క్యాషియర్ గా రాచర్ల సవితని ఎన్నుకోవడం జరిగింది.డొంకేశ్వర్ మండల సర్పంచుల ఫోరం అందరికీ మండల అధ్యక్షులు భూమేష్ రెడ్డి సన్మానం చేసి అభినందనలు తెలపడం జరిగింది.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

## బీజేఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి క ృష్ణారెడ్డి



రాజేంద్రనగర్ నేటి శుభోదయ: క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని బీజేఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి క ృషా?రెడ్డి అన్నారు. శుక్రవారం తలారి ప్రేమ్ కుమార్ ప్రీమియర్ లీగ్ సీజన్ ఫస్ట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క ృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతగా నిలిచిన బిఎంఆర్ క్రికెట్ గ్రౌండ్ టీంకు బహుమతులు అందించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ..ఇలాంటి కార్యక్రమాలు యువతను ప్రోత్సహించేందుకు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, ఏ బ్లాక్ అధ్యక్షులు దప్పు నవీన్ కుమార్, భోగాల శ్రీనివాస్, కొరివి గణేష్, రాజారాం, అంకం శ్రీనివాస్, క్రాంతి, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, శ్రీకాంత్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్లో హిందువుల హత్యలకు వ్యతిరేకంగా బజరంగ్ సేన కొవ్వొత్తులతో నిరసన

నేటి శుభోదయ ప్రతినిధి : హైదరాబాద్,డిసెంబర్ 26: బంగ్లాదేశ్ లో హిందువుల హత్యలకు వ్యతిరేకంగా బజరంగ్ సేన ఆధ్వర్యం లో శుక్రవారం రాత్రి కాచిగూడ చౌరస్తాలోని వీరసావర్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్.లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ ప్రభుత్వం హిందువుల పట్ల అవలంభిస్తున్న చర్యలను ఖండిస్తూ పెద్ద ఎత్తున



నినాధాలు చేశారు. హిందువుల మధ్య ఐక్యత కోసం పిలుపునిచ్చారు. బంగ్లాదేశ్ ప్రభుత్వ దురాగతాలకు వ్యతిరేకంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ బంగ్లాదేశ్ జెండాలను దహనం చేశారు. బంగ్లాదేశ్ లో హిందువుల హత్యలను తీవ్రంగా ఖండించారు. ఈ విషయంలో హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు మౌనంగా ఉండటాన్ని వారు ప్రశ్నించారు. హిందువుల జీవితాలను, హక్కులను కాపాడటానికి పాకిస్తాన్ పై తీసుకున్న చర్య మాదిరగానే బంగ్లాదేశ్ పై కూడా బలమైన నిర?యాత్మక చర్య తీసుకోవాలని ఆయన ప్రధానమంత్రి నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేపీ నేత ఓంప్రకాష్ బిస్వా, మనోజ్ మొగల్గిద్ది, రామేశ్వర్ మిశ్రా, సంజయ్ దయామా, నరేష్, రవీందర్, ప్రియా, బజరంగ్ సేన ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి

## బిజిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు




చింతకాని డిసెంబర్ 26 (నేటి శుభోదయ): జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు చింతకాని మండల వ్యాప్తంగా విరివిగా ప్రజలు హాజరై విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు పిలుపునిచ్చారు.సిపిఐ నూరు వసంతాలు పూర్తి చేసుకున్న సందరరేగా చింతకాని మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాగిలిగొండ సర్పంచ్ ఏపూరి పద్మ జెండా ఆవిష్కరించారు.ఈ సందరరేగా జరిగిన సభలో రవీంద్రబాబు మాట్లాడుతూ భారతదేశ గడ్డపై సిపిఐకి వందేండ్లన్నారు. దీనికి గుర్తుగా శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను నిర్వహిస్తున్నామని తెలిపారు.వందేండ్ల మహా ప్రస్థానంలో నిత్యం ప్రజాసమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ సొంతమన్నారు.ఏ పార్టీకి లేని చరిత్ర సిపిఐ కి ఉందన్నారు. భూస్వాముల చెరనుండి లక్షలాది ఎకరాల భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంచిపెట్టిన చరితను లిఖించుకున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు చింతకాని మండలం నుంచి అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మండలం నుండి పురుషులు రెడ్ షర్ట్స్,మహిళలు చీరలతో,డప్పు కోలాట న ృత్యాలతో భారీగా ఖమ్మం తరలిరావాలన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పావులూరి మల్లిఖార్జునరావు, కూచిపుడి రవి,మండల కార్యదర్శి దూనరి గోపాలరావు, సహాయ కార్యదర్శి అబ్బూరి మహేష్,నాగిలిగొండ సర్పంచ్ ఏపూరి పద్మ,మండల కమిటీ సభ్యులు తాళ్లూరి యాదగిరి,గోగుల ఆది,షేక్ దస్తగిరి,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడుతున్న అవినీతి వార్డెన్ మచ్చేందర్ ను విధుల నుండి తొలగించాలి

## మచ్చేందర్ పై విజిలెన్స్,ఏసీబీ దాడులు నిర్వహించాలి.
## సమస్యల వలయంగా మారిన వసతి గృహాలు.
## అధికారుల నిర్లక్ష్య వైఖరి నశించాలి
## - విద్యార్థి సంఘాల డిమాండ్.




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ డిసెంబర్ 26 నేటి శుభోదయ: ఆర్మూర్ బీసీ ఇంటిగ్రేటెడ్ బాలుర వసతి గ ృహ వార్డెన్ మచ్చేందర్ అక్రమాలపై,విద్యార్థులతో వెట్టి చాకిరి చేపిస్తున్న తదితర అంశములపై ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నవనతపురం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందరరేగా విద్యార్థి సంఘాల నాయకులు,బివిఎం జాతీయ నాయకులు శ్రీధర్ బట్టు మాట్లాడుతూ..గత వారం హాస్టల్ బిల్డింగ్ పై ఉన్నటువంటి నీటి కుళాయిలను విద్యార్థుల చేత ఏలాంటి భద్రతా ప్రమాణాలు లేకుండా విద్యార్థులతో శుభ్రం చేయించడం జరిగింది.రాష్ట్ర వ్యాప్తంగా 2 సంవత్సరాలుగా 107 మంది విద్యార్థులు చనిపోయిన విషయం తెలిసిందే..అలాంటి సంఘటనలన్నీ ఇలాంటి వారి వలన జరుగుతాయి అన్నారు.ఈ విషయమై అధికారులు తమకు పట్టనట్టుగా వ్యవహరించడం సిగ్గుచేటు అని వారు అన్నారు.అదే విధంగా గతంలో విద్యార్థి సంఘాల నాయకులు హాస్టల్లో ఉన్న సమస్యల పరిష్కారం చేయాలని విద్యార్థులతో మాట్లాడడానికి వెళితే మీరు ఎవరు అంటూ విద్యార్థి సంఘ నాయకుల పట్ల దురుసుగా మాట్లాడడం జరిగిందని వారు అన్నారు.ఇదే కాకుండా హాస్టల్లో మిగిలిన బియ్యం సైతం పక్కదారి పట్టిస్తూ అమ్మడం జరిగిందని వారు అన్నారు.అదేవిధంగా ఒక అధికారి సెలవులపై వెళితే కనీసం ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వాల్సింది పోయి తనకు తానే రాజునంటూ ఎవ్వరి అనుమతి లేకుండా,ఎవరితోని అవసరం లేనట్టుగా నాలుగు రోజులపాటు ఎవరికి సమాచారం లేకుండా సెలవులపై వెళ్లడం జరిగిందని వారు అన్నారు.విద్యార్థి సంఘాల నాయకులకు విద్యార్థులు కాస్మోటిక్ చార్జీలు ఇప్పటివరకు కూడా గత రెండు సంవత్సరాల నుండి ఇవ్వలేదని అన్నారు.గుడ్డు,స్నాక్స్,పండ్లు,స్వీట్ మెనూ ప్రకారం పెట్టడం లేదని,అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఒక రకమైన మెనూ నడుస్తే నిజామాబాద్ జిల్లాలో మాత్రం ప్రత్యేకమైన ఆహార పట్టిక నడిపిస్తున్నారని అన్నారు.విద్యార్థులు తమ సమస్యలు విద్యార్థి సంఘాలకు చెప్పుకుంటే సమస్యలు చెప్పుకున్న విద్యార్థులకు అతి కిరాతకంగా చితకబాది హుకుం జారీ చేయడం జరిగింది.వార్డెన్ మచ్చేందర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అండతో నన్ను ఎవరు ఏమి చేయలేరు అంటూ నేను జీవన్ రెడ్డి యొక్క మిత్రుడిని అంటూ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు..అంటే విద్యార్థి సంఘాలు సమస్యలపై మాట్లాడడం నేరమా విద్యార్థులు సమస్యల గురించి చెబితే నేరమా..ఈ విషయాన్ని అధికారులు కూడా చూసి చూడనట్టు వ్యవహరించడం సిగ్గు చేటు.ఒక వర్కర్ స్థానంలో మరొకరిని పెట్టుకొని డబ్బులు తీసుకుంటున్నారు.ఎప్పుడు చూసినా కూడా వారి కార్యాలయంలో ఉండకుండా గైర్హాజరు అవుతారు కానీ 100% అటెండెన్స్ ని వేసుకుంటారు ఇట్లా ప్రభుత్వ జీతం పొందుతూ అధికారులను ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నటువంటి ఇలాంటి అవినీతి అక్రమ వార్డెన్లను ప్రోత్సహించడం మంచిది కాదని అన్నారు.పిల్లలకు పెట్టేటువంటి గుడ్డులో,ప్రతి పౌష్టికాహారంలో, అన్నింటిలో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ నాణ్యతలేని బువ్వను విద్యార్థులకు అందిస్తా ఉన్నాడు అదే సమయంలో గత సెప్టెంబర్ నుండి చలికాలం విపరీతంగా పెరిగినప్పటికీ ఇప్పటివరకు విద్యార్థులకు కప్పుకోవడానికి దుప్పట్లు ఇవ్వనటువంటి వైనం మనం చూస్తూనే ఉన్నాం.ఇది కేవలం ఒక అహంకారమైన అసమ్మతి ధోరణి అట్లాగే వారి నిర్లక్ష్య ధోరణికి ఇది ప్రతిబింబంగా కనబడుతోంది.ఒక వార్డెన్ గా తాను చేయాల్సినటువంటి ఏ పనులు చేయకుండా బయట ఉద్యోగ సంఘాల నాయకుల అండతోని జేఏసీ అండతో అట్లాగే రాజకీయ నాయకులు అండతోని వీరప్రగాల్బలు పలుకుతూ తానుకు నచ్చిందే చేస్తూ చట్టాలను అన్నింటిని భూతగధాలు చేస్తా ఉన్నాడు.వర్కర్ల మీద అత్యంత పాశవీకంగా క్రూరంగా వ్యవహరిస్తాడు,విద్యార్థుల పైన మితిమీరినటువంటి తనతో బెదిరింపులకు పరుషపదజాలంతో మాట్లాడుతూ చిన్నపిల్లలు సుదూర ప్రాంతాల నుండి తమ తల్లిదండ్రులను వదిలేసి ఇవాళ విద్యాభివ ృద్ధి కొరకై ఈ వసతి గ ృహాలకు వచ్చినప్పుడు వారికి అన్నీ తానై చూసుకోవాల్సినటువంటి వార్డెన్ వారిని ఇబ్బందులు పెట్టడం అనేది విద్యార్థి సంఘాలుగా తీవ్రంగా నిరసిస్తున్నాం.వార్డెన్ల సంఘం అధ్యక్షుడిగా,రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్న నన్ను ఎవరు ఏమి చేయలేరు అంటూ విర్రవిగుతున్నారు,జిల్లాలో పంచాయతీలు తెంపడం,సెటిల్మెంట్లు చేయడం,భూ తగాదాలు చేయడం,వీరికి వెన్నతో పెట్టిన విద్య అయింది.. కావున విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నటువంటి వార్డెన్ మచ్చేందర్ ను అదే విధంగా తనకు సహకరిస్తున్నటువంటి ఏబిసిడిఓ సుజయ్,మిగతా వారికి ఉన్నత అధికారులు చర్యలు తీసుకొని ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చేసే విధంగా చొరవలు తీసుకోవాలని ఇటువంటి అధికారులు హాస్టళ్లకు పనికిరారని వారిని తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు నరేందర్,ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సుదపల్లి అఖిల్,యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నాగరాజ్,వెంకటేష్,వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం బిషప్ హౌస్ లో క్రిస్మస్ ఆత్మీయ విందు

## పాల్గొన్న పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు
## క్రిస్మస్ శుభ సందేశాన్ని అందించిన మేత్రాసన పీఠాధిపతి డాక్టర్ బిషప్ సగిలి ప్రకాష్
## రెవిన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస రెడ్డి తరపున పాల్గొన్న తంబుర దయాకర్ రెడ్డి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం బిషప్ హౌస్ లో జిల్లాలోని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఆర్ సీఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ జూబిలీ క్రిస్మస్ సందరరేగా ఆత్మీయ విందును అందించి











అధికారులను, ప్రజా ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. కతోలిక బిషప్ హౌస్ నందు క్రిస్మస్ పర్వదిన సందరరేగా పలువురు ప్రజాప్రతినిధులను ప్రభుత్వ అధికారులను ఆహ్వానించి క్రిస్మస్ కేక్ కట్ చేసి బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ క్రిస్మస్ ప్రేమ సందేశాన్ని అందించారు. రెండు ఉమ్మడి జిల్లాలలో సంఘము ద్వారా చేయుచున్న సేవలను వివరించి, ప్రజలకి సేవ చేయటం ఎంతో ధన్య జీవితం అని, ప్రజాక్షేత్రంలో సేవ చేయుచున్న ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు సేవలను ప్రశంసిస్తూ పీఠాధిపతి డాక్టర్ సగిలి ప్రకాష్ వీరిని సన్మానం చేశారు .ఏసుక్రీస్తు పర్వదినం సర్వమానవాళికి ప్రేమ సేవ చేయాలని నేర్పిస్తుందని సందేశం ఇచ్చారు.అలాంటి సేవ పరోక్షంగా చేసే ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అధికారులను ఆహ్వానించి వారిని సన్మానం చేయడం ఎంతో ఆనందంగా ఉందని బిషప్ సగిలి ప్రకాష్ పేర్కొన్నారు. ముందుగా కోశాధికారి రెవరెండ్ ఫాదర్ ఐజక్ ఆహ్వానం పలికినారు. బిషప్ సెక్రెటరీ ఫాదర్ విజయ్, బైబిల్ వాక్యం లను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ టీ . శౌరి, ఫాదర్.బి. జయరాజు , ఫాదర్ జోన్సిస్ , ఫాదర్ లు, సిస్టర్ లు,సెమినరీ ఫాదర్ లు లేటీ సంఘ పెద్దలు.ఎం .ప్రసాద్, సల్మాన్ రాజు, కె. ప్రసాద్, కొమ్ము ప్రసాద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా క్రిస్మస్ గేయాలను ఫాదర్ జి సురేష్ నిర్వహణలో ఖమ్మం నార్త్ ప్యారిస్ వారు అలరించినారు. ఉమ్మడిగా క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న



ప్రముఖులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు , శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం అడిషనల్ సి పి.రామానుజం ,సూర్యాపేట అడిషనల్ ఎస్పి, జనార్దన్ రెడ్డి. ఏదిలాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి. ఖమ్మం మున్సిపల్ మేనేజర్ జి శ్రీనివాసరావు . విద్యుత్ శాఖ డీఈ టెక్నికల్ సిహెచ్ బాబురావు, విద్యుత్ రూరల్ డివిజనల్ ఇంజనీర్ సిహెచ్ నాగేశ్వరావు. ఐఓబి బ్యాంక్ మేనేజర్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ తర్వాతే 3 జిల్లాల్లో ‘పాలమూరు’ సభలు

## పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని బీఆర్ఎస్ వ్యూహం
## పథకంతో లబ్ధి చేకూరే నియోజకవర్గాలవారీగా సన్నాహక సభలకు కేసీఆర్ ఆదేశం
## ఎర్రవల్లి నివాసంలో పార్టీ నేతలతో కీలక సమావేశం.. పాల్గొన్న కేటీఆర్, హరీశ్ తదితరులు
## తొలిరోజు అసెంబ్లీ సమావేశానికి కేసీఆర్ హాజరయ్యే అవకాశం
## సమావేశాల ఎజెండా చూశాక మిగతా రోజుల్లో హాజరుపై రానున్న స్పష్టత



హైదరాబాద్: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై బీఆర్ఎస్ తలపెట్టిన పోరుబాట బహిరంగ సభల షెడ్యూల్‌ను అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాతే ఖరారు చేయాలని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కె. చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. ఈ పథకానికి నీటి కేటాయింపుల్లో జరుగుతున్న అన్యాయం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టేందుకు ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల పర్యిధిలో బహిరంగ సభలు నిర్వహించనున్న నేపథ్యంలో కేసీఆర్ శుక్రవారం ఎర్రవల్లి నివాసంలో పార్టీ ముఖ్య నేతలతో కీలక భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావుతోపాటు మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సి.లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో సభల నిర్వహణ షెడ్యూల్‌పై చర్చించినప్పటికీ అసెంబ్లీ సమావేశాల తర్వాతే ఖరారు చేయాలని కేసీఆర్ నిర్ణయించినట్లు తెలిసింది. అయితే బహిరంగ సభల తేదీల ఖరారు కోసం ఎదురుచూడకుండా క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ పథకంతో ప్రయోజనం చేకూరే అసెంబ్లీ నియోజవర్గాల పరిధిలో సన్నాహక సభలు, సమావేశాలు నిర్వహించాల్సిన తీరుపై దిశానిర్దేశం చేశారు. గ్రామ స్థాయి నుంచి నియో జకవర్గ స్థాయి వరకు సభలు, సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సభలు, సమావేశాల పోస్టర్లు, కరపత్రాలను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. మరోవైపు ఈ నెల 29న రాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో తొలి రోజు భేటీకి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని సమాచారం. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహిస్తారు, ఏయే అంశాలను చర్చిస్తారనే ఎజెండాను చూసిన తర్వాత మిగతా రోజుల్లో సభకు కేసీఆర్ హాజరవుతారా లేదా అనే అంశంపై స్పష్టత రానుంది. అసెంబ్లీ సమావేశాల్లో ఇరిగేషన్‌కు సంబంధించిన అంశాలకే పరిమితం కాకుండా ప్రజాసమస్యలన్నింటిపైనా ప్రభుత్వాన్ని నిలదీయాలని కేసీఆర్ ఆదేశించారు. ముఖ్యంగా ఫీజు రియింబర్స్‌మెంట్, పెన్షనర్లు, ఉద్యోగుల సమస్యలు, రైతాంగ సమస్యలు, ఎరువుల కొరత వంటి అంశాలపై చర్చ కోసం పట్టుబట్టాలని ఆదేశించారు.

## చనిపోయిన ఉగ్రవాదులతో సహా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు : ట్రంప్



వాషింగ్టన్ : నైజీరియాలోని ఐఎస్ఐఎస్ ఉగ్రవాదులు క్రిస్టియన్లపై దాడులు జరిపి కిరాతకరంగా చంపేసింది. ఈ ఉగ్రవాద చర్యలను అమెరికా తీవ్రంగా ఖండించింది. క్రైస్తవులపై దాడులు ఆపమని ఐఎస్-ఎస్ ఉగ్రవాద సంస్థను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కొన్నిరోజుల క్రితం హెచ్చరించారు. అయినప్పటికీ దాడులు ఆపకపోవడంతో గురువారం అమెరికా సైన్యం నైజీరియా వాయువ్య ప్రాంతంలో ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులపై ప్రాణాంతకమైన దాడులు జరిపింది. ఈ విషయాన్ని తాజాగా ట్రంప్‌నే ప్రకటించారు. నైజీరియా అధికారుల అభ్యర్థన మేరకు అమెరికా దళం జరిపిన ఈ దాడిలో పలువురు ఐఎస్ఎస్ ఉగ్రవాదులు మృతి చెందారు అని అమెరికా రక్షణ శాఖ వెల్లడించింది. అయితే ఈ దాడికి సంబంధించిన ఎక్కువ సమాచారం అందుబాటులో లేదు. ఈ దాడులు ట్రంప్ నాయకత్వంలో నైజీరియాలోని అమెరికా దళాలు దాడులు జరిపాయి. అక్టోబర్, నవంబర్ నెలల నుంచే ట్రంప్ నైజీరియాలోని ఐఎస్ఐఎస్ ఉగ్రవాదులపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. క్రైస్తవులపై జరుగుతున్న నరమేధాన్ని ఆపాలని ఆయన పిలుపునిచ్చారు. కాగా, ఈ దాడి సందర్భంగా ట్రంప్ సోషల్‌మీడియాలో పోస్టు చేశారు. 'క్రిస్మస్ రోజున..క్రిస్టియన్లపై దాడులు చేయాలనేది ఐఎస్ ఉగ్రవాదుల లక్ష్యం. క్రైస్తవుల ఊచకోతను ఆపకపోతే నరకం అనుభవించాల్సి వస్తుందని నేను ఇంతకుముందే ఈ ఉగ్రవాదులను హెచ్చరించాను. నేను చెప్పినట్లు ఈ రాత్రి అలాగే జరిగింది' అని ట్రూత్ సోషల్ ఫ్లాట్‌ఫామ్ పోస్టులో ట్రంప్ పేర్కొన్నారు. అలాగే 'దేవుడు మన సైన్యాన్ని దీవించుగాక అని పోస్టు చేశారు. మరలా రెచ్చగొట్టే విధంగా 'చనిపోయిన ఉగ్రవాదులతో సహా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు. క్రైస్తవులపై ఉగ్రవాదుల ఊచకోత కొనసాగితే.. ఇంకా చాలామంది ఉగ్రవాదులు అమెరికా సైన్యం దాడుల్లో హతమవుతారు' అని ట్రంప్ ఆ పోస్టులో హెచ్చరించారు. సోకోటో రాష్ట్రంలో నైజీరియా అధికారుల అభ్యర్థన మేరకు దాడి చేసి అనేకమంది ఐఎస్ఎస్ ఉగ్రవాదులను చంపామని యుఎస్ ఆఫ్రికా కమాండ్ ఎక్స్ పోస్టులో పేర్కొంది. అలాగే ఐఎస్ఐఎస్ ఉగ్రవాదులపై దాడులు జరపడానికి నైజీరియా ప్రభుత్వ సహకారానికి తాను కృతజ్ఞతలు తెలుపుతూ పెంటగాన్ చీఫ్ పీట్ హెగ్సేత్ ఎక్స్‌లో పోస్టు చేశారు. అయితే నైజీరియా ప్రభుత్వం కానీ, విశ్లేషకులు కానీ ఈ హింసను మతపరమైన హింసగా చూపించడాన్ని తిరస్కరిస్తున్నారు. నైజీరియాలో క్రైస్తవుల హక్కులు కాలరాయబడతున్నాయని అమెరికా, యూరప్‌లోని క్రైస్తవ హక్కుదారులు ఎప్పటి నుంచో చెబుతున్న కథనం. అలాగే ట్రంప్, తన పరిపాలన కూడా ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులపై జరుగుతున్న హింసను ఎత్తిచూపుతోంది. అందుకే నైజీరియాలో క్రైస్తవుల్ని చంపుతున్నారనే వంకతో ఐఎస్ఐఎస్ ఉగ్రవాదుల్ని అతిదారుణంగా అమెరికా సైన్యం హతమారుస్తోందని విశ్లేషకులు నొక్కి చెప్పారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే అమెరికా నైజీరియాను మత స్వేచ్ఛకు సంబంధించి ప్రత్యేక ఆందోళన ఉన్న దేశాల జాబితాలో తిరిగి చేర్చింది. నైజీరియన్లకు వీసాల జారీని పరిమితం చేసింది. నైజీరియాలో క్రిస్టిన్లు, ముస్లింల జనాభా ఎక్కువ. ఈ దేశంలో ఇద్దరు సమానంగానే ఉంటారు. ఉత్తర ప్రాంతంలో ముస్లింలు అధికంగా ఉంటే.. దక్షిణ ప్రాంతంలో క్రిస్టియన్లు అధికంగా ఉంటారు. నైజీరియా ఈశాన్య ప్రాంతంలో 15 సంవత్సరాలకు పైగా ఇస్లామిస్ట్ బోకో హరామ్ గ్రూప్ జిహాదీ హింసకు పాల్పడుతోంది. ఈ హింసలో 40 వేల మంది చనిపోయారు. ఇరవై లక్షల మందికిపైగా నిరాశ్రయులయ్యారు.

## ఢిల్లీ హైకోర్టు ఎదుట ఐద్వా నిరసన



న్యూఢిల్లీ : నిందితుడు కుల్దీప్ సెంగార్ శిక్షను రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఢిల్లీ హైకోర్టు ఎదుట శుక్రవారం ఐద్వా ఆందోళన చేపట్టింది. ఐద్వా నేత యోగితా భయాన, ఉన్నావో బాధితురాలి తల్లి సహ పలువురు ఐద్వా నేతలు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. ఉన్నావో కేసులో దోషిగా తేలిన బిజెపి మాజీ ఎమ్మెల్యే కుల్దీప్ సెంగార్ జైలు శిక్షను రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. 'రేపిస్టులను రక్షించడం ఆపండి' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేపట్టారు. తన కుమార్తెకు జరిగిన అన్యాయానికి నిరసన తెలిపేందుకు వచ్చానని ఉన్నావో బాధితురాలి తల్లి మీడియాతో పేర్కొన్నారు. మొత్తం హైకోర్టును నిందించనని, ఇద్దరు జడ్జీలు తమ నమ్మకాన్ని దెబ్బతీశారని అన్నారు. గతంలో జడ్జీలు నిందితునికి శిక్ష విధించి తమ కుటుంబానికి న్యాయం చేశారని, కానీ ఇప్పుడు బెయిల్ మంజూరు చేయబడిందని అన్నారు. తమ కుటుంబానికి జరిగిన అన్యాయంపై సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలిపారు.

## వంగవీటి రంగా వర్ధంతి.. ఆసక్తికరంగా మారిన వైఎస్ జగన్ వ్యాఖ్యలు..





**అమరావతి,:** వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన ట్వీట్ ఇప్పుడు రాజకీయ చర్చలకు దారి తీస్తోంది. రంగా కుమారుడు వంగవీటి రాధా వైసీపీలో ఉన్నంతకాలం రంగా జయంతులు, వర్ధంతులను అధికారికంగా నిర్వహించిన వైసీపీ.. ఆ తర్వాత అలాంటి కార్యక్రమాలకు దూరంగా ఉంది.. కనీసం, గత ఐదేళ్ల వైసీపీ పాలనలోనూ వంగవీటి మోహన రంగా పేరుతో ఎలాంటి అధికారిక కార్యక్రమాలు వైసీపీ చేయలేదు.. అయితే, నేడు రంగా వర్ధంతి సందర్భంగా.. 'పేదల సమస్యలను తన సమస్యలుగా భావించి, వారి గొంతుకగా నిలిచిన గొప్ప నాయకుడు వంగవీటి మోహన రంగా..చ అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేసి నివాళులు అర్పించారు. ఇదిలా ఉండగా, రంగా కుమారుడు వంగవీటి రాధా ఇప్పటికే వైసీపీని వీడి టీడీపీలో చేరారు. తాజాగా, రంగా కుమార్తె ఆశా కిరణ్ రాజకీయంగా యాక్టివ్ అవుతున్నారు. భవిష్యత్తులో ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారన్న మీడియా ప్రశ్నకు.. రాధారంగ మిత్రమండలి సలహాలతో ముందుకెళ్తున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆశా కిరణ్‌ను పార్టీలోకి తీసుకోవాలన్న ఆసక్తి వైసీపీలో ఉందా? అసలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ట్వీట్ వెనుక రాజకీయ సంకేతాలున్నాయా? అనే సందేహాలు ఇప్పుడు రంగా అభిమానుల్లో వ్యక్తమవుతున్నాయి. కాగా, 'పేద ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి, వారి గొంతుకగా నిలిచిన గొప్ప నాయకుడు వంగవీటి మోహన రంగా గారు. నేడు ఆయన వర్ధంతి సందర్భంగా నివాళులు' అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు..

### సూపర్ మ్యాన్ కంటే మన హనుమంతుడు బలవంతుడని చెప్పండి..!

మన పురాణ పురుషుల గురించి యువతకు, పిల్లలకు చెప్పండి.. రాముడు, రామరాజ్యం గురించి చెప్పండని తిరుపతి వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు సూచన చేశారు. తిరుపతిలో భారతీయ విజ్ఞాన్ సమ్మేళన్ ప్రారంభ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. స్పైడర్ మ్యాన్, బ్యాట్ మ్యాన్ వంటివి కాకుండా.. మన పురాణాల గురించి పిల్లలకు చెప్పండని సూచించారు. హాలీవుడ్ సూపర్ హీరోల కంటే మన పురాణ పురుషులు గొప్ప వారని.. వారి చరిత్రను వివరించాలన్నారు. సూపర్ మ్యాన్ కంటే మన హనుమంతుడు బలవంతుడని చెప్పాలి. బ్యాట్ మ్యాన్, ఐరన్ మ్యాన్ కంటే మన అర్జునుడు గొప్ప యోధుడని వివరించాలి. మన కృష్ణుని మహిమలు, శివుడి మహత్యం గురించి యువతకు బోధించాలి. రాముడిని మించిన పురుషోత్తముడు ప్రపంచంలో ఎవ్వరూ లేరని... రామరాజ్యం గురించి వివరించాలన్నారు. అవతార్ సినిమాకంటే మన భారత, రామాయణాలు గొప్పవని పిల్లలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. బకాసురుడు, కంసమామ లాంటి రాక్షసుల గురించి కూడా చెప్పాలన్నారు. ఎవరు మంచి వాళ్లో.. ఎవరు చెడ్డవాళ్లో చెప్పగలిగితే మంచికి, చెడుకి వ్యత్యాసాలు పిల్లలకు తెలుస్తాయన్నారు. ప్రజలు పురాణాల గురించి మరిచిపోయే సమయంలో ఎన్టీఆర్ ఎన్నో పురాణ గాధలతో కూడిన సినిమాలు చేశారన్నారు. విలువలను చెబుతూ సినిమాల ద్వారా చైతన్యం తెచ్చిన మహా నాయకుడు ఎన్టీఆర్.. రాజకీయాల్లోనూ అదే స్థాయిలో విలువలు పాటించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. దేశాభివృద్ధికి వాజ్ పేయి పునాదులు వేశారు.. ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. వినూత్న ఆలోచనలు చేయాలి.. కొత్త ఆవిష్కరణలు చేపట్టాలన్నారు. భారత దేశం భవిష్యత్తులో సూపర్ పవర్ గా మారబోతోందన్నారు.

# ఈ25 దిశగా భారత్!

### పెట్రోల్‌లో 20% ఇథనాల్ మిశ్రమం (ఈ20) కార్యక్రమంలో భారత్ సక్సెస్

### ఈ20లో లక్ష్యాన్ని అయిదేళ్ల ముందుగానే అందుకున్న వైనం

### తదుపరి టార్గెట్ పెట్రోల్‌లో 25% ఇథనాల్ కలిపే కార్యక్రమం.. భారీగా ఆదా అవుతున్న విదేశీ మారక నిల్వలు




పెట్రోల్‌లో ఇథనాల్ వాటా మన దేశంలో అక్టోబర్ నాటికి 19.97% వచ్చి చేరింది. ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ (ఈబీపీ) కార్యక్రమం గడువు కంటే ముందుగా భారత్ లో సక్సెస్ అయింది. ఈ ఊపుతో కేంద్ర పెట్రో లియం మంత్రిత్వ శాఖ తదుపరి కార్యాచరణ సిద్ధం చేస్తోందని సమాచారం. ఈ25 లక్ష్యానికి కొన్ని నెలల్లోనే శ్రీకారం చుట్టనున్నట్టు తెలుస్తోంది. ఎటువంటి అడ్డంకులు లేకుండా దశలవారీగా ఈ27, ఈ30 కార్యక్రమం సైతం పూర్తవుతుందని ధీమాగా ఉంది. ఈబీపీ కార్యక్రమంలో భాగంగా 2030 నాటికి ఈ20 (పెట్రోల్‌లో ఇథనాల్ వాటా 20%) సాధించాలని ప్రభుత్వం గతంలో లక్ష్యం విధించుకుంది. కానీ గడువు కంటే వేగంగా.. అది కూడా పదేళ్లు ముందుగానే ఈ లక్ష్యాన్ని చేరుకోవడం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వానికి జోష్ తెచ్చింది. తదుపరి ఈ25 (పెట్రోల్‌లో ఇథనాల్ వాటా 25%) నిబంధన అమలు దిశగా పావులు కదుపుతున్నట్టు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. దేశ ఇథనాల్ ప్రయాణం ఆపలేనిదని కొన్ని రోజుల క్రితం పెట్రోలియం, సహజవాయువు శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురీ వ్యాఖ్యానించారు. ఇథనాల్‌కు హామీ ధర నిర్ణయించడం, తయారీకి బహుళ ముడిపదార్థాలను అనుమతించడం, దేశవ్యాప్తంగా డిస్టిలేషన్ సామర్థ్యం పెంచడం వంటి స్థిరమైన విధాన సంస్కరణల ద్వారా ఈ విజయం సాధ్యమైందని ప్రభుత్వం చెబుతోంది. బీఐఎస్ ప్రమాణాలు, ఆర్థిక ప్రోత్సాహకాల మద్దతుతో దశలవారీగా ఈ25, ఈ27, ఈ30 వైపు భారత్ మళ్లుతుందని స్పష్టం చేస్తోంది.

**ఏడేళ్లలో రూ.1.5 లక్షల కోట్లు**

వాస్తవానికి 2022 నవంబర్ నాటికి పెట్రోల్‌లో ఇథనాల్ వాటా 10.02% మాత్రమే. మూడేళ్లలోనే ఈ వాటా రెండింతలు అయిందంటే ప్రభుత్వం, ఆయిల్ కంపెనీల దూకుడు ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. పెట్రోల్‌లో ఇథనాల్ వాటా 2014లో కేవలం 1.53% మాత్రమే. ఈబీపీ కారణంగా భారత్‌కు ముడి చమురు దిగుమతి ఖర్చులు భారీగా తగ్గుతున్నాయి. విదేశీ మారక ద్రవ్య నిల్వలు పెద్ద ఎత్తున అదా అవుతుండడంతోపాటు స్థిరమైన ఇంధన వినియోగం దిశగా ఈ కార్యక్రమం ఒక పెద్ద ముందడుగు అని ప్రభుత్వం భావిస్తోంది. ఈ జీవ ఇంధనం వాడటంతో ఏడేళ్లలో రూ.1.5 లక్షల కోట్లకుపైగా ఆదా కావడం విశేషం. ఈ20 సాధించేందుకు బ్రెజిల్‌కు 20 ఏళ్లు పట్టిందని ప్రభుత్వం గుర్తు చేస్తోంది. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల టెండర్ల ప్రకారం 2025–26 ఇథనాల్ సరఫరా సంవత్సరానికిగాను మన దేశంలో డిమాండ్‌ను మించి ఇథనాల్ సప్లై ఉంది.

మొత్తం డిమాండ్: 1,350 కోట్ల లీటర్లు (ఈబీపీ కోసం 1,050 కోట్ల లీటర్లతో సహా).

సరఫరా: 1,775 కోట్ల లీటర్లు.

ప్లాంట్ల స్థాపిత సామర్థ్యం: 1,900 కోట్ల లీటర్లు.

# ముంచనున్న మంచు!

### సౌదీ మంచు తుఫాన్ మనకు ముందస్తు హెచ్చరిక

### పాఠాలు నేర్వకుంటే ముప్పేనంటున్న పర్యావరణవేత్తలు

ఫక్తు ఎడారి దేశమైన సౌదీ అరేబియాలో మంచు తుఫాన్. ఎవరూ ఊహించని ఈ పరిణామం ఇప్పుడు గుబులు రేపుతోంది. అంతర్జాతీయంగా పర్యావరణవేత్తల్లో ఇది పెద్ద చర్చకే దారితీసింది. భూ వాతావరణ వ్యవస్థలోనే అవాంఛనీయమైన మౌలిక మార్పులు భారీ స్థాయిలో చోటు చేసుకుంటున్నాయని చెప్పేందుకు ఇది ప్రబల సాక్ష్యమని వారు బల్లగుద్ది మరీ చెబుతున్నారు. దీని నుంచి ముఖ్యంగా భారత్ నేర్చుకోవాల్సిన పాఠాలు చాలా ఉన్నాయని స్పష్టం చేస్తున్నారు... సౌదీ అరేబియాలోని ఉత్తరాది ప్రాంతాలు తాజాగా మంచులో తడిసి ముద్దయిపోయాయి. ముఖ్యంగా టాబుక్, దాని సమీప పర్వత ప్రాంతా లు పూర్తిగా మంచు దుప్పటి కప్పుకున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు ఎన్నడూ లేనంతగా పడిపోయాయి. ప్రపంచమంతటికీ ఆశ్చర్యం కలిగించేలా అచ్చం శీతల దేశాల్లో మాదిరి పరిస్థితులు నెలకొన్నాయి. మంచుమయంగా మారిన సౌదీ ఎడారుల ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారా యి. పర్యావరణ మార్పులు ఇంకెంతమాత్రమూ సుదూర, లేదా కాల్పనిక ముప్పు కాదని, అన్ని దేశాలనూ తీవ్రంగా పట్టి పీడించబోతున్న పెను సమస్య అనీ ఈ పరిణామం స్పష్టంగా చాటింది.

### విపరీత పరిస్థితులు

వాతావరణ మార్పులు అనగానే కేవలం ఎండ ప్రచండంగా మండిపోయే రోజుల సంఖ్య పెరుగుతుందని చాలామంది భావిస్తారు. వాస్తవానికి చాలాసార్లు అందుకు విరుద్ధంగా జరుగుతుందని సైంటిస్టుల మాట. భూమి వేడెక్కిన కొద్దీ వాతావరణం మరింత తేమను, శక్తిని సంగ్రహిస్తుంది. వాటి దెబ్బకు చిరకాలం స్థిరంగా కొనసాగుతూ వస్తున్న వాతావరణ ధోరణులు కాస్తా గాడి తప్పుతాయి. ఫలితంగా ఇలా అప్పుడే ప్రచండంగా ఎండ, కొద్దికాలానికే విపరీతమైన కుండపోత వానలు, ఆ వెంటనే వణికించే చలి, ఊహించని ప్రాంతాల్లో హిమపాతం... భారత్ తో సహా ప్రపంచవ్యాప్తంగా కొన్నేళ్లుగా ఈ ధోరణులు పెరిగిపోతున్నాయి.



### మనకు వార్నింగ్ బెల్స్

సౌదీ మంచు తుఫాన్ ఉదంతం నుంచి భారత్ తక్షణం నేర్వాల్సిన పాఠాలు ఉన్నాయి. ఎందుకంటే పర్యావరణ మార్పుల తాలూకు దుష్ప్రభావం కొన్నేళ్లు మన దేశంపై తీవ్రంగానే ప్రభావం చూపు తూ వస్తోంది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా కనిపించిన విపరీత వాతావరణ ధోరణులే ఇందుకు రుజువు. తొలుత ఉత్తర, మధ్య భారతంలో రికార్డు స్థాయి ఎండలు కాచాయి. ఆ వెంటనే ఉత్తరాఖండ్ మొద లుకుని హిమాచల్ ప్రదేశ్, సిక్కిం దాకా క్లౌడ్ బరస్ట్ విలయమే సృష్టించింది. చాలా రాష్ట్రాల్లో వర్షాకా లం ఆలస్యంగా వస్తే కొన్నింటిలో విపరీతమైన వరదలు అపార నష్టం కలుగజేశాయి. ఇవేవీ యా దృచ్ఛిక ఘటనలు కాదు. వాతావరణ వ్యవస్థ తీవ్ర ఒత్తిడిలో ఉండనేందుకు స్పష్టమైన సంకేతాలు.

### తక్షణం మేల్కొనాలి

ప్రభుత్వాలు ఇప్పటికీ మేల్కొనకపోతే భారత్‌లో పర్యావరణ వ్యవస్థే పూర్తిగా కుప్పకూలే ప్రమాదం పొంచి ఉంది. ఎందుకంటే సాగు సీజన్లు, నీటి యాజమాన్యం, పట్టణ ప్రణాళికలు మొదలుకుని విద్యుత్ డిమాండ్ దాకా అన్నింటికీ సజావైన వాతావరణ వ్యవస్థే మూలం. అదే దెబ్బ తింటే పంటల వైఫల్యం మొదలుకుని అన్నీ వినాశకర పరిణామాలే తలెత్తుతాయి. దేశవ్యాప్తంగా కాలుష్యాన్ని కట్టడి చేసే చర్యలను చిత్తశుద్ధితో అమలు చేయడం అత్యవసరం. అలాగే వాతావరణానికి తగ్గట్టుగా సాగు పద్ధతులు, ధోరణులను కూడా మార్చుకుంటూ పోవడం ప్రస్తుత అవసరం. లేదంటే పరిస్థితి చూస్తుండగానే చేయి దాటిపోతుంది. అప్పుడు ఎన్ని ప్రయత్నాలు చేసినా చేతులు కాలాక ఆకులు పట్టుకోవడమే అవుతుంది.

# ఆయన నమస్కార్‌తో ఎవరికీ నోట మాట రాలేదు!



భారత రాజకీయాల్లో భీష్మ పితామహుడు అటల్ బిహారీ వాజ్‌పేయి. రాజనీతిజ్ఞుడిగా, రాజకీయాల్లో అజాత శత్రువనే గుర్తింపు దక్కించుకున్న ఆయన.. సాహితి లోకానికి కవిగా, ఆరేళ్లపాటు ప్రధానిగా, బీజేపీకి ముఖ్యనేతగా సేవలందించారు. అయితే చివరిసారిగా ఆయన పబ్లిక్‌కు కనిపించింది ఎప్పుడో, అదీ ఏ సందర్భంలోనో తెలుసా?.. గెలుపు–ఓటమి ఈ రెండింటినీ నవ్వుతూ స్వీకరించే నైజం వాజ్‌పేయిది. 2004లో దారుణ ఓటమి తర్వాత కూడా.. ఎలా ఓడిపోయారు? అంటే.. 'ఓడిపోయాం.. అంతే' అంటూ చిరునవ్వు విసిరారు ఆయన. అందుకే అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా ఆయనపై అందరికీ గౌరవం ఉండేది. అయితే ఆయన పాలనను, ఆదర్శాలను పొగిడేటోళ్లే తప్పించి.. వాటిని ఆచరించే నేతలు ఈరోజుల్లో లేరనే అంటారు రాజకీయ విశ్లేషకులు. 2004 ఓటమి తర్వాత వాజ్‌పేయి.. పార్లమెంటరీ పార్టీ చైర్మన్‌గా, బీజేపీ కీలక సమావేశాల్లో మాత్రమే పాల్గొంటూ వచ్చారు. అయితే 2005 డిసెంబర్‌లో పుట్టినరోజు దగ్గరపడుతుండగా.. రాజకీయాలకు రిటైర్‌మెంట్ ప్రకటించి, అభిమానులకు, కార్యకర్తలకు పెద్ద షాక్ ఇచ్చారు ఆయన. ఇక ఎన్నికల బరిలోకి దిగనప్పటికీ.. పార్టీకి తన సేవలు అవసరమైనప్పుడు అందిస్తానని పార్టీ సారధ్య బాధ్యతల నుంచి తప్పుకున్నాడాయన. ఆపై అనారోగ్యంతో ఆయన వీల్‌చైర్‌కే పరిమితం అయ్యారు. ఫిబ్రవరి 11, 2007.. పంజాబ్‌లో జరిగిన ఓ బహిరంగ సమావేశం. బీజేపీ టికెట్‌తో అమృత్‌సర్ నుంచి లోక్ సభ స్థాన ఉప ఎన్నిక కోసం నవజోత్ సింగ్ సిద్దూ పోటీకి దిగాడు. ఆ ప్రచార సభకు ప్రధాన ఆకర్షణ ఎవరో కాదు.. మాజీ ప్రధాని వాజ్‌పేయి. చాలా గ్యాప్ తర్వాత ఆయన ఓ బహిరంగ సభకు వస్తుండడంతో వేలమంది ఆ సభకు హాజరయ్యారు. టెంట్ల కింద జనం కిక్కిరిసి పోవడంతో.. బయట ఉండేందుకు వీలుగా సుమారు 10 వేల మందికి గొడుగుల్ని అందజేసింది బీజేపీ కమిటీ. కుర్చీలోనే కవితతో మొదలుపెట్టిన ఆయన ఉపన్యాసాన్ని .. ఎలాంటి కోలాహలం లేకుండా ఆసక్తిగా తిలకించారు ఆ జనం. ఆ రాజకీయ ఉద్దండుడి చివరి సభ అదేనని బహుశా ఎవరూ ఊహించి ఉండరు.

### చలించిన పోయిన మీడియా ప్రతినిధులు

ఎంతటి విపత్కర పరిస్థితినైనా జర్నలిజం క్యాష్ చేసుకుంటుందనే ఒక అపవాదు ఉంది. అందుకు తగట్లు కొందరు జర్నలిస్టులు ప్రవర్తించడమే అందుకు కారణం. సాధారణంగా.. నేతలను ఎన్నిరకాలుగా వీలైతే అన్నిరకాలుగా ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేయడం.. ఇరకాటంలో పడేయడం జాతీయ మీడియా చానెల్స్ జర్నలిస్టులకు వెన్నతో పెట్టిన విద్యం. కానీ, వాజ్‌పేయి విషయంలో మాత్రం వాళ్లు అలా చేయలేకపోయారు. 2007, డిసెంబర్ 25న పుట్టినరోజు సందర్భంగా కొందరు జర్నలిస్టులు వాజ్‌పేయిను కలవాలనుకున్నారు. '2009లో మరోసారి రాజకీయ పోరాటానికి ఆయన సిద్ధమేనా? ప్రచారంలో అయినా పాల్గొంటారా? లేదంటే ఆరోగ్య కారణాలతో రాజకీయాలకు దూరంగా ఉంటారా? అద్వానీకి పగ్గాలు అప్పజెప్తారా? ఇలాంటి ప్రశ్నలతో ఆయన్ని ఉక్కిరి బిక్కిరి చేయాలనే ఉద్దేశంతో ఓ జర్నలిస్ట్ బృందం అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచూశారు. వాళ్ల అజెండాపై స్పష్టత లేని బీజేపీ నేత షానవాజ్ హుస్సేన్ దగ్గరుండి 10 మంది జర్నలిస్టులను విజయ్ మీనన్ మార్గ్‌లో ఉన్న వాజ్‌పేయి ఇంటికి తీసుకెళ్లాడు. అప్పటికే ఆయన అనారోగ్యంతో ఉన్నారు. అయినప్పటికీ కొద్దినిమిషాల మీటింగ్ అరేంజ్ చేయించాడు హుస్సేన్. లోపలికి వెళ్లిన జర్నలిస్టులు.. వాజ్‌పేయి చూడగానే ఆశ్చర్యపోయారు. ఎప్పుడూ చిరునవ్వుతో కనిపించే వాజ్‌పేయి.. కుర్చీలో కూర్చుకుని పాలిపోయిన ముఖంతో కదల్లేని స్థితిలో కనిపించేసరికి షాక్ తిన్నారంతా. చుట్టూ చేరి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. బదులుగా 'నమస్కార్' అనే మాట మాత్రమే వచ్చింది ఆయన నోటి నుంచి. అంతే.. వాజ్‌పేయి పరిస్థితి అర్థం చేసుకుని అంతా బయటకు వచ్చేశారు.

### ఇంటికెళ్లి మరీ..

2009లో ఛాతీ ఇన్‌ఫెక్షన్‌తో ఎయిమ్స్‌లో చేరిన వాజ్‌పేయి..కాస్త కొలుకున్నాక ఇంటికే పరిమితం అయ్యారు. అనారోగ్యంతో 2009 ఎన్నికల క్యాంపెయిన్‌కు హాజరు కాలేదు. కానీ, ఆయన పేరు మీద లేఖలు మాత్రం విడుదల చేసింది బీజేపీ. ఆ తర్వాత ఆయన ఆరోగ్యం అస్సలు సహకరించకపోవడంతో.. కీలక నేతలే అప్పుడప్పుడు ఒక్కొక్కరుగా ఆయన్ని ఇంటికి వెళ్లి ప్రైవేట్‌గా కలుస్తూ వచ్చారు. వాజ్‌పేయికి కేంద్రం 2015లో భారతరత్న ప్రకటించింది. మార్చిన ఆనాటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ స్వయంగా వాజ్‌పేయి ఇంటికి వెళ్లి మరీ భారత రత్న అందుకున్నారు. సాధారణంగా పురస్కారాలను రాష్ట్రపతి భవన్‌లోనే అందుకోవాలి. కానీ, వాజ్‌పేయి ఆరోగ్య దృష్ట్యా, ప్రైవసీని కాపాడాలన్న ఉద్దేశంతో.. స్వయంగా రాష్ట్రపతే వెళ్లి అందించారు. చివరి రోజుల్లో.. ఆ రాజకీయ ఉద్దండుడు మతిమరుపు, కిడ్నీ సమస్యలు.. డయాబెటిస్, కదల్లేని స్థితిలో కనిపించిన ఫొటోలు చాలామందిని కదిలించివేశాయి. అందుకే.. 2018 ఆగస్టు 16వ తేదీన మరణించేంతవరకు ఆయన్ని మీడియా కంటపడకుండా జాగ్రత్తగా చూసుకున్నారు.

నేటి శుభోదయ
శనివారం - 27 - డిసెంబర్ - 2025

# ఏఐ.. 2025..ఉమెన్ రైజింగ్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో భారతీయ మహిళలకు సంబంధించి 2025 కీలక సంవత్సరంగా నిలిచింది. జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌డబ్ల్యూసీ) యశోద ఏఐ అభియాన్ కార్యక్రమం వల్ల క్షేత్రస్థాయిలో ఏఐ కోర్సులు చదివే మహిళల సంఖ్య బాగా పెరిగింది. టెక్నాలజీలో మహిళలకు సంబంధించిన ట్రెండ్‌లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) కోర్సులు కీలకంగా మారాయి. మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కోర్సులలో మహిళల పెరుగుదల నాలుగు రెట్లు పెరిగింది. ఈ సంవత్సరం ప్రారంభమైన జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌డబ్ల్యూసీ) యశోద ఏఐ అభియాన్‌లాంటి ప్రభుత్వ కార్యక్రమాలు, ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్, రైజింగ్ 2025 సమ్మిట్‌లాంటి సదస్సుల ప్రభావం వల్ల ఏఐ కోర్సులు చేసే మహిళల సంఖ్య పెరుగుతోంది. మరోవైపు మహిళల నేతృత్వంలోని ఏఐ స్టార్టప్‌ల సంఖ్య పెరగడం శుభసూచకం.

## డీప్-టెక్ డొమైన్‌లలో...

2024తో పోల్చితే 2025లో ఏఐ/ఎంఎల్ మాస్టర్ ప్రోగ్రామ్స్‌లో మహిళల సంఖ్య 20 శాతం పెరిగింది. 'ఏఐ, ఎంఎల్‌లలో మాస్టర్స్ చదువుతున్న ప్రతి ఐదుగురు విద్యార్థులలో ఒకరు మహిళ. సంవత్సరం క్రితం వరకు ఇరవైమందిలో ఒకరు ఉండేవారు' అని తెలియజేసింది యూజీసీకి సంబంధించిన 'కాలేజి విద్య' ప్లాట్‌ఫామ్ రిపోర్ట్. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ప్రాంప్ట్ ఇంజినీరింగ్, సైబర్ సెక్యూరిటీ, రోబోటిక్స్, డాటా సైన్స్‌లాంటి డీప్%-%టెక్ డొమైన్‌లలో మహిళల ప్రాతినిధ్యం పెరిగిందని రిపోర్ట్ తెలియజేసింది. ఈ సంవత్సరం ఏఐ ప్రోగ్రామ్‌లకు సంబంధించి మహిళల ఆసక్తి గణనీయంగా పెరిగిందని, ఎంసిఏ సైబర్ సెక్యూరిటీ ఎన్‌రోల్‌మెంట్స్‌లో మహిళలు 25 శాతం, జనరేటివ్ ఏఐలో డాక్టోరల్ క్యాండిడేట్స్ 15 శాతం మంది ఉన్నారని నివేదిక వెల్లడించింది.

మార్పు మంచిదే కదా!

'మనలో వచ్చిన మార్పుకు ఈ అభివృద్ధి రేటు అద్దం పడుతుంది. ఫ్లెక్సిబుల్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్, ఇండస్ట్రీ రోల్ మోడల్స్ విజయగాథలు తెలుసుకునే అవకాశం ఈ పెరుగుదలకు కారణం. భారతదేశ సాంకేతిక భవిష్యత్తుకు సంబంధించి మహిళలు కీలకపాత్ర పోషించబోతున్నారని ఈ మార్పును చెబుతుంది' అంటున్నారు 'కాలేజి విద్య' చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రోహిత్ గుప్తా. పెద్ద పెద్ద నగరాలలో మాత్రమే కాదు ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి పట్టణాలలో కూడా మహిళలు ఏఐ కోర్సులపై అమిత ఆసక్తి చూపిస్తున్నారు. సైబర్ భద్రతా నైపుణ్యాలపై మహిళలు దృష్టి సారించేలా యశోద ఏఐ అభియాన్ కార్యక్రమాలు చేపట్టింది.

## స్టాన్‌ఫోర్డ్ ఏఐ ఇండెక్స్ 2025

స్టాన్‌ఫోర్డ్ ఏఐ ఇండెక్స్ 2025 ప్రకారం ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఏఐ నైపుణ్యం కలిగిన వారిలో భారతీయ మహిళలు ఉన్నారు.'ఎనాలటిక్స్' ఇండియా మ్యాగజైన్ సమ్మిట్ ఏఐలో మహిళల భాగస్వామ్యంపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించింది. మొత్తంమీద, ఏఐకి సంబంధించి 2025 సంవత్సరం మహిళలకు కీలకమైన సంవత్సరం నిలుస్తుంది.

## యశోద ఏఐ అంటే?

డిజిటల్ రంగంలో లింగ అంతరాన్ని తగ్గించడానికి ఈ సంవత్సరం మే 22న యశోద ఏఐ అభియాన్ ముందుకు వచ్చింది.

యువర్ ఏఐ సాక్షి ఫర్ షేపింగ్ హారిజన్స్ విత్ డిజిటల్ అవేర్‌నెస్‌కు సంక్షిప్తరూపం... యశోద ఏఐ.

ఎన్‌సీడబ్ల్యూ, ఫ్యూచర్ షిఫ్ట్ ల్యాబ్స్ (ఎఫ్ఎస్ఎల్) సహకారంతో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ ప్రచార కార్యక్రమం బరేలీలోని మహాత్మా జ్యోతిబా పూలే రోహిల్‌ఖండ్ విశ్వవిద్యాలయంలో ప్రారంభమైంది. 'భారతదేశం అంతటా ఒక కోటిమంది మహిళలకు డిజిటల్ నైపుణ్యం' అనే దీర్ఘకాలిక లక్ష్యంతో ప్రయాణం మొదలు పెట్టింది యశోద ఏఐ అభియాన్. మొదటి దశలో రెండు లక్షల మందికి



పైగా మహిళలకు శిక్షణ ఇవ్వడాన్ని లక్ష్యంగా నిర్ణయించుకుంది. మొబైల్ యాప్, శిక్షణ కార్యక్రమాల ద్వారా మహిళలకు ఏఐ సాధనాలు, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ అక్షరాస్యతలో ఆచరణాత్మక జ్ఞానాన్ని అందిస్తోంది. ఏఐ సాంకేతికతను సులభతరం చేయడానికి స్థానిక భాషలలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

## మహిళలకు ఏఐ, సైబర్ సెక్యూరిటీ ఎందుకు కీలకం?

హ్యాకింగ్, ఆన్‌లైన్ వేధింపులలాంటి సైబర్ నేరాల నుంచి తమను తాము రక్షించుకోవడానికి, ఏఐ రంగంలో అద్భుతమైన ఉద్యోగాలు సాధించడానికి, సాధికారతకు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను సురక్షితంగా నావిగేట్ చేయడానికి, కొత్త అవకాశాలను అన్వేషించడానికి, లింగ వివక్ష లేకుండా ఉండడానికి మహిళలకు ఏఐ, సైబర్ సెక్యూరిటీ ముఖ్యం అని యూఎన్ నివేదిక తెలియచేసింది. కాలేజీ స్టూడెంట్. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ (ఎస్‌హెచ్‌జీ), ఆశావర్కర్, టీచర్, పంచాయతీ వార్డు మెంబర్ ఇలా ఎవరైనా కావచ్చు... యశోద ఏఐ అభియాన్‌లో చేరవచ్చు.

'ఇది కేవలం శిక్షణా కార్యక్రమం మాత్రమే కాదు. ఏఐ, సైబర్ సెక్యూరిటీకి సంబంధించి మహిళా సాధికారతను ఉన్నతస్థాయిలో తీసుకువెళ్లే ఉద్యమం' అనే ప్రశంసలు అందుకుంటోంది యశోద ఏఐ అభియాన్.

## ఏఐ బై హర్...గ్లోబల్ ఇంపాక్ట్ చాలెంజ్

గ్లోబ్ ఇంపాక్ట్ ఛాలెంజెస్...'ఏఐ బై హర్' 'ఏఐ ఫర్ ఆల్' 'యువ్ ఏఐ'ల కోసం భారత ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)కి సంబంధించి నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి మహిళా సాంకేతిక నిపుణులను ఆహ్వానిస్తుంది. మహిళల నేతృత్వంలో ఏఐ ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించడానికి, వ్యవసాయం. సైబర్‌సెక్యూరిటీ, విద్య, డిజిటల్ వెల్‌బీయింగ్, ఆరోగ్యసంరక్షణ, ఎనర్జీ అండ్ క్లైమేట్ రంగాలలో, ఏఐకి సంబంధించి నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఉమెన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, నీతి ఆయోగ్, ఇతర సంస్థల భాగస్వామ్యంతో గ్లోబల్ ఇంపాక్ట్ చాలెంజ్ 'ఏఐ బై హర్'కు శ్రీకారం చుట్టారు. 'ఏఐ-ఫర్-గుడ్ అప్లికేషన్స్' లక్ష్యంతో ఫిబ్రవరి 2026లో న్యూ ఢిల్లీలో ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సదస్సు జరగనుంది.

## ఎన్ని స్టార్టప్‌లో!

ఈ సంవత్సరం మహిళల నేతృత్వంలోని స్టార్టప్‌ల సంఖ్యలో పెరుగుదల కనిపించింది. ట్రాక్షన్ డేటా ప్రకారం...అక్టోబర్ 2025 నాటికి దేశవ్యాప్తంగా మహిళల నేతృత్వంలో 7,000 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పనిచేస్తున్నాయి. ఫండింగ్‌కు సంబంధించి వీటికి మంచి స్పందన వచ్చింది. మహిళల నేతృత్వంలోని ఏఐ వెంచర్‌లలో కొన్ని... డా.గీతా మంజునాథ్-నిరామయి హెల్త్ ఎనాలిటిక్స్, అశ్వినీ అశోకన్-మ్యాడ్ స్ట్రీట్ డెన్, చంద్రాలిక హాజారిక-బిగ్ థింక్స్, ప్రాంజలీ అవస్థీ-డెల్ఫ్.ఏఐ, కృష్ణప్రియ ఆకెళ్ల-స్టార్‌బజ్.ఏఐ, నిధి-నెమా ఏఐ, రిత్వికా చౌదరి-అన్‌స్క్రిప్ట్.ఏఐ, లైనా ఇమ్మాన్యుయేల్, రింజిమ్ అగర్వాల్-బ్రెయిన్‌సైట్.ఏఐ.

# ఐఫోన్, నిమ్మ సోడా!

### మారుతున్న వినియోగదారుల ఇన్‌స్టంట్ కొనుగోళ్లు
### రూ.4.3 లక్షల సింగిల్ బిల్లుతో ఆశ్చర్యపరిచిన ఓ హైదరాబాదీ
### రెడ్ బుల్‌కు రూ.16 లక్షలు వెచ్చించిన ముంబైకర్
### రోజూ కరివేపాకు ఆర్డర్ పెట్టిన కొచ్చి కస్టమర్
### ఆసక్తి రేపుతున్న ఇన్‌స్టామార్ట్ వార్షిక నివేదిక

దుకాణానికి వెళ్లి నేరుగా సరుకులు కొనుక్కోవడం లేదా ఈ%-%కామర్స్ సైట్లలో ఆర్డర్ పెట్టే పద్ధతి పెద్ద నగరాల్లో క్రమంగా గతంగా మారుతోంది! కాలంతో పోటీపడుతూ క్విక్ కామర్స్ సంస్థలు చిటికెలో ఆర్డర్లు డెలివరీ చేస్తున్న ఇన్‌స్టంట్ విధానానికే ఇప్పుడందరూ జై కొడుతున్నారు. అది ఎంతగా అంటే రూ. 1.7 లక్షల విలువైన ఐఫోన్‌ను కూడా ఇన్‌స్టంట్‌గా పొందే అంత! అదొక్కటే ఆర్డర్ పెడితే మజా ఏం ఉంటుందనుకున్నాడో ఏమో కానీ.. బెంగళూరుకు చెందిన ఓ వినియోగదారుడు ఐఫోన్‌తోపాటు ఒక నిమ్మ సోడా కూడా జోడించారని క్విక్ కామర్స్ కంపెనీ ఇన్‌స్టామార్ట్ వార్షిక నివేదిక చెబుతోంది.

## 10 నిమిషాల్లో డెలివరీ హామీతో..

బెంగళూరు వినియోగదారుడు రూ. 10 ఖరీదు చేసే ప్రింట్ అవుట్ మొదలు.. మూడు ఐఫోన్ల కోసం ఓ హైదరాబాదీ పెట్టిన రూ. 4.3 లక్షల విలువైన సింగిల్ ఆర్డర్ వరకు దేశంలో క్విక్ కామర్స్ పోకడలపై హౌ ఇండియా ఇన్‌స్టామార్టెడ్ 2025 పేరుతో స్విగ్గీకి చెందిన ఇన్‌స్టామార్ట్ ఒక నివేదికను విడుదల చేసింది. అందులో ఎన్నో ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. '10 నిమిషాల'డెలివరీ హామీతో క్విక్ కామర్స్ కంపెనీలు భారత రిటైల్‌రంగ రూపురేఖలను మారుస్తున్న తీరుకు ఈ నివేదికే నిదర్శనంగా నిలుస్తోంది.

## కరివేపాకూ ఉండాల్సిందే..

ఇన్‌స్టామార్ట్ వేదికగా ఈ ఏడాది దేశవ్యాప్తంగా కస్టమర్లు సెకనుకు 4 ప్యాకెట్ల పాలు కొనుగోలు చేశారు. దేశంలోని 10కిగాను 9 ప్రధాన నగరాల్లో రాత్రివేళ ఆర్డర్స్‌లో మసాలా ఆలు చిప్స్ టాప్‌లో నిలిచాయి. కొచ్చికి చెందిన ఓ వినియోగదారుడు ఏడాదిలో ఏకంగా 368 సార్లు కరివేపాకును ఆర్డర్ పెట్టాడు. మరోవైపు లక్నోకు చెందిన ఓ కస్టమర్‌కు కేవలం 2 నిమిషాల్లోనే మ్యాగీ మేజిక్ మసాలా నూడుల్స్‌ను డెలివరీ ఎగ్జిక్యూటివ్ చేర్చాడు. ఉదయం 7 నుంచి 11 గంటల మధ్య, సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల మధ్యే ఎక్కువగా ఆర్డర్లు వెల్లువెత్తుతున్నాయి.

## ఖరీదైనా సరే..

ఏడాది మొత్తంలో ఓ కస్టమర్ ఏకంగా రూ. 22 లక్షలు వెచ్చించారంటే క్విక్ కామర్స్ ఏ స్థాయిలో ప్రాచుర్యం పొందిందో అర్థం చేసుకోవచ్చు. ఐఫోన్ 17 మోడల్‌లో 22 ఫోన్లు, 24 క్యారెట్ల గోల్డ్ కాయిన్స్, ఫిలిప్స్ ఎయిర్ ఫ్రైయర్.. ఇలా ఒకటేమిటి పాలు, గుడ్లు, ఐస్‌క్రీమ్, పండ్లను సైతం ఆ వినియోగదారుడు చేసిన ఆర్డర్లలో ఉన్నాయి. అలాగే నోయిడావాసి సింగిల్ ఆర్డర్‌లో ఏకంగా రూ. 2.69 లక్షలతో బ్లూటూత్ స్పీకర్స్, ఎస్ఎస్‌డీలు ఆర్డర్ పెట్టాడు. దీపావళి రోజున ఓ బెంగళూరు కస్టమర్ రూ. 1.97 లక్షలు వెచ్చించి ఒక కిలో వెండి కొన్నాడు. ఇక చెన్నైకి చెందిన ఓ వినియోగదారుడు ఏడాదిలో కాండోమ్స్ కోసం 228 ఆర్డర్లు పెట్టి రూ. 1,06,398 ఖర్చు చేశారు.

## స్విగ్గీ వేదికగా ఇలా...

ఈ ఏడాది కస్టమర్లు 9.3 కోట్ల బిర్యానీలు ఆర్డర్ చేశారు. అంటే నిమిషానికి 194 అన్నమాట. వాటిలో 5.77 కోట్ల చికెన్ బిర్యానీలు ఉన్నాయి. వినియోగదారులు మొత్తం 4.42 కోట్ల బర్గర్స్, 4 కోట్ల పిజ్జాలు, 2.62 కోట్ల



దోశలు ఆరగించారు. మధ్యాహ్నం 3-7 గంటల మధ్య 34.2 లక్షల సమోసాలు, 29 లక్షల అల్లం చాయ్‌లను ఆస్వాదించారు. 69 లక్షల వైట్ చాక్లెట్ కేక్స్, 54 లక్షల చాక్లెట్ కేక్స్, 45 లక్షల గులాబ్ జామూన్స్ ఆర్డర్లున్నాయి. కస్టమర్లు ఏకంగా 1.1 కోట్ల ఇడ్లీలు, 1.6 కోట్ల మెక్సికన్, 1.2 కోట్ల టిబెటన్, 47 లక్షల ఆర్డర్లతో కొరియన్ ఫుడ్ రుచి చూశారు. రూ. 47,106తో 65 బాక్సుల డ్రై ఫ్రూట్ కుకీస్ గిఫ్ట్ ప్యాక్‌లను ఓ హైదరాబాదీ స్వీకరించాడు. ఓ ముంబైకర్ ఏడాది పొడవునా 3,196 ఆర్డర్లతో టాప్‌లో నిలిచాడు. ఆర్డర్ల సంఖ్యలో బెంగళూరు, హైదరాబాద్, ముంబై టాప్-3లో ఉన్నాయి. స్విగ్గీ డెలివరీ పార్ట్‌నర్స్ 2,400 కోట్ల కిలోమీటర్లు ప్రయాణించి కస్టమర్లకు ఉత్పత్తులను చేరవేశారు. బెంగళూరుకు చెందిన మొహమ్మద్ రాజిక్ అనే డెలివరీ పార్ట్‌నర్ 11,718 డెలివరీలతో టాప్‌లో నిలిచాడు.

## ఇన్‌స్టామార్ట్ కస్టమర్ల రేంజ్ ఇదీ..

రెడ్‌బుల్ షుగర్ ఫ్రీ డ్రింక్స్ కోసం ముంబై కస్టమర్ ఏకంగా రూ. 16.3 లక్షలు ధారపోశాడు. ముంబైకి చెందిన ఓ వ్యక్తి రూ. 15.16 లక్షల విలువ చేసే పుత్తడి కొన్నాడు. బెంగళూరు వినియోగదారుడు ఏడాదిలో రూ. 4.36 లక్షల విలువైన నూడుల్స్ కొనుగోలు చేశాడు. నోయిడా కస్టమర్ రూ. 2.8 లక్షలతో 1,343 ప్రోటీన్ ఉత్పత్తులు ఆర్డర్ చేశాడు. చెన్నై కస్టమర్ పెట్ ఫుడ్ కోసం రూ. 2.41 లక్షలు ఖర్చుపెట్టాడు. గులాబీలకు రూ. 31,240 వెచ్చించి హైదరాబాదీ తన ప్రేమను చాటుకున్నాడు. డెలివరీ ఎగ్జిక్యూటివ్స్‌కు టిప్స్ రూపంలో బెంగళూరు కస్టమర్ రూ. 68,600, చెన్నైవాసి రూ. 59,505 అందించారు. వాలెంటైన్స్ డే రోజున గులాబీల కోసం సగటున నిమిషానికి 666 ఆర్డర్లు వెల్లువెత్తాయి.

# పచ్చి ఉల్లిపాయలను రోజూ ఆహారంలో భాగంగా తింటే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..!



భారతీయుల వంటగదుల్లో సర్వ సాధారణంగా కనిపించే వాటిల్లో ఉల్లిపాయ కూడా ఒకటి. ఇది దాదాపు అందరి వంటగదుల్లో ఉంటుందని చెప్పవచ్చు. వంటల్లో దీనిని విరివిగా ఉపయోగిస్తూ ఉంటారు. పకోడి, సలాడ్స్, సాండ్‌విచ్ వంటి వాటిల్లో కూడా ఉల్లిపాయను ఎక్కువగా వాడుతూ ఉంటారు. అలాగే చాలా మంది దీనిని భోజనంతో పాటు వివిధ రకాల చిరుతిండ్లతో నేరుగా తీసుకుంటారు. ముఖ్యంగా వేసవి కాలంలో పచ్చి ఉల్లిపాయలను నేరుగా తీసుకుంటూ ఉంటారు. ఇలా చేయడం వల్ల శరీరం చల్లగా ఉంటుంది. భోజనంతో పాటు పచ్చి ఉల్లిపాయలను తీసుకోవడం వల్ల రుచిగా ఉండడంతో పాటు మన ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది. పచ్చిఉల్లిపాయలల్లో ఉండే పోషకాలు, వీటిని తీసుకోవడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి పోషకాహార నిపుణులు వివరిస్తున్నారు.

## బీపీ తగ్గేందుకు..

ఉల్లిపాయలో క్వెర్సెటిన్ ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా శరీరంలో వాపులను, అలర్జీ లక్షణాలను కూడా ఇది తగ్గిస్తుంది. ఇవి యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటాయి. భోజనంతో పాటు పచ్చి ఉల్లిపాయలను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు అధిక రక్తపోటు కూడా అదుపులో ఉంటుంది. ఉల్లిపాయల విటమిన్ సి, బి విటమిన్లు, పొటాషియం వంటి పోషకాలు కూడా ఉంటాయి. అధిక రక్తపోటుతో బాధపడే వారు ఉల్లిపాయలను తీసుకోవడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. ఉల్లిపాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ లక్షణాలు కూడా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇక చక్కెర వ్యాధితో బాధపడే వారికి కూడా ఉల్లిపాయలు ప్రయోజనకరంగా ఉంటాయి. ఉల్లిపాయలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. డయాబెటిస్, ప్రీ డయాబెటిస్ తో బాధపడే వారు ఉల్లిపాయలను తీసుకోవడం వల్ల మంచి ఫలితాలను పొందవచ్చు.

## ఎముకల దృఢత్వానికి..

ఉల్లిపాయలల్లో ప్రీబయోటిక్స్ తో పాటు ఫైబర్ కూడా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. జుట్టు పెరుగుదలకు కూడా ఉల్లిపాయ సహాయపడుతుంది. ఉల్లిపాయలల్లో సల్ఫర్ అధికంగా ఉంటుంది. ఇది జుట్టు ఒత్తుగా, పొడవుగా పెరగడానికి తోడ్పడతాయి. ఎముకలను ధృడంగా చేయడంలో కూడా ఉల్లిపాయలు ఉపయోగపడతాయి. వయసు పైబడిన వారు వీటిని తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. దీంతో వారిలో ఎముకలు విరగడం వంటి సమస్యలు తక్కువగా వచ్చే అవకాశం ఉంది.

## క్యాన్సర్ రాకుండా..

పచ్చి ఉల్లిపాయలను తీసుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. శరీర బరువు అదుపులో ఉంటుంది. ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ఈ విధంగా ఉల్లిపాయలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని భోజనంతో పాటు పచ్చిగా తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. వీటిని క్రమం తప్పకుండా తీసుకునే ప్రయత్నం చేయాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

# రోజూ మీరు తినే తెల్ల బియ్యానికి బదులుగా ఈ రెడ్ రైస్‌ను తినండి.. ఎంతో మేలు జరుగుతుంది..!



భారతీయుల ఆహారంలో బియ్యం ముఖ్య పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు. బియ్యంతో అన్నాన్ని వండుకుని వివిధ కూరలతో తింటూ ఉంటాం. సాధారణంగా మనం రోజూ వండుకునే బియ్యమే కాకుండా బియ్యంలో కూడా వివిధ రకాలు ఉంటాయి. వాటిలో ఎర్రబియ్యం కూడా ఒకటి. వీటిని రెడ్ రైస్ అని కూడా అంటారు. ఈ బియ్యం కొద్దిగా పొడవుగా, గుండ్రంగా ఉంటాయి. ఇవి నీటిలో కరిగే వర్ణద్రవ్యం ఆంథోసైనిన్ తో పాటు ఎరుపు రంగును కలిగి ఉంటాయి. ఈ బియ్యం సాధారణ బియ్యం కంటే కొద్దిగా వగరు రుచిని కలిగి ఉంటాయి. అయినప్పటికి వీటిలో పోషకాలు అధికంగా ఉంటాయి. రెడ్ రైస్ ను ఎక్కువగా ఆసియా దేశాల్లో పండిస్తారు. ముఖ్యంగా భారతదేశం, శ్రీలంక, ఇండోనేషియాలలో దీనిని అధికంగా సాగు చేస్తారు. సాధారణంగా ఈ బియ్యం వాటిపై ఉండే పొట్టు నుండి ఎరుపు రంగును పొందుతాయి. రెడ్ రైస్ లో కూడా అనేక పోషకాలు ఉంటాయి కనుక ఇవి కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

## మలబద్ధకం తగ్గేందుకు..

రెడ్ రైస్ ను కూడా మన ఆహారంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. రెడ్ రైస్ ను మన ఆహారంలో అసలు ఎందుకు చేర్చుకోవాలి.. వీటిని తీసుకోవడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటి.. అన్న వివరాలను వారు తెలియజేస్తున్నారు. రెడ్ రైస్ లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీరాడికల్స్ తో పోరాడతాయి. దీంతో క్యాన్సర్, గుండె జబ్బులు, డయాబెటిస్ వంటి అనారోగ్య సమస్యల బారిన పడకుండా ఉంటాం. రెడ్ రైస్ లో ఫైబర్ ఎక్కువగా, కొవ్వులు తక్కువగా ఉంటాయి. శరీర బరువును అదుపులో ఉంచడంలో ఇవి మనకు ఎంతో సహాయపడతాయి. ఈ బియ్యాన్ని ఆహారంగా తీసుకోవడం వల్ల దీనిలో ఉండే ఫైబర్ మలబద్దకం సమస్యను తగ్గించడంలో దోహదపడుతుంది. అంతేకాకుండా ఈ బియ్యాన్ని ఆహారంగా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. తద్వారా టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశాలు కూడా తక్కువగా ఉంటాయి.

## ఎముకల దృఢత్వానికి..

రెడ్ రైస్ లో మన శరీరానికి అవసరమయ్యే విటమిన్లు, ఖనిజ లవణాలు అనేకం ఉన్నాయి. ఈ బియ్యంలో విటమిన్ బి6 ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరంలో ఎర్ర రక్తకణాల ఉత్పత్తిని పెంచడంలో, మానసిక స్థితిని మెరుగుపరిచే న్యూరోట్రాన్సిటర్లను ఉత్పత్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఈ రైస్ లో ఉండే విటమిన్ ఇ చర్మ ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో దోహదపడుతుంది. ఎర్రబియ్యంలో పొటాషియం, మెగ్నిషియం, ఐరన్ వంటి పోషకాలు కూడా ఉంటాయి. ఇవి రక్తపోటును అదుపులో ఉంచడంలో, ఎముకలను ధృడంగా ఉంచడంలో, జీవక్రియలను మెరుగుపరచడంలో ఉపయోగపడతాయి. రెడ్ రైస్ లో గ్లూటెన్ ఉండదు. సెలియాక్ వ్యాధి, గ్లూటెన్ అలర్జీ, వీట్ ఎలర్జీ ఉన్న వారికి ఇవి ఒక అద్భుతమైన ఎంపికగా చెప్పవచ్చు. గ్లూటెన్ ఉన్న ఆహారాలను తీసుకోవడం వల్ల కొందరిలో కడుపు నొప్పి, విరేచనాలు వంటి జీర్ణ సమస్యలు వస్తూ ఉంటాయి. అలాంటి వారికి రెడ్ రైస్ ఒక చక్కటి ప్రత్యామ్నాయం అని చెప్పవచ్చు.

## క్యాన్సర్లు రాకుండా..

రెడ్ రైస్ ను నేరుగా తీసుకోవడంతో పాటు ఇతర రకాల వంటకాలతో కూడా కలిపి తీసుకోవచ్చు. దీనిని సలాడ్, సూప్ లతో కూడా తీసుకోవచ్చు. అంతేకాకుండా రైస్ పుడ్డింగ్, రైస్ ఫ్లోర్ టోర్టిల్లాలు వంటి వంటకాల్లో సాధారణ బియ్యానికి బదులుగా ఈ రెడ్ రైస్ ను ఉపయోగించవచ్చు. దీంతో ఆయా వంటకాల రుచితో పాటు పోషకాల విలువ కూడా పెరుగుతుంది. పెద్దపేగు క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్ ల బారిన పడే అవకాశాలను తగ్గించడంలో రెడ్ రైస్ మనకు సహాయపడుతుంది. ఈ బియ్యంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ సమ్మేళనాలే ఇందుకు కారణం. ఈ సమ్మేళనాలు క్యాన్సర్ కణాల పెరుగుదలను వాటి వ్యాప్తిని నిరోధించి శరీర ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడతాయి. ఇలా అనేక రకాలుగా ఎర్రబియ్యం మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వీటిని తీసుకోవడం వల్ల మన మొత్తం శరీరానికి మేలు కలుగుతుందని పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు.

# కృత్రిమ గర్భాశయం!

### నెలలు నిండని శిశువులకు వరప్రసాదమే
### కొన్నేళ్లలో అందుబాటులోకి

నెలలు నిండకుండానే జననం. నవజాత శిశు మరణాలకు ప్రధాన కారణాల్లో ఒకటి. ఈ సమస్యకు సైంటిస్టులు తాజా వినూత్న పరిష్కారం కనిపెట్టారు. అదే... కృత్రిమ గర్భాశయం! 37 వారాలు నిండకముందే పుడితే నెల తక్కువ శిశువు అంటారు. అదే 23 నుంచి 27వ వారం మధ్యలోనే, అంటే ఆరు లేదా ఏడు నెలలకే కాన్పు జరిగితే అలాంటి శిశువు బతకడం చాలాసార్లు కష్టమవుతుంది. అంత లేత ఊపిరితిత్తులు బయటి ప్రపంచపు పరిస్థితులను తట్టుకునేందుకు అనువుగా ఉండవు. మిగతా కీలక శరీరాంగాలదీ అదే పరిస్థితి. ఆస్పత్రుల్లో ఇంక్యూబేటర్లలో ఉంచినా, ఎంత వైద్య చికిత్స అందించినా చాలాసార్లు లాభముండదు. అలాంటి శిశువుల్లో ఎక్కువమంది మృత్యువాత పడుతుంటారు. సైంటిస్టులు రూపొందించిన కృత్రిమ గర్భాశయం ఇందుకు పరిష్కారంగా కనిపిస్తోంది. ఇందులో ఉమ్మ నీటితో సహా అన్నీ అచ్చం అమ్మ గర్భంలో లాంటి పరిస్థితులే ఉండటం విశేషం!



## సంక్లిష్టమే

కృత్రిమ గర్భాశయం ఆలోచన వినేందుకు సింపుల్ గానే ఉన్నా దాని రూపకల్పన మాత్రం చాలా సంక్లిష్టం. అది పరిమాణంలో దాదాపు ఇళ్లలో పెట్టుకునే సాధారణ అక్వేరియాల మాదిరిగా ఉంటుంది. సిజేరియన్ ద్వారా పుట్టిన నెలలు నిండని శిశువును వెంటనే ఉమ్మనీటితో నిండిన సంచీలో పెడతారు. అక్కడ శిశువుకు వెచ్చదనంతో పాటు తల్లి గర్భంలోని అన్ని పరిస్థితులూ అమరుతాయి. మరి పుట్టిన క్షణం నుంచీ అతి కీలకంగా మారే శ్వాసక్రియ పరిస్థితి ఏమిటంటారా? దానికీ మార్గం కనిపెట్టారు. బొడ్డుతాడుకు అనుసంధానించి సింథటిక్ ఉమ్మసంచీ ద్వారా శిశువుకు నిరంతరం ఆక్సిజన్ అందుతూ ఉంటుంది. ఈ కృత్రిమ గర్భాశయంలో అవసరాన్ని బట్టి కొద్ది రోజులు, వారాల నుంచి నెల, ఆపైన కూడా ఉంచే వెసులుబాటు ఉందంటున్నారు దీన్ని రూపొందించిన సైంటిస్టులు. అయితే ఈ కృత్రిమ గర్భాశయం పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడానికి ఒకటి రెండేళ్ల కన్నా ఎక్కువే పట్టవచ్చుట. కానీ ఈ పద్ధతిపై ఇప్పటికే నైతిక తదితర సందేహాలు తలెత్తుతుండటం విశేషం! అవన్నీ తీరి, నెలలు నిండకుండా పుట్టే ప్రతి పాపాయీ బతికి బట్ట కట్టే రోజు వస్తే బాగుంటుంది కదా అన్నది సైంటిస్టుల మాట.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620